



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర


విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 14-8-2025 పేజీలు: 22


## మరో రికార్డు సాధించిన

# విశాఖ స్టీల్ ప్లాంట్

### 2021లో 68 హిట్స్ సాధించిన స్టీల్ ప్లాంట్.. నేడు 72 హిట్స్‌తో మరో రికార్డ్

**విశాఖపట్నం, ఆగస్టు 13, రీజనల్ బ్యూరో:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ కొనసాగుతున్న దశలో, కార్మికులు పట్టుదలతో మెరుగైన ఉత్పత్తి సాధించడంలో విజయం సాధించారు. చాలాకాలం తర్వాత విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సరికొత్త రికార్డును సొంతం చేసుకుంది. స్టేట్మెంట్లో ప్రస్తుతం మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లు పనిచేస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ తాజాగా ఒక రోజులో 19,037 టన్నుల స్టీల్ ఉత్పత్తి చేసింది. ఇది 6.5 మిలియన్ టన్నులతో సమానం 2001 జనవరి 30 వ తేదీన 68 హిట్స్ తీసిన విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పుడు 72 హిట్స్ తీసింది రికార్డు నెలకొల్పింది. దేశంలో ఉన్న స్టీల్ ప్లాంట్ల కన్నా విశాఖ స్టీల్ ప్లాంట్ ఇంత పెద్ద ఎత్తున ఉత్పత్తి సాధించటం చెప్పుకోదగ్గ విషయం.

#### 15 తర్వాత రానున్న రెండో వీఆర్ఎస్ జాబితా

ఇదిలా ఉండగా విశాఖ స్టీల్ ప్లాంట్ లో వీఆర్ఎస్ కార్యక్రమం కార్మికులను ఇంకా ఆందోళనకు గురి చేస్తూనే ఉంది. ఇప్పటికే వీఆర్ఎస్ ఇచ్చి పలువురు ఉద్యోగులను సాగనంపింది. రెండో విడత వీఆర్ఎస్ జాబితాను ఈనెల 15వ తేదీ తర్వాత విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# పంద్రాగస్టు వేడుకలకు సర్వం సిద్ధం




- 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన సీపీ, జేసీ
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న మంత్రి అనగాని
- బేరక్స్‌లో పోలీస్ కవాతు రిహార్సల్స్
- ముఖ్య అతిథుల భద్రత ఏర్పాట్ల పరిశీలన
- అధికారులకు పలు ఆదేశాలు జారీ
- నేడు ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ సందర్భంగా కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లతో భద్రతా పరంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

బుధవారం ఆయన 79 వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరిగే అర్మ్డ్ రిజర్వు పరిసరాలను, వేదికను, వివిఐపి భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది కవాతు పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు. అలాగే ముఖ్య అతిథి వచ్చే సమయం,జెండా వందనం, అతిథులు గౌరవార్ధం ఇచ్చే వందన సమర్పణ వంటి విషయాలను పరిశీలించారు. అనంతరం కవాతు పరిశీలన వాహనంలో సీపీ వెళ్ళి ఆర్మ్యార్ రిజర్వ్ బలగాలు, సివిల్ పోలీసులు, హెూంగార్డ్స్ తో పాటు ఎన్.సి.సి, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను పరిశీలించి పోలీస్ కవాతు రిహార్సల్స్ ను పరిశీలిస్తూ వివిధ విభాగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వేడుకుల సందర్భంగా జరిగే ప్రతీ కార్యక్రమం వాటికి కేటాయించిన సమయం ఇతర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ (తరువాయి 2వ పేజీలో)

# పద్మనాభంలో నకిలీ వైద్యుల హల్ చల్!



- వైద్యం పేరుతో నకిలీ ఆర్ఎంపిల దోపిడీ..?
- గ్రామాల అమాయక ప్రజల ను టార్గెట్ చేస్తున్న మాఫియా..!
- మందుల నుండి టెస్టులు..చివరకి ఆపరేషన్లు వీరే..!
- విచ్చలవిడిగా స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు వాడకం..!
- స్థానిక నేతల కనుసన్నల్లో నకిలీ వైద్యుల బరితెగింపు..!
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నకిలీ వైద్యులు
- చోద్యం చూస్తున్న వైద్య ఆరోగ్యశాఖ
- నకిలీ వైద్యులపై చర్యలు తీసుకోవాలని అనేకసార్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు!
- దృష్టి పెట్టని జిల్లా కలెక్టర్!

**(పద్మనాభం, ఆగస్టు13, మేజర్ న్యూస్)**

విశాఖ జిల్లాలో అర్హత కలిగిన డాక్టర్ల కంటే ఆర్ఎంపీ డాక్టర్లే ఎక్కువగా ఉన్నారు. వారి సంపాదన కూడా రూ.లక్షలు వెచ్చించి వైద్య విద్య చేసిన ఎంబీబీఎస్ డాక్టర్ల కంటే కూడా రెండు రెట్లు అధికంగా సంపాదిస్తున్నారనే చర్చ వినిపిస్తోంది. ఇక జిల్లాలో ఆర్ఎంపీలు పీఎంపీలు మోతాదుకు మించి రోగులకు మందులు ఇస్తున్నారు. రోగి త్వరగా కోలుకోవడానికి చికిత్స పద్ధతులకు విరుద్ధంగా ఓవర్ డోస్ ట్రీట్మెంట్ ఇస్తున్నారు. విచ్చలవిడిగా యాంటీ బయాటిక్స్ తో పాటు ఏకంగా స్టెరాయిడ్స్ ఇస్తుండటం ఆందోళన కలిగిస్తుంది మూత్రపిండాలు ఊపిరితిత్తుల సమస్యలు ఎదురవుతున్నాయి. ఇటీవల కాలంలో ఈ తరహా వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతున్నట్టు నిపుణులైన వైద్యులు చెబుతున్నారు. వ్యవహారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చూసీచూడనట్లు ఉంటున్నారని విమర్శలు వస్తున్నాయి. (తరువాయి 2వ పేజీలో)

## దళితులను ఉన్నత స్థితికి తీసుకువెళ్లింది వైఎస్ జగన్

### వైసీపీ జిల్లా ఎస్సీ విభాగం విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ నేతలు



2వ పేజీలో

## ప్రభుత్వ భూమి కబ్జా

### నిద్రమత్తులో పెందుర్తి తహసీల్దార్



6వ పేజీలో

(మొదటి పేజీ తరువాయి)

## పంద్రాగస్టు వేడుకలకు సర్వం సిద్ధం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరవుతున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజల గ్యాలరీల ఏర్పాట్లు, కల్పించాల్సిన భద్రత మొదలగు సౌకర్యాల పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అనంతరం సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు ఘనంగా చేయాలని ఆదేశించారు.

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలి: జేసీ మయూర్ అశోక్

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయటంతో పాటు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం జరగనున్న వేడుకల నేపథ్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం సాయంత్రం ఏర్పాట్లపై తుది విడత సమీక్ష చేశారు. ఇప్పటి వరకు జరిగిన ఏర్పాట్లపై ఆరా తీయటంతో పాటు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శకటాలు, స్టాళ్లు, సీటింగ్ ఏర్పాట్లలో జాగ్రత్త వహించాలని, ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. ఒక వేళ వర్షం వచ్చినా కార్యక్రమ నిర్వహణకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు చెప్పారు. వాటర్ ప్రూఫ్ టెంట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మైదానాన్ని అన్ని రకాలుగా సిద్ధం చేయాలని, బాగా రోలింగ్ చేయాలని, వర్షం వచ్చినట్లయితే చిన్నసైజు చిప్స్ ను వేసేందుకు వీలుగా అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు.

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

ఈ నెల 15వ తేదీన పోలీసు పరేడ్ మైదానంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయా జిల్లాలకు పతాకావిష్కరణ నిమిత్తం మంత్రులను నామినేట్ చేస్తూ రాష్ట్ర పరిపాలనా విభాగం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విశాఖపట్నం జిల్లాకు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను నామినేట్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంటూ జిల్లా కలెక్టర్లు చర్యలు చేపట్టాల్సిందిగా తెలియజేసింది. ఈ క్రమంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి సమక్షంలో విశాఖలో జిల్లా స్థాయి వేడుకలను నిర్వహించేందుకు, ఆయన చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

## దళితులను ఉన్నత స్థితికి తీసుకువెళ్లింది వైఎస్ జగన్

### వైసీపీ జిల్లా ఎస్సీ విభాగం విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ నేతలు

**విశాఖపట్నం ఆగస్టు 13, మేజర్ న్యూస్:** ఎస్.సి సామాజిక వర్గాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్లాలని ఆలోచించిన ఏకైక నాయకుడు వై. యస్. జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఎస్.సి విభాగం అధ్యక్షులు టిజేఆర్. సుధాకర్ బాబు అన్నారు. స్థానిక జిల్లా పార్టీ పకార్యాలయంలో జిల్లా ఎస్.సి విభాగం విస్తృత స్థాయి సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ చిత్తశుద్ధి, సమానత్వ దృక్పథంతో ఈ వర్గాన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ఉన్నత స్థానంలో కూర్చోబెట్టిన నాయకుడు ఆయననే అని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విజయవాడ నగర మధ్యలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కూడా జగన్ మోహన్ రెడ్డిదేనని గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఎస్.సి సామాజిక వర్గం రాజకీయ, ఆర్థిక, సామాజికంగా బలపడకూడదనే దురుద్దేశంతో దాడులు చేస్తోందని విమర్శించారు. పార్టీని మరింత బలపరిచి, ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఉన్నది ఉన్నట్టుగా అమలు చేసిన వ్యక్తి వైఎస్ జగన్ అని అన్నారు. నేడు రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులో లేదు. రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గడచిన ఎన్నికల్లో అన్ని కులాల కంటే వైసీపీకి దళితులు అధికంగా ఓటేశారు. దళితులకు జగన్ అన్ని విధాలుగా న్యాయం చేశారని అని ఆయన చెప్పారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు కే.కే రాజు మాట్లాడుతూ దళితులుగా ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అని చంద్రబాబు అన్నాడు. కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకూ నిద్రపోయేది లేదని సవాల్ విసిరారా. చంద్రబాబు ఇంకా వెయ్యి రోజులే ముఖ్యమంత్రిగా ఉంటారు. ఆ తర్వాత వచ్చేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. పోలీసులకు, వైసీపీకి మధ్య పులివెందుల ఎన్నికలు జరిగింది. జై భీమ్ – జై జగన్ అనే నినాదం ఊరు వాడా మోగాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, రాష్ట్ర ఎస్.సి విభాగం కార్యనిర్వాహక అధ్యక్షులు కొమ్మూరి కనక రావు , శాసన మండలి సభ్యులు వరుదు. కళ్యాణి , డా. కుంభా రవిబాబు , సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మొల్లి అప్పారావు , తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్ , చింతలపూడి వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభంలో నకిలీ వైద్యుల హల్‌చల్!

(మొదటి పేజీ తరువాయి)

చివరకి జిల్లా కలెక్టర్ కు ప్రజా సమస్య వేదిక లో బాధితులు ఫిర్యాదు చేసిన జిల్లా యంత్రాంగం పట్టించుకుండా చోద్యం చూస్తుందని బాధితులు ఆరోపిస్తున్నారు.

### జిల్లాలో విచ్చల క్లినిక్‌లు నిర్వహణ..?

జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా వందల సంఖ్యలో ప్రాథమిక చికిత్స కేంద్రాల రూపంలో అనుమతి లేని క్లినిక్ లు పలు గ్రామాలలో వెలుస్తున్నాయి అందులో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అలాగే నగర శివారు ప్రాంతాలలో నకిలీ వైద్యుల ట్రీట్మెంట్లు ఎక్కువయ్యాయని, ప్రాథమిక చికిత్స కేంద్రాలుగా ఉండాల్సిన చోట బెడ్లు, మెడికల్ ల్యాబ్ ఏర్పాటు చేసుకొని వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ప్రమాదకరంగా చికిత్స కేంద్రాలు..

కేవలం ఆయా రోగికి సంబంధించిన ఉన్నత వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను ఎలాంటి అర్హతలైన కొందరు ఆర్ఎంపీ డాక్టర్లు రోగులకు ఇస్తున్నారు.యాంటీబయాటిక్స్ తో పాటు స్టెరాయిడ్స్ వంటి ప్రమాదకరమైన ఔషధాలను సైతం చికిత్సకు సూచిస్తున్నారు.వీరికి మందుల దుకాణాలు పుష్కలంగా అండదండలు అందిస్తున్నారు. జిల్లాలోని ప్రముఖ ఆసుపత్రులలో పనిచేసిన అనుభవం ఉన్నవారు,మెడికల్ షాపులలో పనిచేసిన వారు, డాక్టర్ల దగ్గర కాంపౌండర్లుగా పని చేసిన వారు ఇలా ఎంతో కొంత మెడికల్ పరిజ్ఞానం కలిగిన వాళ్లంతా ప్రాథమిక చికిత్స కేంద్రం పేరుట హాస్పిటల్ నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు ఆర్ఎంపీలైతే ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు స్టెరాయిడ్స్ తో కూడిన ఇంజక్షన్లు ఇస్తున్నారని, ఇలాంటి అవగాహన లేని వైద్యం భవిష్యత్తులో ప్రజలకు వారి ఆరోగ్యం ఎలా పట్ల దుష్పరిణామాలకుదారి తీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.



### అశాస్త్రీయ వైద్యం..

ఆర్ఎంపీలు ఎలాంటి విద్యార్హతలు లేకుండా ఎంబీబీఎస్ డాక్టర్ల మాదిరిగా అశాస్త్రీయంగా వైద్యం చేస్తున్నారు. దీనివల్ల చాలాసార్లు వైద్యం వికటించడం, ఒక్కోసారి చనిపోవడం జరుగుతుంది. వారి వద్దకు వచ్చే రోగులకు ఇష్టారీతిన యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్, ఇంజెక్షన్స్ ఇవ్వడం ద్వారా ప్రజారోగ్యానికి పెనుముప్పు వాటిల్లుతుంది. ప్రజారోగ్యాన్ని పరిరక్షించే బాధ్యత అందరి పైన ఉందనే వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎన్ఎంసి చట్టం ప్రకారం ఎంబీబీఎస్ విద్య అభ్యసించకుండా అల్లోపతి వైద్యం చేయరాదని, ఆర్ఎంపీ, పీఎంపీ అని చెప్పుకుంటూ నకిలీ వైద్యులు మెడికల్ ప్రాక్టీషనర్ అని వ్రాసుకునే అర్హత లేదని అంటున్నారు. ఎన్ఎంసి చట్టం, గతంలో కోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎటువంటి విద్యార్హత లేని నకిలీలకు శిక్షణ ఇవ్వడం, వారికి గుర్తింపు ఇవ్వడం చట్ట విరుద్ధమని తెలిపారు. పలువురు ఆర్ఎంపీలు కనీస విద్యార్హత లేకున్నా వైద్యులుగా చేస్తూ మందుల చీటీలు రాయకుండానే ఔషధాలు విక్రయించడం జరుగుతుందని చెబుతున్నారు.

### గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పేరుతో దోపిడి..?



PGRS - Collectorate Monday
Visakhapatnam

| | | | |
|---|---|---|---|
| Grievance No | VSP202507215760 | అర్జీ నమోదు తేది | 21-07-2025 |
| | Public Health-->Health Camps->Non Availability Of Medical Officer, Medicines, Publicity And Not Screened Properly. | | |
| | ALABAANI SURIBABU | ఫోను | 9177670144 |
| | Visakhapatnam | మండలము | Padmanabham |
| | REDDIPALLLI-(R), 10390269 | | 1-1, 1-1, REDDIPALLLI-(R), 10390269, Padmanabham, Visakhapatnam |
| | District Medical And Health Officer, Visakhapatnam | | |
| | 2 Day(s) | | 23-07-2025 |

Grievance No

ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పేరుతో ఉత్తరాంధ్రలో ప్రతి మండలానికి ఒక మండల అధ్యక్షుడుని నియమించి ఆ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఆ మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఆర్ఎంపీ వైద్యులను గుర్తించి వారికి ఈ సంఘం ద్వారా గుర్తింపు పత్రము ఇవ్వడం , అలా ఇచ్చినందుకు కొంత డబ్బులు వసూలు చేయడం ,మండలంలో ఆర్ఎంపి వైద్యులు తీరుపై ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనే ఆరోపణలు ఇప్పుడు వెల్లువెత్తుతున్నాయి. అంతా తెలిసిన మండల వైద్యాధికారులు సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీనికి కారణం ప్రతినెల ఆర్ఎంపీ సంఘాల ద్వారా ప్రభుత్వ వైద్యాధికారులకు నెలసరి మామూలు వెళ్లటమే అని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.ప్రతి ఆర్ఎంపీ వైద్యుడు కూడా వాళ్ల పరిమితికి మించి మందులు ఇంజక్షన్లు అధిక మోతాదు మందులు రోగులకు సరఫరా చేస్తూ నచ్చినంత డబ్బు గుంజుకుంటున్నారు . ఆర్ఎంపీ వైద్యుల వైద్యం వికటించి మండలములో చాలామంది తీవ్ర అనారోగ్యం పాలైన వారు కొంతమంది ఉండగా అలాగే మరణించిన వారు కూడా ఉన్నారు .అయినా మెడికల్ విజిలెన్స్ ఏ రోజు కూడా ఆర్ఎంపి వైద్యులపై తనిఖీ నిర్వహించింది లేదు. మరి కొంతమంది ఆర్ఎంపీలు రోగులపాలిట జలగలలా తయారై వారి వల్ల నయం కానీ రోగాన్నికి వైద్యం చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని మండలంలోని కొంతమంది గుసగుసలాడుకుంటున్నారు.ఇటీవల చాలామంది నకిలీ సర్టిఫికెట్లతో అనేకమంది దొంగ వైద్యులు పుట్టుకొస్తున్నారు

దీనిపై వైద్య ఆరోగ్య శాఖ దృష్టి పెట్టకుండా నిద్ర పోతుందని విమర్శలు వస్తున్నాయి.వచ్చి రాని వైద్యం తో ప్రజల ప్రాణాలు తీసేస్తున్నారనే పెద్ద ఎత్తున ఆరోపణలు వెలువడుతున్నాయి. అలాగే టెస్టులు దగ్గర నుండి మందుల వరకు అంతా దోపిడీ జరుగుతున్న సంబంధిత అధికారులు వీరు చేస్తున్న దోపిడి పై దృష్టి సారించకుండా ప్రేక్షక పాత్ర పోషించడంపై విమర్శలు వచ్చి పడుతున్నాయి.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,నగర పోలీసు కమిషనర్ నకిలీ వైద్యులు పై దృష్టి సారించి కఠినమైన కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.






# “రైతుల సంక్షేమమే ప్రథమం”

## ఎలమంచిలిలో ర్యాలీ





**అచ్చుతాపురం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గంలోని అచ్చుతాపురం ఎస్ కె ఆర్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన న్ డిఏ కూటమి నాయకుల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పాల్గొన్న ఈ సమావేశంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించి, గత ప్రభుత్వ తప్పులను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రస్తుత ప్రభుత్వ పథకాలను గ్రామాగ్రామానికి తీసుకువెళ్లాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంఘీభావంగా రేపు మధ్యాహ్నం 3 గంటలకు ఎలమంచిలి రైల్వే బ్రిడ్జి నుండి భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను త్వరలో అమలు చేస్తారని, జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం నుండి రాష్ట్రం బయటపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు, మాజీ జడ్పీ చైర్మన్ లాలం భవాని భాస్కర్, నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్నాథం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయకుమార్

**అచ్యుతాపురం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మించిన అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి పెద్ద మనసు చేసుకుని సహకరించిన కర్రి ధనరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అలాగే కూటమి నాయకులైన ఆడారి ఆదిమూర్తి గారు దగ్గరుండి పర్యవేక్షించి, దాతలు ముందుకొచ్చేలా చేసారని అందుకు ఆయనను అభినందిస్తున్నానన్నారు. ఏ దేశానికైనా యువ శక్తి సమాజం, దేశం అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, గరిష్ట సంఖ్యలో యువత మాదకద్రవ్య రహిత భారతదేశ ప్రచారంలో చేరడం చాలా ముఖ్యమన్నారు. దేశం యొక్క ఈ సవాలును స్వీకరిస్తూ, ముక్త్ భారత్ అభియాన్ కింద ఐక్యమై, సమాజం. కుటుంబం. స్నేహితులు మాత్రమే కాకుండా, మనం కూడా మాదకద్రవ్య రహితంగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు.



ఎందుకంటే మార్పు మనతోనే ప్రారంభం కావాలి. కాబట్టి మనమందరం కలిసి మన నియోజకవర్గ/ జిల్లా/రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడానికి దృఢమైన నిర్ణయం తీసుకుందాం. మాదకద్రవ్య రహితంగా మార్చుకుందాం. నా దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చడానికి నా శక్తి మేరకు ప్రయత్నిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జెడ్పీహెచ్ పాఠశాలలో ముక్త్ భారత్ అభియాన్



**నర్సీపట్నం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ సూచనలమేరకు సిబ్బంది మరియు శక్తి టీమ్‌తో కలిసి మండలంలోని చెట్టుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటి నుండి దూరంగా ఉండే ప్రాముఖ్యత, అలాగే ఆరోగ్యకరమైన, మాదకద్రవ్యాల రహిత జీవితాన్ని గడపడం పై అవగాహన కల్పించారు. అధికారులు విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, సురక్షిత సమాజ నిర్మాణంలో యువత పాత్రపై వివరించారు. విద్యార్థులంతా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ సహచరులు మరియు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించేలా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా స్పందించారు. నర్సీపట్నం రూరల్ పోలీసులు, భవిష్యత్తు తరాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షించడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగించనున్నట్లు తెలిపారు. స్టే నో టు డ్రగ్ అనే నినాదాన్ని విద్యార్థులందరూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాజారావు తదితర రూరల్ పోలీస్ సిబ్బంది మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిలిచిపోయిన పేమెంట్ల విషయమై సమీక్షించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** అనకాపల్లి నియోజకవర్గంలో చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులకు వెంటనే పేమెంట్లు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఎన్ఆర్ఈజీఎస్ అధికారులను కోరారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి పూర్ణిమ దేవి తో కలిసి 2014 – 2019లో జరిగిన పంచాయతీరాజ్ రోడ్లు బరిల్ గ్రౌండ్స్ పనులు చేసిన తదుపరి నిలిచిపోయిన పేమెంట్స్ కొరకు అనకాపల్లి మరియు కశింకోట మండలం లబ్ధిదారులతో తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. వారందరికీ నిధులు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పిడి ని కోరారు. ఈ సమావేశంలో అనకాపల్లి కసింకోట ఎంపీడీవోలు ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువత ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి

## - ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

## - దేవరాపల్లిలో ఉచిత మెగా జాబ్ మేళా

**దేవరాపల్లి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** గ్రామీణ నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (స్కిల్ డెవలప్మెంట్) ఆధ్వర్యంలో బుధవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ప్రముఖ కంపెనీలలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించామన్నారు. దేవరాపల్లిలో నిర్వహించిన ఈ జాబు మేళాలో 15 కంపెనీలు తరఫున ప్రతినిధులు పాల్గొన్నారు. 257 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరు కాగా, అందులో 122 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తూ నియమక పత్రాలను అందజేశారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో



జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ కన్వీనర్ ఎన్. గోవిందరావు, ఎంపీడీవో ఎం. వి సువర్ణరాజు, మండల విద్యాశాఖ అధికారిణి సిహెచ్ ఉమ, కె. కోటపాడు సిఐ పైడం నాయుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాధ, స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ,దొగ్గ దేముడు నాయుడు, శరఖాన సూర్యనారాయణ, పూడి సత్యారావు, చామంతుల వెంకన్న దొర, బంధం అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సత్తమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** స్థానిక సత్తమ్మ తల్లి పండగను పురస్కరించుకొని మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దాసరి గడ్డ రోడ్డులో ఉన్నటువంటి సత్తమ్మ తల్లి దేవస్థానం నకు వెళ్లి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు అమ్మవారి జ్ఞాపికను అందజేసి సత్కరించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో కుటమి నాయకులు ,భక్తులు తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో
# కలెక్టర్ అంబేద్కర్ సమీక్ష



**విజయనగరం, ఆగష్టు 13, మేజర్ న్యూస్ :** రానున్న 5 రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగమంతా అప్రమత్త మయింది. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెబ్ సమీక్ష నిర్వహించారు. తీసుకోవలసిన చర్యలపై ఆదేశాలు చేశారు. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిన విషయం తెలిసిందే. దీంతో రెండు రోజులు పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో బుధవారం చెదురు మదురు వర్షాలు కురిసాయి. రెండు రోజుల్లో ఆవర్తనం అల్పపీడనంగా మారనుండడంతో ఐదు రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయనీ వాతావరణం శాఖ హెచ్చరించింది. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ అంబేద్కర్ ఎం.పి.డి.ఓ లు, తఃసిల్దార్లు, మండల ప్రత్యేకాధికరులు, ఈ.ఓ.పి.ఆర్.డి లు, మున్సిపల్ కమీషనర్ ల తో బుధవారం వెబ్ లో సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులంతా వారి ప్రధాన కేంద్రాల్లోనే ఉండాలని, ఏ ఒక్కరికి సెలవులు మంజూరు చేయడం జరగదని స్పష్టం చేసారు. పూసపాటి రేగ, భోగాపురం మండలాల్లో అధికారులు ఎక్కువ దృష్టి పెట్టాలని, మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా చూడాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ప్రాణ, ధన నష్టం జరగకుండా చూడాలని సూచించారు. ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులు పైప్ లైన్ల ను తనిఖీ చేయాలనీ , మంచినీటి పైప్ లు ఉన్న చోట డ్రైనేజి పైప్ లు లేకుండా చూడాలని , ప్రజలకు సురక్షిత తాగు నీరందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అత్యవసర మందులు , క్లోరిన్, బ్లీచింగ్ తదితర సామాగ్రి తో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పారిశుధ్యం బాగుండాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు , ఇరిగేషన్ అధికారులు వర్షాలు తగ్గే వరకు జాగ్రత్తగా ఉండాలని క్షేత్ర స్థాయి పర్యవేక్షణలు చేస్తూ ఏదైనా సంఘటన జరిగితే వెంటనే చర్యలు తీసుకునేలా ఉండాలని తెలిపారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 08922 236947 ఏర్పాటు చేయడం జరిగిందని, 24/7 డ్యూటీ లో సిబ్బంది ఉంటారని, అత్యవసర సేవల కోసం ప్రజలు, అధికారులు కాల్ చేయాలనీ తెలిపారు.

## కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం: ఎమ్మెల్యే మాధవి



**పూసపాటిరేగ, ఆగష్టు 13, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. కోటమి ప్రభుత్వం అమలు చేసిన అన్నదాత సుఖీభవ పథకం లో భాగంగా విజయోత్సవ ర్యాలీని నిర్వహించగా, ఆ కార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులతో కలిసి భారీగా నిర్వహించిన ట్రాక్టర్ల భారీ ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటినీ అమలు చేస్తున్న ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల వాగ్దానాల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుండటం రాష్ట్ర పురోభివృద్ధికి శుభ సూచిక అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు, శ్రీనివాసరావు, జలపారి శివ, బాసి దుర్గ తదితరులు పాల్గొన్నారు.




## భారతావనికి స్ఫూర్తి...మన జాతీయ జెండా



**రామభద్రపురం, ఆగష్టు 12, మేజర్ న్యూస్ :** భిన్నత్వంలో ఏకత్వం కలిగిన సమస్త భారతావనికి నిరంతరం స్ఫూర్తినిచ్చేది మువ్వన్నెల జాతీయ జండానే నని కారుణ్యసంస్థల చైర్మన్ జె సి రాజు అన్నారు. బుధవారం నాయుడు వలస గ్రామంలో కారుణ్య సంస్థ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు జాతీయ జండాలను చేతబట్టి ర్యాలీ నిర్వహించారు.జాతీయ జండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ దేశంలో విభిన్న మతాలు ,కులాలు భాషలు, ప్రాంతాలు,సంస్కృతులు, సంప్రదాయాలు ,వేశధారణలు ఉన్నా అందరం భారతీయులం అనే భావనను కలిగిస్తూ జాతి సమైక్యతకు స్ఫూర్తిగా నిలిచేది మువ్వన్నెల జాతీయ జండానేనని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగరాలన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తి పొందాలన్నారు. దేశభక్తితో స్వాతంత్రవేడుకలను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి రామ రాజు, సంక్షేమ సహాయకులు పి రామ కృష్ణ, ఏ యెన్ ఎమ్ భవాని, మహిళా పోలీస్ మాలతి విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సంక్షోభంలో చంద్రబాబు సేవలు మరువలేనివి
### అన్నదాత సుఖీభవ విజయోత్సవ సభలో మార్ఫెడ్ చైర్మన్ వెల్లడి



**పూసపాటిరేగ, ఆగష్టు 13, మేజర్ న్యూస్:** రాష్ట్ర సంక్షోభ సమయంలో చంద్రబాబు నాయుడు గుర్తుండడం కాదని, కొన్నేళ్లు చంద్రబాబు నాయుడు కే ముఖ్యమంత్రి పగ్గాలను అప్పగించి ఉంటే రాష్ట్రం స్వర్ణమయం అవుతుందని నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్, మార్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారు రాజు అన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా డెంకాడ మండలం మాత వలస టోల్గేట్ నుంచి పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు భారీ ఎత్తున ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీని బుధవారం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు కావడంతో నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్, మార్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారు రాజు ఆధ్వర్యంలో 380 ట్రాక్టర్లతో నాయకులు, రైతులతో కలిసి డెంకాడ మండలం నాతవలస టోల్గేట్ నుంచి పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు ఎనిమిది కిలోమీటర్ల మేర జాతీయ రహదారి మార్గం గుండా విజయోత్సవ ర్యాలీని నిర్వహిస్తూ నాయకులు రైతులు కలిసి సంబరాలను చేసుకున్నారు. భారీ ర్యాలీ ఏఎంసి కార్యాలయంకు చేరుకున్నాక విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో బంగారు రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉంటేనే రాష్ట్రం పురోగతి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు సంక్షోభంలో ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడు గుర్తుకు రావడం కాదని, రాష్ట్రాన్ని కొన్నాళ్లపాటు చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే పరిపాలన ఉంటేనే రాష్ట్రం బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనుకబాటుకు గురైందని, మరల అటువంటి పొరపాట్లు చేయకుండా చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బంగారు రాజు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చిన్నం నాయుడు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, విశాఖ నార్త్ నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ సువ్వాడ రవిశేఖర్, పూసపాటిరేగ, భో గాపురం , నెల్లిమర్ల తెదేపా మండల అధ్యక్షులు మహంతి శంకర్రావు, కర్రోతు సత్యనారాయణ, గేదెల రాజారావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డి కంచేరు గ్రామాన్ని పరిశీలించిన డీపీవో



**భోగాపురం, ఆగష్టు 13, మేజర్ న్యూస్:** ఎక్కడైనా అపరిశుభ్రం చోటు చేసుకుంటే తక్షణమే సరిచేసే బాధ్యత సంబంధిత అధికారులు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి డి. మల్లికార్జునరావు సూచించారు. బుధవారం మండలంలోని రెడ్డి కంచేరు గ్రామాన్ని ఆయన ఆకస్మిక పరిశీలన చేశారు. ఇంటింటి చెత్త సేకరణతో పాటు, చెత్త నిల్వ కేంద్రాల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. రానున్నది వర్షాకాలం కావడంతో నీటి నిలువలు లేకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో గాయత్రికి సూచించారు. తాగునీటి ట్యాంక్ పరిశీలించి సుబ్రపరిచే విధానంపై ఆరా తీశారు. పంచాయతీ నుండి ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని కార్యదర్శి రాజేశ్వరిని సూచించారు.

## నెల్లిమర్లలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ




**నెల్లిమర్ల, ఆగష్టు 13, మేజర్ న్యూస్:** పౌరులలో దేశభక్తిని పెంపొందించడానికి కమిషనర్ టి జయరాం ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యాలయం నుంచి మొయిద జంక్షన్ వరకూ కొనసాగింది. అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమానికి చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి బూర్లే శ్రీధర్, మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జాతీయ ఐక్యత స్ఫూర్తిని బలోపేతం చేయడానికి పౌరులు తమ ఇళ్లల్లో జాతీయ జెండాను ఆవిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జనా సంధ్యా రాణి, నరవ రామలక్ష్మి, జనసేన నాయకులు అప్పికొండ రవికుమార్, బిజెపి నాయకులు చందక గోవిందరావు, నడిపేన నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఆసాంఘిక శక్తుల కదలికపై దృష్టి పెట్టాలి



**లక్కవరపుకోట, ఆగష్టు 13, మేజర్ న్యూస్:** మండలం లోని ప్రతి గ్రామం లో గల పాత నేరస్థులు ఆశాంగిక శక్తుల కదలికల ఫై నిఘా పెట్టి వారి సమాచారం ఎప్పటికప్పుడు తమకు చేరవేయాలని ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ సచివాలయ మహిళా పోలీసులకు సూచించారు బుధవారం ఎల్ కోట పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీస్ లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గ్రామం లో పాత నేరస్థులు ప్రతి శనివారం స్టేషన్ కి వచ్చి సంతకం చేసేలా చూడాలి అని వారి ప్రవర్తన గురించి అరతీస్తు ఉండాలి అన్నారు గ్రామం లో పాత బిల్డింగ్ లు లలో ఏమైనా మద్యం పార్టీలు ఇతర ఆశాంగిక కార్యక్రమాలు జరిగితే పోలీస్ స్టేషన్ కి తెలిపితే సమయం చూసి ఆశాంగిక శక్తుల ఆట కట్టిస్తా అని శక్తి అప్ ఫై ప్రజల్లో అవగాహన కల్పించి ఎక్కువ మంది మహిళల ఫోన్ లో ఈ అప్ ఉండేలా చూడాలి అన్నారు.




# 75 ఏళ్ల ప్రస్థానం తెలుసుకోండి

**– అభివృద్ధిలో భాగస్వాములు కండి**
**: కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**




**శ్రీకాకుళం, ఆగష్టు 13, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా 75వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మూడు రోజులపాటు, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలతో కలిసి పండగ వాతావరణంలో వజ్రోత్సవాలను నిర్వహించడానికి సంకల్పం చేసుకున్నామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఏడు రోడ్ల కూడలి వరకు నిర్వహించిన వాక్ థాన్ ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు, యువత గత 75 ఏళ్ల ప్రస్థానం తెలుసుకోవాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బుధవారం ప్రారంభమైన ఈ వేడుకలు, స్వాతంత్ర్య దినోత్సవం ముగింపు కార్యక్రమాల వరకు కొనసాగుతాయనీ, ఇందులో భాగంగానే ఈరోజు వాక్‌థాన్ నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన రావడం సంతోషకరం అన్నారు. కోడి రామ్మూర్తి స్టేడియంలో ఎగ్జిబిషన్‌ను అందరూ తిలకించాలని, ముఖ్యంగా భవిష్యత్ తరాలకు ఇది జిల్లా ఔన్నత్యాన్ని తెలుసుకోవడానికి ఒక మంచి అవకాశం అని వివరించారు. వజ్రోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ, "మన జిల్లా 75 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని గర్వంగా జరుపుకుంటోంది. ఇది చరిత్ర, సంస్కృతి, ఐక్యతకు ప్రతీక. ప్రజల భద్రత, శాంతి పరిరక్షణలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది. భవిష్యత్తులో శ్రీకాకుళం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను" అన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ రావు మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు కలిసి కమిటీగా ఏర్పడి, శ్రీకాకుళం జిల్లా 75వ వసంతాల వేడుకలను ప్రారంభించామన్నారు. పారిశ్రామిక వేత్తలతో సదస్సుతో మొదలుపెట్టి, ఆగస్టు 15న సాంస్కృతిక కార్యక్రమాలతో ముగింపు వరకు, మూడు రోజులపాటు ప్రజల భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల కోసం వివిధ పోటీలు ఉంటాయని, జిల్లాలోని సంస్కృతి, సాంప్రదాయాలను ఇనుమడింపజేసేలా ఈ వేడుకలు జరుగుతాయని వివరించారు. ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని, ముఖ్యంగా ఆగస్టు 15న కోడి రామ్మూర్తి స్టేడియంలో ప్రఖ్యాత గాయకుడు రామ్ మిరియాల నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు అన్ని విధాల సహకరిస్తాం

**– జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**
**– శాసనసభ్యులు గొండు శంకర్**





**శ్రీకాకుళం, ఆగష్టు 13, మేజర్‌న్యూస్:** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తే అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హామీ ఇచ్చారు. జిల్లా ఏర్పడి75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా స్థానిక నాగావళి హోటల్లో నిర్వహించిన పారిశ్రామికవేత్తల సదస్సు లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో భూ సమస్య లేదని, పరిశ్రమల స్థాపనకు అవసరమైన దరఖాస్తులు సమర్పిస్తే ఏపీఐఐసీ ద్వారా భూముల కేటాయింపు చేస్తామని తెలిపారు. అదేవిధంగా విశాఖపట్నం నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, భోగాపురం నుంచి మూలపాడు పోర్ట్ వరకు ఆరు లైన్ల రహదారి నిర్మాణం జరగనున్నందున, సుమారు 193 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్నందున, ఆయా కారిడార్ల వెంబడి పరిశ్రమల నెలకొల్పితే పారిశ్రామికవేత్తలకు ఆదాయంతో పాటు జిల్లా అభివృద్ధికి, నిరుద్యోగ సమస్య నిర్మూలనకు అవకాశం ఉంటుందని వివరించారు. అదేవిధంగా పరిశ్రమల స్థాపనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాల ప్రవేశపెట్టాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పారిశ్రామిక దారులకు కలెక్టర్ సూచించారు. ఇప్పటికే జిల్లాలో తయారవుతున్న రెడీమేడ్ ఉత్పత్తులకు వాల్యూ ఆడ్ చేయడం ద్వారా మరింత మెరుగైన పర్సన్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. అదేవిధంగా పలాసలో జీడిపప్పు ఉత్పత్తులు, తీరప్రాంతమందు ఆక్వా కల్చర్ ఉత్పత్తులు, జిల్లాలో అధికంగా లభియ్యే మామిడి, పనస, జీడి మామిడి తదితర ఉత్పత్తులకు విలువలను జోడిస్తే నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయవచ్చన్నారు. భూమి కేటాయింపును పూర్తి అభివృద్ధి, పాక్షిక అభివృద్ధి, ప్లయిన్ ల్యాండ్ విధానాలలో పారిశ్రామిక వ్యక్తులకు అవసరమైన విధంగా అందజేస్తామన్నారు. ప్రభుత్వ ఖాళీ భవనాలను కూడా తాత్కాలికంగా అందిస్తామని తెలిపారు. ప్రైవేట్ భూములను సైతం పారిశ్రామిక వేత్తలు కొనుగోలుకు సహకరిస్తామని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ, 2047 స్వర్ణాంధ్ర సాధన స్థాపనకు లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ సమయానికి జిల్లా మొదటి ఐదు స్థానాలలో ఒకటిగా ఉండాలన్న ఆకాంక్షకు పరిశ్రమల ఏర్పాటు అవసరమన్నారు. సెప్టెంబర్ నాటికి మూలపేట పోర్ట్ పూర్తయ్యే అవకాశం ఉందని, కార్గో టెర్మినల్ ఏర్పాటుకు అధ్యయనం జరుగుతోందని వాటి వల్ల పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. కళింగపట్నం పోర్ట్ లో పాసింజర్ జెట్టి, మరో రెండు మినీ జెట్టీలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంతంలో కార్మిక సమస్య లేదని, అంతరాష్ట్ర రహదారి సదుపాయం ఉందని పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తే సహకారం అందిస్తామని వివరించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ అహమ్మద్ ఫర్మాన్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీరాజ్, డి ఆర్ ఓ ఎం. వెంకటేశ్వరరావు, డిఐసి జనరల్ మేనేజర్ జి యం శ్రీధర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మురళీమోహన్, టూరిజం అధికారి నారాయణరావు, సుమారు 50 మంది పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్‌తో మీ సొంత

# ఇంటి కల నెరవేర్చుకోండి

**మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు**




**పలాస, ఆగష్టు 13, మేజర్‌న్యూస్:** ఎల్ ఆర్ ఎస్ తో మీ సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని,స్థలం కొన్నట్లు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉంటే ఎల్ ఆర్ ఎస్ లో ప్లాట్ ను క్రమబద్ధీకరించు కోవచ్చునని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని లే-అవుట్ లలో జూన్ 30, 2025 తేదీ లోపుగా ప్లాట్ కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఎవరైనా ఎల్ ఆర్ ఎస్ పథకంలో దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని కమిషనర్ తెలిపారు.ఈ పథకం యొక్క ఫీజులో చాలా రాయితీలను కూడా ప్రభుత్వం వారు ప్రకటించారని,అవి ఏమిటంటే దరఖాస్తు చేసుకునేటప్పుడు 10 వేల రూపాయలు తగ్గకుండా ప్రాథమికంగా చెల్లించాలని,ఫీజు మొత్తం 45 రోజుల్లో చెల్లిస్తే 10 శాతం రాయితీ, 45 నుండి 90 రోజులలో చెల్లిస్తే 5 శాతం రాయితీ, మరియు రెగ్యులరైజేషన్ ఫీజు కాకుండా 14 శాతం ఓపెన్ స్పేస్ చార్జీలలో 7 శాతం రాయితీ కూడా ఉంటుంది. ఈ అవకాశం అక్టోబర్ 2025 నెల ఆఖరి వరకు ఉంటుందని కమిషనర్ రామారావు చెప్పారు.ఈ పథకం పై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించుట కొరకు పురపాలక సంఘంలో గల 22 మంది అనాధరైజుడ్ లే-అవుట్ యజమానులతో త్వరలో సమావేశం నిర్వహించి ఆథరైజ్డ్ చేసుకునేటందుకు గాను వారికి పూర్తి అవగాహన కల్పించుట జరుగుతుందని కమిషనర్ రామారావు తెలిపారు.ఈ పురపాలక సంఘంలో ప్రజలు కొనేటప్పుడు ఈ పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ విభాగమునందు సంప్రదించ వలసిందిగా కోరారు.

# అంగన్వాడీ సమస్యలు పరిష్కరించండి

**కొత్తూరు, ఆగష్టు 13, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ లకు వేతనాలు పెంపు, గతంలో ఇచ్చిన హామీల మేరకు సమస్యలు పరిష్కరించాలని సిఐ టియుజిల్లా అధ్యక్షులు అమ్మన్నాయుడు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీ మరియు హెల్పర్ యూనియన్ సమావేశం లో పాల్గొన్న ఆయన ఈ విధంగా అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలనుండి అంగన్వాడీలు, హెల్పర్లు కు ఒక్క పైసా కూడ పెంచలేదన్నారు.అంగన్వాడీ లకు సంక్షేమ పథకాలు వర్తింపు చేసేటట్లు ప్రభుత్వ చర్యలు చేపట్టాలని నాయుడు డిమాండ్



చేశారు.అంగన్వాడీ లు, గర్భిణీలు యఫ్ ఆర్ యస్ రద్దు చేయాలని,అంగన్వాడీ లకు 2జిబి ర్యామ్పు తో ప్రభుత్వం సరఫరా చేసే సెల్ ఫోన్లు ఆన్ లైన్ వర్క్ కు సపోర్ట్ చేయడం లేదని, నెట్ వర్క్ సర్వర్ పనిచేయక పోవడం వలన లబ్దిదార్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

## అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ

# చైర్మన్‌గా బగాది శేషగిరి

**కోటబొమ్మాళి, ఆగష్టు 13, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారికి పార్టీ శ్రేణులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జా..

- స్పందన లేని పెందుర్తి తహశీల్దార్

- విచ్చలవిడిగా ప్రభుత్వ స్థలాలు కబ్జాలు నోరు మెదపని రెవెన్యూ యంత్రాంగం

**పెందుర్తి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,జోన్8,95వవార్డు పరిధి సచివాలయం సంఖ్య 502 పాపయ్యరాజ పాలెంలో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురికాగా నిర్మాణానికి ప్లానింగ్ అధికారుల అనుమతులు ఇచ్చారని స్థానికులు ఆశాఖలపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు 101 ప్రభుత్వ సర్వే నంబర్లు బేషరతుగా పక్కా నిర్మాణం చేసేందుకు తప్పుడు పత్రాలు చూపించి ప్రణాళికతో ఆయా శాఖలను ప్రభావితం చేస్తూ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతూ ప్రభుత్వానికి సవాలు విసురుతున్నారు అధికారుల సహకారంతో ఈ తతంగం నడుస్తుందని స్థానికులు ప్రజాసంఘాలు అధికారులపై మండిపడుతున్నారు పెందుర్తి తాసిల్దార్ కార్యాలయం పరిధిలో ఇప్పటికే అనేకమైన విలువైన ప్రభుత్వ భూములు కబ్జారాయిలకబంధహస్తాలలో ఉన్నాయి ఎంతమంది తాసిల్దార్లు మారుతున్నప్పటికీని కబ్జాలను అరికట్టడంలో ప్రభుత్వం యంత్రాంగం పూర్తిగా విఫలమైందని చెప్పవచ్చు పెందుర్తి తాసిల్దార్ కార్యాలయం పైన



ఏసీబీ అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు ఆర్డీవో,కలెక్టర్ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుందని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్,జిల్లా కలెక్టర్ 101 ప్రభుత్వ స్థలం కబ్జా చేసిన వారిపై చట్టపరంగా ల్యాండ్రాఫింగ్ కేసులు పెట్టాలని సహకరించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పాపయ్యరాజుపాలెంలో కబ్జాకి గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీన పరుచుకోని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ప్రజలు ప్రజాసంఘాలు కలెక్టర్ను డిమాండ్ చేస్తున్నారు.

### వినాయక చవితి ఉత్సవాల అనుమతులకు

## సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ ఏర్పాటు

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** ఆగస్టు 27న జరగబోయే వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు జీవీఎంసీ లో సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు తెలియజేశారు.



జీవీఎంసీ పరిధిలో ఆగస్టు 27న నిర్వహించే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోస్, స్వచ్ఛంద సంస్థలు, ఉత్సవ నిర్వాహణ కమిటీలు గణేష్ ఉత్సవాలు నిర్వహించేందుకు అనుమతులు మంజూరుకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోనూ, జోనల్ కార్యాలయంలోనూ సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని నోడల్ అధికారులు జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డా. ఈ.ఎన్.వి.నరేష్ కుమార్ ఫోన్ నెంబర్ 9848308823, సిటీ ప్లానర్ వి.మీనా కుమారి ఫోన్ నెంబర్ 83749966777, కార్యనిర్వహక ఇంజనీరు (ఎలక్ట్రికల్ విభాగం) డి.శ్రీధర్ ఫోన్ నెంబర్ 8187898427, అగ్నిమాపక అధికారి బి.కృపావరం ఫోన్ నెంబర్ 9912448555 అలాగే జోనల్ స్థాయిలో ఆయా జోనల్ లోని జోనల్ కమిషనర్లు, సహాయ వైద్యాధికార్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, కార్యనిర్వాక ఇంజనీర్లను సంప్రదించాలని కమిషనర్ తెలిపారు.

నగర ప్రజలు, నివాసిత సంక్షేమ సంఘ సభ్యులు, ఎన్జీవోస్, స్వచ్ఛంద సంస్థలు, ఉత్సవ నిర్వాహక కమిటీల ప్రతినిధులు పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయక విగ్రహాలనే వినియోగించాలని ఎటువంటి రసాయనాలు, రంగులుతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ధర్మాకోల్ తో తయారు చేసిన విగ్రహాలు వినియోగించరాదని కమిషనర్ తెలిపారు. ప్రజలు ఇంటి వద్ద జరుపుకునే మట్టి వినాయక విగ్రహాలను ఒక తొట్టె లో నీరు పోసి నిమజ్జనం చేయాలని, కాలనీవాసులు వారి కాలనీలో పార్కుల వద్ద ఏర్పాటుచేసిన నీటి ట్యాంకులలో నిమజ్జనం చేపట్టాలని తెలిపారు. ప్రజలు పబ్లిక్ ప్రదేశాలలో వినోదపు స్టేజ్ లు ఏర్పాటు చేయడానికి ముందుగా నోడల్ అధికారుల నుండి నిబంధనలతో కూడిన అనుమతులు తీసుకోవాలని తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ సమయంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ ప్రజలకు సూచించారు.

## భీమిలి శాసనసభ్యులను సత్కరించిన జనసేన నాయకులు



**ఆనందపురం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ , రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ సందీప్ పంచకర్ల, ఆదేశాల మేరకుభీమిలి నియోజకవర్గం నాయకులు శాఖరి శ్రీను బాబు ఆధ్వర్యంలో అనందపురం మండలం వేములవలస పిఎసిఎస్ చైర్మన్ పదవి జనసేనకు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు. గంటా శ్రీనివాసరావు నివాసంలో వేములవలస ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రౌతు నాగరాజును శాసనసభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, నక్క శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, ఉపాధ్యక్షులు బాలు, బొద్దాపు గోవింద్, ప్రశాంత్ కుమార్ నాయకులు, నాని, ఆల్తి రాజు, సురేష్ కుమార్, వంశి, తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వాలీబాల్ ఛాంపియన్ అట్టాడ చరణ్‌కి రాజభవన్ నుంచి ఆహ్వానం

**గాజువాక, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:**స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విజయవాడలోని ( గవర్నర్ బంగ్లా) లో జరగనున్న కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా నగరానికి చెందిన అంతర్జాతీయ వాలీబాల్ బ్రాంజ్ మెడల్ ఛాంపియన్ అట్టాడ చరణ్ కు ఆహ్వానం అందింది. ఆగస్టు 15 సాయంత్రం 5 గంటలకు జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అట్టాడ చరణ్ విశాఖపట్నం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయి) అకాడమీలో శిక్షణ పొందుతూ గాజువాక వడ్లపూడి కణితి కాలనీలో మేనమామల తో కలిసి నివాసం ఉంటున్నారు.



## భారీ ట్రాక్టర్ ర్యాలీతో రైతు సంబరాలు

### స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పాల్గొన్న ఎమ్మెల్యే గంటా




**భీమిలి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** రైతు సంబరాల్లో భాగంగా బుధవారం తగరపువలస జంక్షన్ నుంచి భీమిలి మార్కెట్ యార్డ్ వరకూ భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన రైతన్నలు నిర్వహించిన భారీ ట్రాక్టర్ ర్యాలీలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా రైతుకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందనే భరోసా ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన కింద రూ.20 వేల పెట్టుబడి సాయం ప్రకటించడంతో రైతులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున ర్యాలీకి తరలి రావడం ఆనందంగా ఉందన్నారు.

## గోడ పత్రికల ఆవిష్కరణ

**పెద గంట్యాడ, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** ఈ నెల 20 నుంచి 25 వ తేదీ వరకు ఒంగోలు లో జరిగే సిపిఐ 28 వ మహాసభలను విజయ వంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ పిలుపు నిచ్చారు . బుధవారం పెద గంట్యాడ పో తిన సన్యాసి రావు భవన్ వద్ద సిపిఐ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక లను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల సమస్యలే ప్రధాన ఎజెండా గా పని చేస్తున్న సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరగనున్నాయన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.వన జాక్షి , నాయకులు జి.ఆనంద్ ,కె.అచ్యుత రావు, కె.పోతన్న , మాధవ రావు , ఈశ్వరరావు ,పిల్లా పద్మ పాల్గొన్నారు.



## జీవీఎంసీ అభివృద్ధికి రెవిన్యూ వసూలుపై

# దృష్టి సారించండి: కేతన్‌గార్గ్



**విశాఖపట్నం ఆగస్టు 13, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అభివృద్ధి కొరకు రెవిన్యూ వసూలు పై అధికారులు దృష్టి సారించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరం లో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి, డిసి (రెవెన్యూ) ఎస్.శ్రీనివాసరావు, ప్రాజెక్టు డైరెక్టర్ (యు సి డి) పి.ఎమ్.సత్యవేణి, జోన్ల కమిషనర్లు, డిపిఓ మనీషా త్రిపాఠి, రెవిన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో పాటు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్నుబకాయిలను ఆగస్టు 31 నాటికి 100 శాతం వసూలు చేయాలని, 2025-26 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్నులను 60 శాతం ఆగస్టు 31 నాటికి వసూలు చేయాలని ఆదేశించారు. వార్డ్ సచివాలయం అడ్మిన్ కార్యదర్శిలు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి ఆస్తి పన్నులు విధించలేనివి, అలాగే ఆస్తి పన్నులు విధించవలసిన ఆస్తులను వెంటనే గుర్తించడంతో పాటు తాగునీటి కనెక్షన్ ఉంటే వారి ఆస్తి పన్నుతో పాటు నీటి పన్ను చార్జీలు చెల్లిస్తున్నది లేనిది పరిశీలించాలన్నారు. ఆగస్టు 20వ తేదీకి పరిశీలించిన ఆస్తుల వివరాలను నివేదించాలన్నారు. ఆస్తి పన్నుల ఆస్తుల గుర్తింపు చర్యలలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన రెవిన్యూ అధికారులు బి.అప్పలరాజు, కేవస్.పడాల్ కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిసిఆర్ ను ఆదేశించారు. రెవిన్యూ ఆఫీసర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయం అడ్మిన్ కార్యదర్శిలకు 24 గంటల్లో ఆస్తి పన్నుల విధింపుకు సర్వే నిర్వహణపై సమావేశం నిర్వహించి అసెస్మెంట్ లు వేసే విధానంపై అవగాహనను కల్పించాలన్నారు. ఆస్తిపన్ను మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి వసూలకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ సంస్థలు చెల్లించవలసిన ఆస్తి పన్ను లను రెండు వారాలలో వసూలు చేసే విధంగా చూడాలని జోనల్ కమిషనర్లను, డిపిఓ మనీషా త్రిపాఠి ని ఆదేశించారు. జీవీఎంసీ దుఖాణాలు, వాణిజ్య సముదాయాల అద్దెలు, ఆశీలు, మార్కెట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని నిర్ణీత సమయంలో వసూళ్ళు జరిపేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వార్డులో ఒక సామాజిక భవనం ఉండే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ప్రస్తుతం ఉన్న సామాజిక భవనాల లో మౌలిక సదుపాయాలు లేకుంటే వాటి మరమ్మతుల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. అలాగే సామాజిక భవనం వద్ద హోర్డింగ్లతో పాటు ప్రచారానికి సంబంధించిన ప్రకటనలు ద్వారా ఆర్థిక లాభం చేకూర్చుకొని సామాజిక భవనాల నిర్వహణకు వినియోగపడేలా చూడాలన్నారు. ఒక కిలోమీటర్ల పరిధిలో ఉన్న సచివాలయాలన్నీ ఆ సమీపం లో ఒక పెద్ద సామాజిక భవనాన్ని గుర్తించి ఆయా సచివాలయాలు ఒకే చోట ఉండే విధంగా ప్రజల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్లను కమిషనరు ఆదేశించారు. టిడ్కో గృహాల లబ్ధిదారులు వారికి కేటాయించిన గృహాలలో నివాసము లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేసి వారికి కేటాయించిన గృహాలను రద్దు చేయుటకు నివేధిక సిద్దం చేశామని, ఇంకొంత మంది లబ్దిదారులను గుర్తించవలసి వున్నదని కమిషనరుకు యుసిడి ప్రాజెక్టు డైరెక్టరు పి.ఎమ్ సత్యవేణి తెలియపరచగా, మిగిలిన వారిని గుర్తించి నోటీసులు జారీ చేసి గృహాలను రద్దు చేయుటకు వెంటనే చర్యలు చేపట్టి నివేధికను సిద్దం చేయాలని జోనల్ కమిషనర్లకు కమిషనరు ఆదేశించారు.

## 21న జోన్-3లో బహిరంగ వేలం ప్రకటన

**విశాఖపట్నం ఆగస్టు 13, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ (ఆశీలు మెట్ట) పరిధిలోని పలు దుకాణాలకు ఆగస్టు 21న ఉదయం 11 గంటలకు బహిరంగబలం నిర్వహించబడునని 3వ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 3వ జోన్ పరిధిలో ఖాళీగా ఉన్న పలు దుకాణాలకు తేది: 21-08-2025 (గురువారం) న జీవీఎంసీ జోన్-3 ఆశీలు మెట్ట కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడునని, ఆసక్తి గల పాటదారులు పూర్తి వివరాలకు 3వ జోనల్ కమిషనర్ కార్యాలయం లోని పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# న్యాయమే గెలిచింది

### వీఎంఆర్డీఏ చైర్మన్‌పై పెట్టిన అక్రమ కేసు కొట్టివేసిన జిల్లా కోర్ట్



**విశాఖపట్నం ఆగస్టు 13, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయంలో వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ పై పెట్టిన అక్రమ కేసును కొట్టి వేస్తూ విశాఖ జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎం ప్రదీప్ కుమార్ తుది తీర్పు వెలువరించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఋషికొండ ప్యాలెస్ నిర్మాణం పై నాడు టీడీపీ ఛలో రుషికొండ అనే కార్యక్రమం పేరిట పిలుపు ఇవ్వటంతో పోలీసులు నాటి ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి, దాదాపుగా అందరినీ గృహ నిర్బంధం చేశారు. కొంత మందిని పార్టీ కార్యాలయం నుంచి, వారి ఇళ్ల నుంచి బయటకు రాకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఐతే టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ఎం వి ప్రణవ్ గోపాల్ పోలీసులు నిలువరించినా రుషికొండ చేరుకొని అక్కడ నిరసన తెలిపారు. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు కు సంబంధించి జిల్లా కోర్ట్ ఎం వి ప్రణవ్ గోపాల్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేశ్ లు బుధవారం హాజరు కాగా, టీడీపీ లీగల్ సెల్ ప్రతినిధులు శోభన్ బాబు, పార్థ సారథి తదితరులు పాల్గొని తమ వాదనలు వినిపించారు. దీనిపై వాదనలు జరిగిన తర్వాత కేసు అక్రమంగా నమోదు చేసినట్లు భావించిన న్యాయమూర్తి ఎం ప్రదీప్ కుమార్ కేసు కొట్టి వేస్తూ తీర్పు వెలువరించారు. దీనిపై వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ హయాంలో నాటి ప్రతిపక్ష నాయకులపై అక్రమంగా అనేక కేసులు నమోదు చేసి కట్టడి చేయాలని చూశారని, అవన్నీ తప్పుడు కేసులుగా ప్రస్తుతం నిజమవుతున్నాయని తెలిపారు. ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని పేర్కొన్నారు.

## ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం: శంభంగి



**బొబ్బిలి, ఆగష్టు 13, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ లు అమలు చేయడం లో విఫలం అయ్యిందని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. హామీలు అమలు చేసే వరకు కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని తెలిపారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ బుధవారం మల్లంపేటలో బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంభంగి పాల్గొన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల మల్లంపేటలో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు గారు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, వార్డు ఇంచార్జ్ లు పోల కృష్ణ, పోల చిన వెంకటరమణ,మాజీ బుడా చైర్మన్ ఇంటి గోపాలరావు,మాజీ రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ మెంబర్ తూముల భాస్కరరావు,బొబ్బిలి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బేతనపల్లి శంకరరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'ఆట విడుపు'





**విశాఖపట్నం ఆగస్టు 13, మేజర్ న్యూస్:** పంద్రాగస్టును పురస్కరించుకుని జీవీఎంసీ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆట విడుపు కార్యక్రమం అదిరింది. ఆగస్టు 15 సందర్భంగా కాంట్రాక్టర్లకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల పోటీలు ఏర్పాటు చేశారు. చెస్, క్యారమ్స్, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీల్లో కాంట్రాక్టర్లు మెరిశారు. అభ్యర్థులు తమ నైపుణ్యం ప్రదర్శించి, ఆట విడుపు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇదిలా ఉంటే క్యారమ్ బోర్డు సింగల్ విభాగ విన్నర్ గా యలమంచిలి రమేష్ నిలిచారని సభ్యులు తెలిపారు. విజేతలకు సహచర కాంట్రాక్టర్ల బృందం అభినందించింది. సంఘం సభ్యుల్ని అన్ని విధాలా ప్రోత్సహించేందుకే ఆట విడుపు వంటి కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కాంట్రాక్టర్లు తెలిపారు. అంతే కాకుండా చెస్ విన్నర్ గా వి.రామకృష్ణ, రన్నర్ గా కాల సుధాకర్ విజయం సాధించారు. క్యారమ్ బోర్డు సింగల్ విభాగ రన్నర్ గా మద్దాల రమేష్, షటిల్ బ్యాడ్మింటన్ విన్నర్ గా వి. రామకృష్ణ, రన్నర్ గా చక్రవర్తి, క్రికెట్ జట్టు విన్నర్స్ గా ఎస్వీ రామయ్య టీం, రన్నర్స్ గా గాజువాక టీం నిలిచిందని సభ్యులు తెలిపారు. ఆటవిడుపు కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు పీవీవీ నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం. సంజీవరెడ్డి, కోశాధికారి సిరికి శ్రీనివాసరావు, ఏఆర్ కనస్ట్రక్షన్స్ అప్పలరాజు, కె. నారాయణ రావు, జి. సింహాచలంతో పాటు కార్యవర్గ సభ్యులు హాజరై ఆటగాళ్లను ప్రోత్సహించారు.

## నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ కేసులో నిందితుడు అరెస్టు

### 75 ఏళ్ల వృద్ధుడు నుండి 25 లక్షలు పైగా మోసం

### ఉత్తరప్రదేశ్‌కు చెందిన నిందితుడు సతీష్ కుమార్ అరెస్ట్



**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

ఆర్థికంగా డిజిటల్ మోసాలకు పాల్పడుతున్న వారిపై విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న డిజిటల్ బ్యాంకింగ్ మోసాలను ఛేదించే దిశగా మరో కీలక చర్య చేపట్టారు. తాజాగా ఎంవీపీ కాలనీ లో సెక్టర్ 6 లో నివాసం ఉంటున్న రిటైర్డ్ ప్రొఫెసర్ 75ఏళ్ల వృద్ధుడు నుండి, ఇన్వెస్ట్మెంట్ పేరుతో సైబర్ నేరుగాడు బురిడీ కొట్టించాడు. ఫేస్ బుక్ లో పరిచయం పెంచుకుని సుమారు 49.72 లక్షలు దోచుకొని బాధితుడు కి శఠగోపం పెట్టాడు. నిందితుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోడియా సెక్టర్-16 కి చెందిన సతీష్ కుమార్ అనే వ్యక్తి బ్యాంకుల్లో కరెంట్ అకౌంట్లు తెరిచి, ఒకే అకౌంట్ ను ముగ్గురు వాడేలా చేస్తూ మోసాలకు పాల్పడేవాడు. దీనితో సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు ను అతన్ని అరెస్ట్ చేసి మరో కీలక ఘట్టాన్ని ఛేదించినట్లు సీపీ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకొని జరుగుతున్న ఇన్వెస్ట్‌మెంట్ మోసాలకు చెక్ పెట్టే క్రమంలో, విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు మరో పెద్ద కేటుగాడిని అదుపులోకి తీసుకున్నారని అన్నారు. ఫేస్‌బుక్ స్నేహం పేరుతో విశాఖలో రిటైర్డ్ ప్రొఫెసర్ (75 ఏళ్ల) ను ఫేస్ బుక్ లో ఒక మహిళ, పెట్టుబడుల పేరుతో దాదాపు మోసం చేసి 49.72 లక్షలు దోచుకున్న మరో ఆన్‌లైన్ మోసం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి లోతైన దర్యాప్తు జరిపి ముద్దాయిని నోయిడా వరల్డ్ ట్రేడ్ టవర్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్‌గా పనిచేస్తున్న సతీష్ కుమార్ (26), గా గుర్తించి, తన పేరుతో ఉన్న ఐడీఎఫ్సి బ్యాంక్ కరెంట్ అకౌంట్ ను సైబర్ నేరస్థులకు ఇచ్చి, భారీ మోసాలకు సహకరించినట్లు విచారణలో బయటపడిందన్నారు.నిందితుడు వద్ద నుండి కేసు కు సంబంధించి పలు వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.దీనితో సైబర్ క్రైం పోలీసులు పనితీరు విశాఖ లో అద్భుతంగా ఉన్నట్లు సీపీ హర్షం వ్యక్తం చేశారు.

# 17,18 తేదీల్లో జిల్లాకు భారీ వర్ష సూచన

**అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి**

**ఎటువంటి ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు జరగరాదు**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**




**పార్వతీపురం, ఆగస్టు 13, మేజర్ న్యూస్ :** ఈ నెల 17, 18 తేదీల్లో జిల్లాకు భారీ వర్ష సూచన నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల వలన ఎటువంటి ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు జరగరాదని, ఇందుకోసం ముందుగా గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు.బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 17,18 తేదీల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున లోతట్టు, నదీ పరీవాహక ప్రాంతాల్లోని ప్రజలను దండోరా, మైక్ ద్వారా ప్రచారం చేస్తూ అప్రమత్తం చేయాలని అన్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రజలు స్నానాలు చేయడం, బట్టలు ఉతకడం, పశువులను కడగడం, ఇసుకను త్రవ్వడం వంటి పనులు చేపట్టరాదని తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి పంట నష్టం జరగకుండా చూడాలని, పంట కాలువలు, గట్లు తెగిపోకుండా ఇసుక బస్తాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు ప్రధాన కేంద్రాలను విడిచి వెళ్ళరాదని, లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయడం, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో నదులు, వాగులు, వంకలు, చెరువులను ఎవరూ దాటకుండా, దిగకుండా సూచనలు చేయాలని తెలిపారు. శిథిలావస్థలోని భవనాలు, పాఠశాలల్లో ఎవరూ లేకుండా చూసుకోవాలని, విద్యార్థులు ఆరుబయట తిరగకుండా ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వంగిపోయిన, విరిగిపోయిన విద్యుత్ స్తంభాల పట్ల విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ నిత్యం అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్యం, వైద్య ఆరోగ్యం పట్ల ఆయా శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, డీఆర్ఓ కె.హేమలత, ఈపీడిసిఎల్ ఎస్ఈ మల్లికార్జున, డిఈఓ బి. రాజకుమార్, డిఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, డీపీఓ టి. కొండలరావు, సీపీఓ ఎస్.ఎస్.ఆర్.కె. పట్నాయక్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏలకు పూర్తి స్థాయి ప్రాజెక్టు అధికారులను నియమించాలి: చంద్రశేఖర్



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం, పాలకొండ డివిజన్ ల సబ్ కలెక్టర్ లుగా బాధ్యతలు చేపట్టి ఐటీడీఏ లకు అదనపు బాధ్యతలు స్వీకరించిన అశుతోష్ శ్రీవాస్తవ ఐఏఎస్, యశ్వంత్ కుమార్ రెడ్డి సబ్ కలెక్టర్ లుగా బదిలీ అయిన నేపథ్యంలో వారిని పూర్తి స్థాయి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులుగా నియామకాలు చేపట్టాలని ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ కోరారు. పార్వతీపురం ఐటిడిఏ, సీతంపేట ఐటిడిఏ సబ్ కలెక్టర్ లుగా నియమించబడి ఐటిడిఏ పీవో లుగా అదనపు బాధ్యత స్వీకరించిన అనంతరం గిరిజన సమస్యలు పై ప్రత్యేకంగా దృష్టి సారించడమే కాకుండా ఆ సమస్యలను పరిష్కారం నకు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఇలాంటి అధికారులు ఐటీడీఏలకు మరో ఏడాది కాలం ప్రాజెక్ట్ అధికారులుగా కొనసాగిస్తే గిరిజన అభివృద్ధి తథ్యమని పేర్కొన్నారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దృష్టి సారించి వారిని ఐటీడీఏ పీవో లుగా కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.




## పాలకొండ రెవిన్యూ డివిజన్ జిల్లా చేయాలి లేదా పాలకొండను శ్రీకాకుళం జిల్లాలో కలపాలి



**పాలకొండ, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** విజయవాడలో రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉప సంఘం జిల్లాల పునర్విభజన పై తొలి సమావేశం జరగగా సదరు సమావేశానికి పాలకొండ జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షులు కనపాక చౌదరి నాయుడు,సబ్బా నానాజీ సాధన సమితి జిల్లా ట్రెజరర్ లతో కూడిన ప్రతినిధి వర్గం విజయవాడలో కలిసి పాలకొండ రెవెన్యూ డివిజన్ జిల్లా అయినా చేయాలి లేదా శ్రీకాకుళం జిల్లాలో పాలకొండను చేర్చాలి అని విజ్ఞాపించడం జరిగింది. ఈ అంశంపై గౌరవ ఉప సంఘం సభ్యులు ఈనెల 29-30 తేదీలలో జిల్లా కేంద్రాలకు వచ్చి ప్రజల అభిప్రాయ సేకరణ తీసుకుంటామని తదుపరి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని మీ అభిప్రాయాల్ని నివేదికలో పొందుపరుస్తామని హామి నిచ్చినట్లు హాజరైన ప్రతినిధులు తెలియజేశారు. గతంలో జిల్లాల విభజన సమయంలో జరిగిన అన్యాయం ప్రజలు జీర్ణించుకో లేకపోతున్నారని కావున గతంలో పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలతో కలిపి పాలకొండలో విడతల వారి ఉద్యమం జరిగిన నేపథ్యంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎన్నికల హామీలలో పాలకొండ విచ్చేసిన సమయంలో హామీ ఇచ్చిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఇదే అంశంపై ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విషయాన్ని సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ఆస్తా,వెస్త జిల్లాలు విభజనపై ప్రజలలో పెద్ద నిరసనలు తెలియజేయగా పాలకుపక్షం కమిటీ వేసి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపడుతున్న నేపథ్యంలో ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియ జేసుకొనుటకు అవకాశం కలిగి ఉన్నదని కావున త్వరలోనే పాలకొండలో అన్ని వర్గాలతో రాజకీయాలకు అతీతంగా సమావేశం ఏర్పాటు చేసి తదుపరి కమిటీ దృష్టికి తీసుకు వెళ్తామని పాలకొండ జిల్లా సాధన సమితి అధ్యక్ష,కార్యదర్శులు బుడితి అప్పలనాయుడు, వండాన కూర్మారావులు ఒక ప్రకటనలో తెలిపారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి




**కురుపాం, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** ప్రతీ ఒక్కరు సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగి ఉండాలని కురుపాం పి. ఏ.సి.ఎస్ చైర్మన్ డొల్లు కిషోర్ అన్నారు. బుధవారం జిల్లా సహకార అధికారి వారి ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సును పి. ఏ. సి. ఎస్ కార్యాలయంలో నిర్వహించారు . సంఘ సభ్యులకు సమాచార చట్టం పై అవగాహణ కల్పించారు. ఈ సంధర్భంగా పి. ఏ.సి. ఎస్ చైర్మన్ డొల్లు కిషోర్ కుమార్ మాట్లాడు తూ సమాచార హక్కు చట్టం 2005 మే 11న లో ఆమోదించ బడిందని దీని ఉద్దేశ్యం ప్రతీ అధికార యంత్రాంగం లో పారదర్శకత, జవాబు దారి తనం తీసుకు రావడానికి, అధికార యంత్రాంగం అధీనంలో ఉన్న సమాచారం ప్రజల కోరిక మేరకు అందివ్వడం లక్ష్యమని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ సీఈఓ జి.రాము మరియు సిబ్బంది సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

**డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సామల భాస్కరరావు**



**గరుగుబిల్లి, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని....అదే విధంగా ఆరోగ్య కార్యక్రమాలపై వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సామల భాస్కరరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరో గ్య కేంద్రం పనితీరును బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వైద్య సహాయం నిమిత్తం వచ్చే వారికి,అదే విధంగా వార్డుల్లో అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసు కున్నారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మందులు నిల్వలు పూర్తి స్థాయిలో ఉండేలా తగు చర్యలు తీసుకోవాల్సి ఉందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ కు సూచించారు.ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి డాక్టర్ సామల భాస్కరరావు పి ఎం జె ఏ వై, పి ఎం ఏ ఏ వై, ఎన్సిడిసిడి, ఎనీమియా యాక్షన్ కమిటీలతో చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్య సిబ్బంది తగు చర్యలు చేపట్టా ల్సి ఉందని పేర్కొన్నారు.సాధారణ ప్రసవాలపై గర్భిణీలకు అవగాహన కల్పించాలన్నారు.ఇ -ఆశ యాప్ లో విధిగా ఆరోగ్య వివరాలు నమోదు చేయాలన్నారు.ఎప్పటికప్పుడు గర్భిణీలు శిశువుల్లో అనారోగ్య లక్షణాలను గుర్తించాలని ఫలిత ముగా ప్రమాదకర స్థితికి చేరకుండా జాగ్రత్త పడవచ్చన్నారు.అదే విధంగా తల్లిపాలు ప్రాముఖ్యత గురించి అవసరమైన పోషకాలు విటమిన్లు ఉంటాయని ఈమేరకు గర్భిణీలకు మరియు బాలింతలకు అవగాహన కల్పించాలని డాక్టర్ భాస్కరరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం ఎం కె తిరుమలప్రసాద్ కు తెలియజేశారు.ఈపరిశీలనలో పార్వ తిపురం మన్యం జిల్లా ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మో హనరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్, వైద్య సిబ్బంది ఎన్ జగదీశ్వరి, చింతాడ ఉదయకుమా రి, తదితరులు ఉన్నారు.



## ప్రతి ఒక్కరు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండా ఎగురవేసి మీ దేశభక్తిని చాటుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. టి.శ్రీవరం, ఎల్విన్ పేట బి.హరి పిలుపునిచ్చారు. బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగముగా ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనగా ర్యాలీ కి జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు అధ్యాపకులు ఎల్విన్‌పేట సెంటర్ వరకు ర్యాలీ చేసి అనంతరం మానవహారం ధరించి జాతీయ పతాక రెప రెపలు ప్రతి ఇంటిపై ఎగరాలని నినాదాలు చేసారు. సి ఐ హరి మాట్లాడుతూ.. విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు.నషా ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా యువత మత్తు పదార్థాలను విడనాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలివింపేట సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి. రామయ్య, అధ్యాపకులు తులసి, శ్రీవాణి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



**పాలకొండ, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** మండలం పరిధి లో పాలకొండ,భాసురు, ఆర్ బి ఆర్ పేట, అర్దలి, తంపటాపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా సహకార అధికారి వారి ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సును సంఘము వద్ద నిర్వహించడం జరిగింది.సంఘ సభ్యులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంఘ సీఈఓ లు,సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగాపై గురుకుల విద్యార్థుల ర్యాలీ



**గరుగుబిల్లి, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయ మువ్వ న్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురు కుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురు కుల పాఠశాల మరియు కళాశాల నుంచి హర్ ఘర్ తిరంగా కార్యక్ర మంలో భాగంగా విద్యార్థులు మువ్వ న్నెల జెండాలు పట్టుకుని మండల కేంద్రంలోని బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడంతోపాటు మానవ హారం కార్యక్రమమును నిర్వహించా రు.అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళా శాల ప్రిన్సిపాల్ ఏ రజినికుమారి మాట్లాడుతూ జాతీయ జెండాను క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్లేందుకు స్ఫూర్తిదాయకంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా విద్యార్థులకు పలు వురు దేశ నాయకుల జీవిత చరిత్ర గురించి ప్రిన్సిపాల్ ఏ రజినికుమారి వివరించారు. ఈకార్యక్రమానికి విద్యా ర్థులకు జెండాలను అందజేసిన పార్వతీపురం మన్యం జిల్లా భారతీ య జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావుకు విద్యా ర్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల సిబ్బంది పాల్గొ న్నారు.

## రైతు బాగుంటేనే అందరం బాగుంటాం

### అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ
### పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం, ఆగస్టు 13, మేజర్ న్యూస్ :** రైతు బాగుంటేనే అందరం బాగుంటామని, అటువంటి రైతులను ఆదుకోవడం కోసం కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఇటీవల రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు జమ అయిన సందర్భంగా పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామం నుంచి పార్వతీపురం మార్కెట్ యార్డ్ వరకు ఆనందోత్సవ ర్యాలీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా నర్సిపురం గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సెంట్లు ఉన్న ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయడం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు 20,000 అందించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ప్రతి రైతు ఖాతాలో 7000 రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. కౌలు రైతులకు సైతం ఈ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింప చేస్తుందని, త్వరలోనే కౌలు రైతులకు కేవైసీ పూర్తి చేసి ప్రతి ఒక్కరికి 20వేల రూపాయలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతు బాగుంటేనే గ్రామం, రాష్ట్రం, దేశం బాగుంటుందని అన్నారు. అన్నం పెట్టిన రైతు బాగుండాలని మనమంతా కోరుకుందాం అన్నారు. రైతు కష్టాలు తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతు కష్టాలు తీర్చడం జరుగుతుందన్నారు. ఈరోజు జరిగిన ఈ ఆనందోత్సవ ర్యాలీలో 130 ట్రాక్టర్లతో రైతులు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్వతీపురం సీతానగరం, బలిజిపేట కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్స్‌పై అవగహన ర్యాలీ



**పాలకొండ, ఆగస్టు 13,మేజర్ న్యూస్:** యాంటీ డ్రగ్స్ పై పోలీసు ల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ పాలకొండ ఆర్టిసి కాంప్లెక్స్ వద్ద మానవహారం నిర్వహించారు.. యువత మత్తు పదార్థాలకు గంజాయి గుట్కా సిగరెట్ వంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఇప్పటినుండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం చంద్రమౌళి, ఎస్ఐ ప్రయాగమూర్తి విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి

### ఎస్ఐ పట్నాన రమేష్ నాయుడు



**గరుగుబిల్లి, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పట్నాన రమేష్ నాయుడు అన్నారు.మండల పరిధి లోని ఉల్లిభద్ర గ్రామ సమీపంలోని డాక్టర్ వై యస్ ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయంలో బుధవారం ర్యాగింగ్, మరియు మాదక ద్రవ్యాల కలిగే దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు వల్ల కలిగే అనర్థాలు, మహిళల రక్షణ కొరకు తీసుకునే చర్యలుపై అవగా హన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ రమేష్ నాయు డు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడు తూ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్ప డితే తీవ్ర పరిణామాలు ఎదుర్కో వాల్సి వస్తుందని తెలిపారు.ఎవరు ర్యాగింగ్ కు పాల్పడవద్దని, తమ సమయాన్ని చదువు కోసం కేటాయిం చాలని కోరారు.విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. అదే విధంగా మాదకద్రవ్యాల దుష్ప్ర భావాలు, సైబర్ నేరాలు వల్ల కలిగే అనర్థాలు, మహిళల రక్షణ కోసం తీసుకునే చర్యలు గురించి ఈసంద ర్భంగా విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం అధి కారులు పాల్గొన్నారు.

## మూతపడిన ఎయిడెడ్ పాఠశాలలను పునః ప్రారంభించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం లో గతంలో మూతపడిన దుమ్మంగి, బొద్దిడి, పి.ఆమిటి ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలుగా ప్రారంభించామని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయా గ్రామాలలో ఉన్న విద్యార్థులు చదువు కోసం కష్టపడాల్సిన పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో ఈ పాఠశాలలను తిరిగి ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, గత ప్రభుత్వం పట్టించుకోని మూత పడినటువంటి పాఠశాలలను తమ కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో ఉన్న పాఠశాలలను వినియోగించుకునేలా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయా పాఠశాలలను తల్లిదండ్రులు విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి బి.చంద్రశేఖర్, ట్రై కార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య, ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, జనసేన ఇంచార్జ్ కద్రక మల్లేష్, బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, నిమ్మక భాస్కర్ రావు, బిజెపి మండల కన్వీనర్ కద్రక అప్పలస్వామి, టిడిపి నాయకులు పాడి సుధా, మండంగి భూషణ్,బిడ్డిక పద్మావతి, సర్పంచులు పాలక క్రాంతి కుమార్,టి.దమయంతి, హైమావతి, క్లస్టర్ యూనిట్ ఇంచార్జ కద్రక వెంకట్రావు, యూనిట్ ఇన్చార్జ్ కొండలరావు, బుజేశ్వరరావు, సుధా, మనోహర్, భాస్కరరావు, రామారావు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలానుగుణ రుగ్మతలకు ఆయుర్వేదంతో మేలు



**గుమ్మలక్ష్మీపురం/జియ్యమ్మవలస, ఆగస్టు13, మేజర్ న్యూస్:** సీజనల్ మరియు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేదంతో ఉపశమనం ఉంటుందని ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి అన్నారు. ఈ మేరకు జియ్యమ్మవలసలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. పలు ఆరోగ్య సమస్యలతో ఉన్న వారికి డాక్టర్ హేమాక్షి తనిఖీలు చేపట్టి ఆయుర్వేద మందులను అందజేశారు. ముఖ్యంగా వాత నొప్పులు,కీళ్ళవాత, ఆమ్లపిత్త, మూల వ్యాధి, చర్మ వ్యాధుల సమస్యలతో ఉన్నవారు శిబిరాన్ని వినియోగించున్నారు.వీళ్లకు అవసరమైన ఆయుర్వేద మందులు లవణ భాస్కర్ చూర్ణ,దాడి మాస్టర్ కి చూర్ణ, కర్పూరాదితైలు, సాచారాది తైలం, అభయారిష్ట , అమృత అరిష్ట అందజేసి వినియోగించు విధానాన్ని వివరించారు. మన పరిసరాల్లో ఉండే ఆయుర్వేద ఔషధ మొక్కల ప్రాముఖత పై అవగాహన కల్పించారు.వర్షాకాలంలో ప్రబలే వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,కాచి చల్లార్చిన నీరు త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద సిబ్బంది శ్రీనివాసరావు, విజయ, పైడితల్లి, పద్మ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేటలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**సీతంపేట, ఆగష్టు 13, మేజర్ న్యూస్:** సీతంపేట మండలంలో ఎంపీడీవో కే సత్యం గారి ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశానుసారం దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం సీతంపేట దగ్గర నుండి పార్కు వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . సదర కార్యక్రమంలో సీతంపేట మండలంలో గల అందరు పంచాయతీ కార్యదర్శులు గ్రామ సచివాలయాలు సిబ్బంది పాల్గొని దేశభక్తి నినాదాలతో గ్రామ ప్రజలలో దేశభక్తి భావం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా సీతంపేట పార్క్ ఎదురుగా మానవహారం ఏర్పాటు నినాదాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ ఎంపీడీవో గారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్నిఇల్లుపై కూడా జాతీయ జెండా ఎగరాలని అందరూ దేశభక్తిని కలిగి ఉండాలని చెప్పడం జరిగింది

## జాతీయ జెండా విశిష్టత తెలియజేయాలి



**భోగాపురం, ఆగష్టు 13, మేజర్ న్యూస్:** జాతీయ జెండా విశిష్టత ప్రతి ఒక్కరికి తెలియజేయాలని విజిలెన్స్ ఏపిడి పద్మజ అన్నారు. బుధవారం భోగాపురం ఉపాధి హామీ సిబ్బందితో కలిసి ఏపీఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రావడానికి ఎందరో మహానుభావులు కృషి ఉందని వారిని స్మరించుకోవడం మన అదృష్టమన్నారు. అనంతరం కార్యాలయావరణలో సిబ్బందితో కలిసి జెండా ఆవశ్యకత తెలియజేశారు.

### సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది

# అప్రమత్తంగా ఉండాలి

### మన్యం జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ భాస్కరరావు



**గరుగుబిల్లి ,ఆగస్టు 13, మేజర్ న్యూస్:** ప్రస్తుత సీజన్ లో గ్రామ పంచాయతీల్లో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్న నేపథ్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సామల భాస్కరరావు అన్నా రు.మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యానికి కేంద్రం పనితీరును బుధ వారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు పరిశీలించిన అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ కు సూచించారు.అనంతరం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల స్థాయిలో ఉండే వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా ప్రజలకు ఎప్పటి కప్పుడు తగు సూచనలు సలహాల ను అందజేయాల్సి ఉందని పేర్కొ న్నారు. అదేవిధంగా కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలన్నారు.గ్రామ పంచాయతీల పరిధిలోని రక్షిత మంచినీటి పథకాలు, మంచినీటి బోరుబావుల సమీపంలో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా దోమలను నివారించేందుకు గ్రామ పంచాయతీ అధికారులు అవసర మైన చర్యలు చేపట్టాల్సి ఉందన్నా రు.ఈపరిశీలనలో పార్వతీపురం మన్యం జిల్లా ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహన రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్, వైద్య సిబ్బంది ఎన్ జగదీశ్వరి, చింతాడ ఉదయకుమారి, తదితరులు ఉన్నారు.

### పలు పత్ర ద్రావణంతో

# అధిక పంట దిగుబడి



**బాడంగి, ఆగష్టు 13, మేజర్ న్యూస్:** మండలంలోని ముగడ యూనిట్లోని ముగడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు బుధవారం రైతుల సమక్షంలో పలు పత్ర ద్రావణం తయారీ చేసి రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పలు పత్ర ద్రావణంతో తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడిని సాధించవచ్చునని ఆయన అన్నారు ఈ ద్రావణం ప్రతి పంటకు పిచికారి చేయదగినదిగా ఉండి, పంటలకు అవసరమైన పోషకాలు అందించడంలో, పోగు పురుగులు మరియు వివిధ రకాల తెగుళ్లనునియంత్రించడంలో సహాయపడుతుందన్నారుపలు పత్ర ద్రావణం ద్వారా ఆకుల ద్వారా పంటలకు నేరుగా పోషకాలు చేరి పంటల వృద్ధి వేగవంతమవుతుంది. రైతులకు దీని తయారీ విధానం, వాడక విధానం, జాగ్రత్తలు వంటి అంశాలను ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు వి.ఏ. ఎల్ రాము, ఐసీఆర్పీలు ఎం. గౌరమ్మ, ఎం. పూర్ణమ్మ, అలాగే రైతు నాయకులు ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేసిన పిఏసిఎస్ చైర్మన్, ఏఎంసి డైరెక్టర్లు



**పార్వతీపురం, ఆగష్టు 13, మేజర్ న్యూస్ :** నర్సిపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం అధ్యక్షులు నియమితులైన జనసేన పార్టీ నాయకులు ఆగూరుమణి, ఏఎంసి డైరెక్టర్లుచిట్లు హిమబిందు, పెదిరెడ్ల హిమబిందు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం ఉదయం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పూలమాలతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. పిఏసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు గా ఎంపికైన వీర మహిళలుకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు మంచి సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్స్‌పై అవగహన ర్యాలీ



**సీతానగరం, ఆగస్టు 13,మేజర్ న్యూస్:** యాంటీ డ్రగ్స్ పై ఎస్సై ఎం రాజేష్ ఆధ్వరంలో స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు లెక్చరర్స్ తో కలిసి అవగాహన ర్యాలీ. మానవహారం నిర్వహించారు . ఈ మేరకు ఆయన మాట్లాడుతూ యువత ఏ దేశానికైనా ప్రధాన శక్తి దేశ అభివృద్ధిలో యువత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది మారకద్రవ్యాలను రహిత భారత దేశ ప్రచారంలో పెద్ద సంఖ్యలో యువత చేరడం చాలా ముఖ్యం. యువత మత్తు పదార్థాలకు గంజాయి గుట్కా సిగరెట్ వంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఇప్పటినుండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం నా దేశాన్ని మాటలు ద్రవ్యాల రహితంగా మార్చడానికి నా శక్తి మేరకు నేను కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు..

## వాడాడ గ్రామంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం



**బాడంగి, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** బొబ్బిలి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. మధుసూదన్‌రావు బుధవారం బాడంగి మండలంలోని వాడాడ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జి సూర్య ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన "పొలం పిలుస్తుంది" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు రైతులకు ఖరీఫ్ వరి సాగు యాజమాన్యంపై సవివరంగా సూచనలు అందించారు.యూరియా, డి.ఏ.పీ. వంటి సంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా మరియు నానో డి.ఏ.పీ. వాడకం, వాటి ప్రయోజనాలపై వివరించి, ఈ ఆధునిక సాంకేతిక ఎరువులను విస్తృతంగా వినియోగించాలనిరైతులను ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో ఆయన తో పాటు వ్యవసాయాధికారి సూరప్రకాష్, వ్యవసాయ సహాయకుడు విజయ్‌కుమార్, సర్పంచ్ ప్రతినిధి పూడి సూర్యనారాయణ, గ్రామ పెద్దలు అర్నేపల్లి అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎంజిఓల ఆత్మీయ కలయిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**లక్కవరపుకోట, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండలంలో ఉద్యోగులతో కొత్తవలస తాలూకా ఏపీఎం జి ఓ ల నాయకత్వం ఆత్మీయ కలయిక బుధవారం ఎల్ కోట మండల కేంద్రం లో జరిగినది. ఈ కార్యక్రమం లో తాలూకా యూనిట్ అధ్యక్షులు జెవి ప్రసాద రావు, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, ఎస్ కోట తాలూకా అధ్యక్షులు నారాయణరావు, ట్రెజరీ సంఘం నాయకులు కుమార్ , కళావతి, భాగ్యవతి, సూర్యారావు, గణేశ్వర రావు,రమేష్ గారు, సునీల్ గారు, కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎల్ కోట. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఎం ఆర్ ఓ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, సచివాలయం ఉద్యోగులను కలవటం నాయకులు కలిశారు అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ, రాష్ట్రం లో ఉన్న సుమారు 12 లక్ష మందికి ప్రతినిధ్యం వహిస్తున్న ఏపీ ఎన్జీవో సంఘం, రాష్ట్రంలో ఏ పిజేఏసీ లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనదారుల కు హక్కుల కోసం పనిచేస్తుందని. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం ఆరుమాసాలు దాటినదిఅని. ఈ ప్రభుత్వం పై ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.అని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఆలోచించి, ఉద్యోగులకు కొత్త పిఆర్సి కమీషన్ వేయాలని అంత ఇంట్రెమ్ రిలీఫ్ (%×=%) ప్రకటించటం, బకాయిపడ్డ 3 డిఏ లు చెల్లించటం.జి పి ఎఫ్ ఏ పి జి ఎల్ ఐ , సరండర్ సెలవు నగదు చెల్లించాలని, సచివాలయం ఉద్యోగులకు ఉన్న సమస్యలు పరష్కరించి, నోషనల్ ఇంక్రిమెంట్, ప్రమోషన్ ఛానల్ ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సి పి ఎస్ రద్దుచేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయటం పై ప్రభుత్వం దృష్టి పెట్టాలిఅని. ప్రజలకు ఇచ్చిన హామీ ఒక్కొక్కటి అమలు చేస్తున్న ప్రభుత్వం, ఉద్యోగుల హామీలు కూడా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో ఉద్యోగులు ఐక్యతతో హక్కుల సాధన కోసం సిద్ధపడాలని పిలుపు నిచ్చారు కొత్త గా వచ్చిన రాష్ట్ర నాయకత్వం %రూ%.విద్యసాగర్, దేగల వెంకట రమణ నాయకత్వంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశా భావం వ్యక్తం చేశారు.

## నాటు తుపాకులు కలిగి ఉండడం చట్ట రీత్యా నేరం: బొబ్బిలి డీఎస్పీ భావ్యా రెడ్డి



**బొబ్బిలి, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** అనుమతులు లేకుండా నాటు తుపాకులు కలిగి ఉండడం చట్ట రీత్యా నేరమని బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విజయనగరం జిల్లా గౌరవ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు బొబ్బిలి మండలంలోని మోసూరు వలస, చెలివలస, కోయకొండవలస గ్రామాలలో ఉదయం 6 గంటల నుండి 9 గంటల మధ్య లైసెన్సులేని నాటు తుపాకులు వెతికి పట్టుకోవడానికి గాను "కార్డెన్ సెర్చ్"ను నిర్వహించారు.ఈ మేరకు బొబ్బిలి డిఎస్పీ శ్రీమతి. భవ్య రెడ్డి అధ్యక్షతన, బొబ్బిలి పోలీస్ స్టేషన్, ఎస్హెచ్ఓ గారైన కే. సతీష్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారు పోలీస్ సిబ్బందితో నిర్వహించడం జరిగినది. దీనిలో భాగంగా మోసురువలస గ్రామంలో అక్రమంగా 25 మద్యం సీసాలతో వావిలపల్లి రామారావు పట్టు పడడం జరిగింది. అనంతరం సదరు గ్రామాల ప్రజలకు అక్రమంగా నాటు తుపాకులు, గంజా మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలుకు పాల్పడిన యెడల వాటి వల్ల వచ్చే ప్రతికూల పరిస్థితుల గురించి, చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో బొబ్బిలి పోలీస్ స్టేషన్ ఎస్ఐ, ఆర్. రమేష్, రాంబద్రపురం ఎస్ఐ, వి. ప్రసాద్, బాడంగి ఎస్ఐ, లోకేశ్వరరావు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టాటా ఏసీ వ్యాను ఢీకొన్న సంఘటనలో వ్యక్తికి గాయాలు



**గరుగుబిల్లి, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎర్రన్న గుడి జంక్షన్ వద్ద బుధవారం టాటా ఏసీ వాహనం ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తికి గాయాలయ్యాయని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పట్నాన రమేష్ నాయుడు తెలి పారు.మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన తెర్లి అప్పల నాయుడు బుధవారం తన మోటార్ సైకిల్ పై పార్వతీపురం వెళుతుండగా వీరఘట్టం వైపు నుండి పార్వతిపురం వైపు వెళుతున్న టాటా ఏసీ వాహ నం ఎర్రన్న గుడి జంక్షన్ వద్ద ఢీకొట్ట డంతో తీవ్ర గాయాలయ్యాయన్నా రు.టాటా ఏసీ వాహనం డ్రైవర్ అతి వేగము మరియు నిర్లక్ష్యం కారణంగా మోటార్ సైకిల్ ను ఢీకొట్టడంతో అప్పలనాయుడుకు గాయాలయ్యా యన్నారు.తీవ్ర గాయాలకు గురైన అప్పలనాయుడును 108 వాహనం లో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించడం జరిగిం దన్నారు.ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమేష్ నాయుడు తెలిపారు.

## ఎస్ఎంఎస్ కార్మికుడు మృతి



**పూసపాటిరేగ, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** మండలంలోని వెంపడం గ్రామానికి చెందిన పిన్నింటి శ్రీనివాసరావు ఎస్ఎంఎస్ పరిశ్రమలో వి ధులను నిర్వహిస్తూ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. కుటుంబీకులు అందించిన వివరాల ప్రకారం కందివలస సమీపంలో ఉన్న ఎస్ఎంఎస్ పరిశ్రమలో గత ఏడాది కాలంగా పరిశ్రమ కార్మికుడిగా పనిచేస్తూ సోమవారం ఏ షిఫ్ట్ విధులకు వెళుతూ పరిశ్రమలో విధులను నిర్వర్తించే సమయంలో అపస్మారుగా స్థితికి వెళ్లి అనారోగ్యంకు గురికావడంతో విజయనగరం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తరువాత విశాఖపట్నంలోని మెడి కవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పరిశ్రమలో విధులను నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావు ను సకాలంలో పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోకపోవడం వలనే నిర్లక్ష్యానికి భలే నిండు ప్రాణాన్ని పోగొట్టుకున్నామంటూ కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాసరావు తల్లి కూడా ఇతని జీవనాధారంగానే బతుకు వెళ్ళదీస్తుంది. పరిశ్రమ సకాలంలో పట్టించుకోని ఉండు ఉంటే శ్రీనివాసరావు ప్రాణాలు పోయేవి కావంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమ యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి మృతి చెందిన శ్రీనివాసరావు కుటుంబానికి న్యాయం చేయాలంటూ గ్రామస్తులు, కుటుంబీకులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే బేబీ నాయన ఆర్థిక సాయం



**బాడంగి, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** బాడంగి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న యువకుడు కండి రామారావుకు (తండ్రి: గౌరయ్య) పక్షవాతం వల్ల కాలు, చెయ్యి పనిచేయని పరిస్థితి ఏర్పడిన సంగతి తెలిసిన వెంటనే, పేద-బడుగు-బలహీన వర్గాల ఆశాజ్యోతి, మనసున్న నాయకుడు, బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవ శ్రీ ఆర్.వి.వి.ఎస్.కే. రంగారావు ( బేబీ నాయన) స్పందించారు.తక్షణమే బాధితుడు తండ్రి ని బొబ్బిలి కోటకు పిలిపించి, గ్రామ పంచాయతీ సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ సభ్యులు దేవరపల్లి శ్రీనివాస్, కండి చంద్రయ్య, లంకరాంబాబు, కండి అశోక్, కండి శివల సమక్షంలో గ్రామస్తుల చేతుల మీదుగా బుధవారం బాధిత కుటుంబానికి రూ.10,000/- ఆర్థిక సాయం అందజేశారు.అంతేకాక, కండి రామారావు యొక్క వైద్య ఖర్చులన్నీ త్వరలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి పది వేలు జరిమానా



**బాడంగి, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** బాడంగి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జె. తారకేశ్వరరావు తన సిబ్బందితో కలిసి బుధవారం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా, మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి శ్రీ బొబ్బిలి పిజెసిజె కోర్టు, ఇన్ఛార్జ్ 2వ తరగతి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. కోర్టు ఆయనకు రూ. 10,000 జరిమానా విధించిందని ఎస్సై విలేకరులకు తెలిపారు. అదే విధంగా, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన ఇద్దరిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు. కోర్టు ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున జరిమానా విధించిందని అన్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ జె. తారకేశ్వరరావు మాట్లాడుతూ,"మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించము. చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.

## అవయవదానంపై అవగాహనను పెంపొందిద్దాం




**బొబ్బిలి, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** అవయవ దానంపై విస్తృతమైన అవగాహన, ప్రోత్సహకాన్ని ప్రముపొందించాల్సిన అవసరం ఉందని కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జె సి రాజు అన్నారు. ప్రపంచ అవయవదానం సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం కారుణ్య ఫౌండేషన్ కార్యాలయంలో గోడ పత్రికల ప్రదర్శన అవగాహన కార్యక్రమాన్ని కారుణ్య సంస్థ కార్యదర్శి సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ నిర్వహించారు. ఈసందర్భంగా అవయవదానం చేద్దాం అంటూ గోడపత్రికలను ప్రదర్శించారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ సేవల అన్నిటిలోకి అవయవదానం గొప్పదని ఒక వ్యక్తి మరణానంతరం చేసే అవయవదానం 8 మందికి పునర్జన్మ ప్రసాదిస్తున్నదని అన్నారు .చనిపోయిన తరువాత మట్టిలో కలిసి పోయేకంటే అవయవదానం చేస్తే ,అవయవాలుదానం చేసిన వ్యక్తి అమరజీవి అవుతారని వాటిని పొందుకున్న వారి కుటుంబంలో సంతోషాన్ని నింపుతారని అన్నారు. అవయవ దానానికి ముందుకు రావాలని అందుకు కుటుంబసభ్యుల విశాల దృక్పథం కూడా అవసరమని అన్నారు. రోటరీ, కారుణ్య సంస్థల ఆధ్వర్యంలో అవయవదానం పై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కార్యదర్శి సత్యం నాయుడు, కారుణ్య సభ్యులు రామ కృష్ణ, పి వి ఏ మెర్సీ బాయ్, చందు, లక్ష్మీ చిన్నారావు, అశోక్, ఆర్ ఎస్ రాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలతో సమానంగా సిహెచ్ డబ్ల్యులకు జీతాలు పెంచి సౌకర్యాలు కల్పించాలి

**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** ఆశా వర్కర్ల మాదిరిగానే గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌లకు కూడా ఆశాలతో సమానంగా జీతాలు ఇవ్వాలని ఇతర సౌకర్యాలు కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. ఈ మేరకు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ... గిరిజన ప్రాంతంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు అనేక అవస్థలు పడుతూ వైద్య సేవలు చేస్తున్నారని అన్నారు. వీరు చాలి చాలని జీతాలతో నిరంతరం గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు చేస్తున్నారని అన్నారు. వీరి సేవలకు సరైన గుర్తింపు కూడా లేదని అన్నారు. ఈ మేరకు వీరికి ప్రభుత్వం తగిన మేరకు సేవలు గుర్తించి జీతాలను పెంచాలని అన్నారు.

## టిడిపి గ్రూపు రాజకీయాలుకు బలైన 'బాలి' 'బాలి'ని నడి సముద్రంలో వదిలేసిన టిడిపి.!

### రెంటికి చెడ్డ రేవడిలా 'బాలి' రాజకీయ భవితవ్యం.! టీడీపీలో 'బాలి' చేరిక ఇక అనుమానమే.!



**మెరకముడిదాం, ఆగస్టు 12, మేజర్ న్యూస్ :** ఒకప్పుడు వైస్సార్ పార్టీలో దుందుడుకు రాజకీయాలు నడిపిన బాలి.బంగారి నాయుడు రాజకీయ భవిష్యత్ ఇప్పుడు అఘమ్య గోచరం. అత్యాశకు పోయి ఎరుగక పోయి ఇరుక్కు పోయాడు. ఉన్నదీ పోయే! డాష్, డాష్ పోయే అన్నట్లు ఇప్పుడు టిడిపి లో ఉన్న వర్గాల మధ్య నలిగిపోతున్నాడు. బుదరాయవలస ఎంపీటీసీ గా, సర్పంచ్ గా పని చేసిన బాలి చేరికతో బలం పెంచుకోవాలని టిడిపి ఉచ్చులోకి లాగింది. టిడిపి ఒక వర్గం వేసిన ఉచ్చులో పడి అటూ, ఇటు కాకుండా పోయాడు. రాజకీయ దురంధరుడైన బాలి. బంగారి నాయుడు ఏ పార్టీలో ఉన్నా తనదే పై చేయిగా ఉండాలనే నైజం కలవాడు. వైస్సార్ పార్టీ తో విభేదాలు కారణంగా వైస్సార్ ను వదిలి టిడిపి లో చేరేందుకు నాలుగు నెలలు గా చేయని ప్రయత్నం లేదు. తిరగని రోజూ లేదు. మండల టిడిపి పార్టీలో మూడు గ్రూపులు ఉన్నాయని తెలిసి కూడా టీడీపీ లోకి బాలి రా వాలనుకోవడం అతని అవివేకమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజకీయంలో సుదీర్ఘ కాలం వివిధ పదవులు అలంకరించిన బంగారి నాయుడు తెలుగు దేశం నాయకులు కొట్టిన దెబ్బకు ఇప్పుడు రెంటికి చెడ్డ రేవడిలా తయారయ్యారని గుస గుసలు వినిపిస్తున్నాయి. పార్టీ మారేందుకు ఉన్న పార్టీని వదిలి, టిడిపి లోకి వెళ్లేందుకు నాలుగు నెలలు కింద నుండి భగీరథ ప్రయత్నం చేస్తున్న బంగారి నాయుడు కు ఆఖరికి భంగపాటే మిగిలింది. ఇక్కడ మండల నాయకులు గ్రూపు రాజకీయాలు కట్టి ఒకరికి ఒకరు నప్పక అదిగో పులి, ఇదిగో తోక అంటూ , బాలి ని టిడిపిలో కలుపు కోకుండా, నాలుగు నెలలు గడిపేశారు. నాలుగు ముహూర్తాలు దాటేశారు. దీనికి కారణం మండల టీడీపీలో గ్రూపు రాజకీయాలే అన్నది బహిరంగ రహస్యమే. ఇప్పటికే గ్రూపు రాజకీయాలు తో కకా వికలమైన టిడిపి మండల నాయకుల్లో ఒక వర్గం బాలి ని తీవ్రంగా వ్యతిరేకించగా, ఒక వర్గం టీడీపీలో కలిపేందుకు విశ్వ ప్రయత్నం చేస్తోంది. బాలి ని అటు వైస్సార్ పార్టీకి చెందకుండా,ఇటు టీడీపీలో కలవనీయకుండా బాలి రాజకీయ భవితవ్యం పై టీడీపీ నీళ్ళు చల్లుతోంది. ఒక వర్గం బాలి ని కలుపు కోడానికి ఒక అడుగు ముందుకు వేస్తే, వ్యతిరేక వర్గం కాలు పట్టుకొని ఏడడుగులు వెనక్కి లాగేస్తుంది. ఈ పరిణామాలన్నిటినీ గమనిస్తున్న బాలి అటూ, ఇటూ కాకుండా పోయానని నైరాశ్యం లోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. బాలికి టీడీపీ మండల నాయకులు హ్యాండ్ ఇవ్వడంతో బాలి టిడిపి లో కలవడానికి పునరాలోచనలో పడినట్లు సమాచారం. ఇదిలా ఉండగా టీడీపీలో మూడో వర్గం నాయకుడు ఒకరు తండ్రి పేరు చెప్పుకొని, ఒక ఉన్నతమైన పదవిని పొందాడు. ఆయన ఒక గ్రూప్ ను తయారు చేసుకుని మూడో గ్రూపు కు నేను రెడీ అన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీలో ఈ మూడు గ్రూపు లను చూస్తుంటే, గతంలో వైస్సార్ పార్టీ కి కి జరిగిన నష్టం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీలో రిపీట్ కాక తప్పదని తెలుస్తోంది . ఉన్నత పదవి పొందిన ఆ మూడో వర్గ నాయకుడు వింత ధోరణి అవలంబించి ఏది చెయ్యాలో, ఏది చేయకూడదో విచక్షణ కోల్పోయి పార్టీలో కొత్త సమస్యలు కు ఆ మూడో నాయకుడు ఆజ్యం పోస్తున్నాడని విమర్శలు వస్తున్నాయి. పార్టీలో కొన్ని పరిధులు దాటి కొందరికి ఇబ్బందికర పరిస్థితి లు కల్పిస్తున్నాడని విమర్శలు వస్తున్నాయి. ఆ మూడో వర్గ నాయుకుడు," నా కెవ్వరు సరి లేరు అంటూ", ఫోటోలు, పబ్లిసిటీ పిచ్చితో పార్టీలో కొందరికి ఇబ్బంది పెట్టే పనులకు ఊతమిస్తుండడంతో ఆ నాయకుడు తీరుపై కొందరు గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈయన చేష్టలు వల్ల పార్టీ పుట్ట మునిగే అవకాశం లేక పోలేదని పార్టీలో బహిరంగ విమర్శలు వస్తున్నాయి. పార్టీ గెలిచి పట్టు మని సంవత్సరం కాకముందే ఇన్ని ట్విస్టులు టిడిపిలో జరుగుతుంటే స్థానిక ఎన్నికల నాటికి ఇంకెన్ని ట్విస్టులు జరుగుతాయో వేచి చూడాలి. చెరపుకురా! చెడేవు అన్న పెద్దలు సామెత అచ్చం టిడిపి కి అన్వయించ వచ్చును. ఇతర పార్టీలు వారిని లాగడానికి ప్రయత్నం మాని టిడిపి నాయకులు సొంత పార్టీలో నుంచి కేడరు జారిపోకుండా చూసుకోవాలని రాజకీయ విశ్లేషకులు సలహా ఇస్తున్నారు. ఈ వార్తా కథనం పూర్తి ఆధారాలతో పాఠకులకు అందించడమైనది.


## సమస్యలు పరిష్కారం కాని సమావేశాలెందుకు?

### మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజం




**నెల్లిమర్ల, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** సమస్యలు పరిష్కారం కాని సమావేశాలెందుకని సభ్యులు ధ్వజమెత్తారు. నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు హాజరయ్యారు. సమావేశంలో పలువురు సభ్యులు సమస్యలు ఏకరువు పెట్టారు. గత సర్వసభ్య సమావేశాలలో లేవనెత్తిన సమస్యలను పరిష్కరించలేదని, సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకని సభ్యులు ప్రశ్నించారు. వ్యవసాయ శాఖపై చర్చ జరుగుతున్న సందర్భంలో గత ఏడాది అన్నదాత సుఖీభవ పైకం రైతులకు అందలేదన్నారు. అలాగే పిఎం కిసాన్ పథకానికి గత నాలుగేళ్లగా రిజిస్ట్రేషన్ నిలుపుదల చేశారని బొప్పడాం సర్పంచి అంబళ్ల కిరణ్, సీతారామునిపేట సర్పంచి రాంబార్కి రామారావు చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి ఏడాదికి రూ. 10 వేలు ఇవ్వాల్సి ఉన్నా రూ.5 వేలు ఇస్తున్నారని పారసాం సర్పంచి గొలజాన నారాయణరావు తెలిపారు. ఎంఇఓ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలో మెరుగైన విద్యనందిస్తున్నామని చెప్పారు. అర్హులందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేశామని చెప్పారు. బొప్పడాం పాఠశాలలో ఆధార్ నెంబర్ తప్పిదాల వల్ల ఇద్దరు విద్యార్థులకు సంబంధించిన పైకం వేరే విద్యార్థుల తల్లుల ఖాతాకి జమయ్యాయని సర్పంచి కిరణ్ చెప్పారు. వాటిని సరిచేస్తామని ఎంఇఓ చెప్పారు. గ్రామాలలో బోర్ల మరమ్మత్తులు క్రాస్ ప్రోగ్రామ్ లోనే చేస్తున్నారని, మిగతా సమయంలో మరమ్మత్తులకు మెటిరియల్ తీసుకెళ్లడానికి రవాణా ఖర్చులు ఎక్కువవుతున్నాయని టెక్కలి సర్పంచి సోమునాయుడు, పారసాం సర్పంచి గొలజాన నారాయణరావు చెప్పారు. తహశీల్దార్ కె శ్రీకాంత్ మాట్లాడుతూ రీసర్వేలో లోపాలను సరిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. రీసర్వేకు సంబంధించి పాసు పుస్తకాలు వచ్చాయని, ఇంకా కొంతమందికి రావాల్సి ఉందని, అవి వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామని చెప్పారు. అలాగే మధుపాడ, ఆల్తిపాలెం, కోరాడపేటలో రేషన్ స్టాకు పాయింట్ పెట్టడానికి ప్రపోజల్ పెట్టామని చెప్పారు. సాగుచేస్తున్న రైతుల పేరిట భూమి రాకపోతే రీసర్వే ఎందుకని సభ్యులు ప్రశ్నించారు. అలాగే వృద్ధులు, వికలాంగులకు మండలంలో ఏ గ్రామంలోనూ డీలర్లు రేషన్ డోర్ డెలివరీ చేయడం లేదని సభ్యులు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఎమ్మెల్సీ సురేష్ బాబు మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన సమస్యలను అధికారులు పరిష్కరించాలని సూచించారు. పాసు పుస్తకాల పంపిణీ పారదర్శకంగా ఉండాలని చెప్పారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలు ఇక్కడ పరిష్కారం కాకుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఎమ్మెల్యే చెప్పారు. సమావేశంలో ఎంపీడీఓ సుదర్శన్, మండల అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో సీట్లు భర్తీ కోసం దరకాస్తులు ఆహ్వానం



**తె ర్లాం ఆగస్ట్ 13( మేజర్ న్యూస్)** మండల పరిధిలోని ఐదు కిలోమీటర్లు దూరంలో పు గల ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఉచిత సీట్లు భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యా శాఖాధికారి జె.త్రినాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.అందుకోసం 25 శాతం సీట్లు కాళీల భర్తీ కోసం రాష్ట్ర సమగ్ర శిక్షా అమరావతి వారు నోటిఫికేషన్ విడుదల చేసినట్టు తెలిపారు. %= ం జు% 12(1) లో భాగంగా ఐదు కిలోమీటర్లు దూరంలో పూ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో మాత్రమే సీట్లు భర్తీకి చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

## సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి



**నెల్లిమర్ల, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** ఈనెల 23 నుంచి ఒంగోలులో నిర్వహించనున్న సిపిఐ రాష్ట్ర 28వ మహా సభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ కోరారు. మండలంలోని కొండగుంపాంలో మహా సభల గోడ పత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మహా సభలో ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై దేశ సమగ్రత కోసం విభజన హామీలు అమలు కోసం, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కోసం సమరశీల పోరాటాలకు సమాయత్తం అయ్యేందుకు మహాసభలు వేదిక కానున్నాయని చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలి గౌరి నాయుడు, పోలిపల్లి సూరి, తవిటి నాయుడు, ఎడ్ల పైడినాయుడు, నడిపేన రామ్మూర్తి, బెల్లాన ఆదినారాయణ పాల్గొన్నారు.

## రంగాపురం జమ్మదేవిపేటలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ



**లక్కవరపుకోట, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** మండలం లోని రంగా పురం జమ్మదేవి పేట గ్రామాలలో బుధవారం ఎల్ కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ కూటమి ప్రభుత్వం ఎన్ని కల సందర్భంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలకు చేసిన మోసాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తూవైసీపీ ప్రభుత్వం లో అప్పటి ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ పాలనలో ఏ విధంగా ప్రజలకు మంచి చేశారు బాబు పాలనలో ఏ విధంగా వంచన చేస్తున్నారో వివరించి చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు జడ్పిటిసి తూర్పాటి వరలక్ష్మి మేర వరహాల బాబు భోజంకి ఎర్రి నాయుడు అవాల సత్యనారాయణ వైస్ ఎంపీపీ ఆవాల శ్యామల మరియు జమ్మాదేవిపేట రంగాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కృష్ణాష్టమి సందర్భంగా వేషధారణ పోటీలు

**చీపురుపల్లి ఆగస్టు 13 మేజర్ న్యూస్:** శ్రీకృష్ణాష్టమి సందర్భంగా స్థానిక ప్రజాపిత బ్రహ్మకుమారిస్ కేంద్రంలో ఉత్తమ శ్రీకృష్ణ, ఉత్తమ రాధ వేషధారణ పోటీలు నిర్వహించనున్నట్లు సేవా కేంద్ర ఇంచార్జ్ బికే శాంతి తెలిపారు. జూనియర్స్ విభాగం 0 నుంచి 5 ఏళ్ళు, సీనియర్స్ విభాగం 6 నుంచి 10 ఏళ్ళు ఉండాలని, బ్రహ్మకుమారీస్ సేవాకేంద్రం, శివాలయంవీధిలో 16న పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన చిన్నారులకు బహుమతి ప్రధానం చేయబడునన్నారు. పోటీల్లో పాల్గొనే బాల బాలికలు నృత్యము, పాటలు పాడడం, ఉపన్యాసం లలో ఏదైనా ఒకటి ప్రదర్శించవచ్చని చెప్పారు. పోటీల్లో పాల్గొనాలనుకునే వారి పేర్లను ఈనెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా సెల్ నెంబర్ 83099 74599 సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలిపారు.

## అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ళ 500 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ



**శృంగవరపుకోట, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** అందరి కడుపు నింపే రైతన్నకు ఏ కష్టం రాకూడదని, శ్రమతో సేద్యం చేస్తూ రక్తంతో పంటలు పండిస్తున్న అన్నదాతకు అండగా నిలిచి, అతనికష్టంలో కొంతైనా పంచుకోవాలనే సదుద్దేశంతోనే ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నదాతా సుఖీభవ పథకం ప్రవేశపెట్టారని ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారిలి తెలిపారు. బుధవారం లక్కవరపుకోట మండలం గోల్డ్ స్టార్ జంక్షన్ నుంచి ఎస్.కోట పట్టణ కేంద్రంలో గల దేవి జంక్షన్ వరకు జరిగిన అన్నదాతా సుఖీభవ విజయోత్సవ వేడుకకు హాజరై 500కి పైగా ట్రాక్టర్లతో చేపట్టిన ర్యాలీలో స్వయంగా ట్రాక్టర్ నడిపి ఎమ్మెల్యే రైతుల్ని ఉత్సాహపరిచారు...అనంతరం అన్నదాతలతో కలిసి ప్రధాని మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు... వర్షాలు తక్కువగా ఉన్నప్పటికీ వీటిలో రిజర్వాయర్లు, 90% నీటితో నిండి కలకల్లాడుతున్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ధాన్యం సేకరణ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగింది అని. 48 గంటల్లోనే రైతులు ఖాతాల్లో పంట డబ్బులు జమయ్యాయి.అన్నారు. మామిడి మిర్చి పొగాకు రైతులు కష్టాలు ప్రభుత్వం అర్థం చేసుకొని, వారికి గిట్టుబాటు ధర దక్కేలా ప్రభుత్వం చూసింది.అని వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రూ.300 కోట్ల రూపాయల నష్టపరిహారం అందించింది.అని తెలిపారు పోలవరం ఇతర సాగునీటి ప్రాజెక్ట్స్ పనులు వేగంగా సాగుతైన్నాయి అన్నారు. కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదలచేసిన అన్నదాతా సుఖీభవ పథకం ఆర్థిక సాయం రైతుల్లో ఆనందాన్ని నింపింది.అని ఇలాగే.. పంటలకు గిట్టుబాటు ధర సహా అన్ని అంశాల్లో ఆరుగాలం శ్రమించే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటే, ఆ శ్రమజీవులు నేలలో బంగారం పండిస్తారు.రైతుల కష్టాలు టీడీపీ ప్రభుత్వం మాత్రమే అర్థం చూసుకుని వారికి అండగా నిలుస్తుంది అన్నారు అన్నదాత సుఖి భవ పీఎం కిసాన్ పథకం ద్వారా తొలి విడత పెట్టుబడి సాయం అందడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలు ఆనందంతో ఉన్నారు. అని అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికిఎమ్మెల్యే రైతులు తరుపున కృతజ్ఞతలు తెలపడం జరిగింది... గోల్డ్ స్టార్ జంక్షన్ నుంచి ఎస్ కోట దేవి గుడి జంక్షన్ వరకు రైతులు రైతులు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు సుమారు 500 ట్రాక్టర్లు, 150బైకులు, 50 కార్లతో ర్యాలీలో పాల్గొని కృతజ్ఞత చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాం ప్రసాద్, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు,గొరపల్లి రాము, గవర మరియు వెలమ కార్పొరేషన్ డైరెక్టర్లు మల్ల రామకృష్ణ, మాకిరెడ్డి శ్రీ లక్ష్మి,పీఏసీఎస్ చైర్మన్ కోళ్ల శ్రీను, డైరెక్టర్లు గొంప పోతునాయుడు,గంటుపల్లి దేముడు నాయుడు,ఇందుకూరి శ్రీనురాజు,కృష్ణ,మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌పై అవగాహన ర్యాలీ

**విశాఖపట్నం ఆగస్టు 13, మేజర్ న్యూస్:** ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలను తెలియజెప్పడానికి, ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కలిగించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బుధవారం ర్యాగింగ్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమాన్ని గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ర్యాగింగ్ నిరోదానికి నిర్ధేసించిన చట్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యా సంస్థలలో విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు, పోటీ వాతావరణం ఉండాలని ర్యాగింగ్ వంటి విష సంస్కృతికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి.రెడ్డి, గీతంలోని వివిధ విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు, విద్యార్థులు తరితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాగింగ్ వ్యతిరేక నినాదాలుతో ర్యాలీని నిర్వహించారు.

## పేడ-మూత్రం-ఇంగువ ద్రావణం తయారీపై రైతులకు అవగాహన



**బాడంగి, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** బాడంగి గ్రామానికి చెందిన రైతులు బొంగు గౌరీ, బొంగు రామారావు వరి పొలాల్లో పేడ-మూత్రం-ఇంగువ ద్రావణం తయారు చేసి పిచికారి చేయడం పై బుధవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. 5 కిలోల పేడ, 5 లీటర్ల ఆవు మూత్రం, 5 లీటర్ల నీటిలో 100 గ్రాముల ఇంగువ వేసి మూడు రోజుల పాటు కలుపుతూ ఉంచాలి. ఈ విధంగా పేడ-మూత్రం-ఇంగువ ద్రావణం సిద్ధమవుతుంది. అనంతరం దీన్ని 100 లీటర్ల నీటిలో కలిపి పంటలపై పిచికారి చేయాలి అని తెలిపారు దీని వలన చీడపీడలను అరికడుతుందివరి మొక్కలు నలుపు ఆకులతో ఆరోగ్యంగా పెరుగుతాయినీటి ఎద్దడిని తట్టుకునే శక్తి పెరుగుతుందిపంట పెరుగుదల మెరుగుపడుతుందిని అన్నారు అలాగే, వరి పొలంలో క్వాలిటీ ద్రవ జీవామృతం పిచికారి కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఐ సి ఆర్ పి టి.రామలక్ష్మి, ట్రైనర్ ఎఫ్ ఎస్, బి. గౌరీతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## బొబ్బిలి ఘనంగా బిజెపి ఘర్ ఘర్ తిరంగా

### బిజెపి నాయకులు మరిశర్ల



**బొబ్బిలి, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** బొబ్బిలి బిజెపి మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మరిశర్ల రామారావు ఆధ్వర్యంలో బుధవారం ఘర్ ఘర్ తిరంగా' కార్యక్రమం కన్నులు పండుగుగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.బిజెపి విజయనగరం జిల్లా ఉపాధ్యక్షులు లింగాల సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరిశర్ల రామారావు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమర యోధుల ప్రాణత్యాగాల ఫలితమే ఆగస్టు 15 జరగబోవు స్వాతంత్ర దినోత్సవ సంబరమని దాని జ్ఞాపకంగా ఘర్ ఘర్ తిరంగా యాత్ర జరిగింది. ఈ దేశ ప్రజలను ఉత్తేజ పరచడమే మా ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవాసిరెడ్డి తాతాజీ( పినిపెంకి),పెంట స్వామి నాయుడు ( బిజెపి కార్యకర్త మరియు జిల్లా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాజీ సంఘచాలక్), చెలికాని కేశవ(ఉమ్మడి విజయనగరం జిల్లా హిందూ చైతన్య వేదిక అధ్యక్షులు),నీలిమ చౌదరి జాగాన(బొబ్బిలి నగరం బిజెపి అధ్యక్షురాలు), శ్రీనివాస్(బాడంగి మండలం బిజెపి అధ్యక్షులు),రెడ్డి కృష్ణ కుమారి : మల్లంపేట ( బొబ్బిలి %ూవీజ% డైరెక్టర్ ), బంకురు గౌరీశ్వరి ( బొబ్బిలి ఆంజనేయ స్వామి దేవాలయం మెంబర్ ),శంబంగి సింహాచలం(లెక్చరర్), చుక్క తిరుపతి : కృష్ణాపురం,పూసర్ల నరసింగ రావు- పినపెంకి మరియు బొబ్బిలి నియోజకవర్గం ప్రజలు.. దేశభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అక్టోబరు 7న పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం

### వివరాలు ప్రకటించిన ఆలయ అధికారులు



**విజయనగరం, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం ఖరారయ్యింది. అక్టోబరు 6న అమ్మవారి తొలేళ్ల ఉత్సవం, 7న సిరిమానోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శిరీష, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు ప్రకటించారు. అమ్మవారి దేవస్థానం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఉత్సవ వివరాలను వెల్లడించారు. పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు సెప్టెంబరు 12న పందిరాటతో శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఆరోజున చదురగుడి వద్ద ఉదయం 9.30 గంటలకు, వనం గుడివద్ద 11 గంటలకు పందిరి రాట వేస్తామని చెప్పారు. అదేరోజున మ్మవారి మండల దీక్ష ఉదయం 8 గంటలకు చదురగుడి వద్ద ప్రారంభిస్తామన్నారు. అక్టోబరు 2న అర్ధమండల దీక్ష ప్రారంభమవుతుందన్నారు. 6వ తేదీ సోమవారం తొలేళ్ల ఉత్సవం, 7వ తేదీ మంగళవారం సిరిమానోత్సవం జరుగుతుందని తెలిపారు. పెద్ద చెరువులో 14న తెప్పోత్సవాన్ని, 19వ తేదీ ఆదివారం కలశజ్యోతి ఊరేగింపు వనం గుడివద్ద సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. 21వ తేదీన ఉయ్యాల కంబాల ఉత్సవాన్ని నిర్వహిస్తామని, 22న చండీహెూమం, పూర్ణాహుతితో పైడిమాంబ ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. అదేరోజు అమ్మవారి దీక్షదారులు దీక్ష విరమణ చేస్తారని చెప్పారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈఓ శిరీష, పూజారి వెంకటరావు కోరారు. ఆలయ సూపరింటిండెంట్ వైవి రమణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **ముఖ్యమైన తేదీలు :- అమ్మవారి పందిరిరాట : సెప్టెంబరు 12, తొలేళ్ల ఉత్సవం : అక్టోబరు 06, సిరిమానోత్సవం : అక్టోబరు 7, తెప్పోత్సవం : అక్టోబరు 14, ఉయ్యాల కంబాల : అక్టోబరు 21.**

## తాగునీటిని క్లోరినేషన్ చెయ్యాలి



**చీపురుపల్లి ఆగస్టు 13 మేజర్ న్యూస్ :** తాగునీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒక మారు క్లోరినేషన్ చేయించి సురక్షమైన తాగునీరు అందించాలని డి ఎల్ డి ఓ హేమ సుందర్ పంచాయతీ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని దేవరాపోదిలం తదితర గ్రామాల్లో పర్యటించి వాహన ట్యాంకర్లను ఆయన పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వీధులు వారిగా కాలువలలో పేరుకుపోయిన చెత్త నిల్వలను తొలగించాలని సూచించారు. ప్రతి ఇంటి నుండి పొడి చెత్త తడి చెత్తలను సేకరించి సంబంధిత కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న చెత్త నుండి సంపద కేంద్రాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఆయనతో పాటు మండల పరిషత్ అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వంగిన స్తంభం స్పందించని యంత్రాంగం

**వి మాడుగుల, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** స్తంభం వంగిపోయి ప్రమాదం పొంచి ఉన్న సంబంధిత అధికారులు స్పందించక పోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లి వెతుకుతున్నాయి. అనకాపల్లి జిల్లా విమాడుగుల మండలంలోని. జాలంపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభం



వాలిపోయి ప్రమాదం పొంచి ఉంది. అయినా అధికారులు స్పందించడం లేదు. దీనిపై పలుమార్లు అధికారులకు నాయకులకు తెలిపిన నిమ్మకు నీ రెత్తనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు లేకపోలేదు. వర్షాలు పడిన గాలులు వేసిన స్తంభం ఎప్పుడు పడిపోతుందో అని భయంతో గ్రామస్తులు ఉన్నారు నిత్యం ఆ రూట్లో పిల్లలు పెద్దవాళ్లు పశువులు ఆటోలు బైకులు వెళ్తున్నాయి ఎప్పుడు పడిపోతుంది అని భయంతో గ్రామస్తులు ఆందోళనలో ఉన్నారు కావున సంబంధితఅధికారులు స్పందించి న్యాయం చేయగలరని గ్రామస్తులు కోరారు

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్**

**అదనపు ఇన్స్పెక్టర్ వెంకట్రావు**




**అచ్చుతాపురం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాల వినియోగం వలన విద్యార్థుల జీవితాలు చిత్తు అవుతున్నాయని, వాటికి దూరంగా ఉండి యువత తమ ఉజ్వలమైన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అచ్చుతాపురం ఎస్ ఐ సుధాకర్ తెలిపారు. అచ్యుత జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ఆవరణం లో ఈరోజు యాంటీ డ్రగ్ డే సందర్భంగా విద్యార్థులకు మత్తుపదార్థాల వాడకంపై కలిగే అనర్ధాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ ప్రతి కాలేజీలో 'యాంటీ డ్రగ్స్ కమిటీ' లను ఏర్పాటు చేశామని, ర్యాగింగ్ లాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించిన, వాడకానికి ప్రేరేపించిన వెంటనే 100 నంబర్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్యుత విద్యాసంస్థల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కు బానిసవుతే కుటుంబాలు నాశనం అవుతాయి అని మరియు డ్రగ్స్ నుంచి దూరంగా ఉండే బాధ్యత ప్రతి విద్యార్థి తీసుకోవాలని చెప్పడం జరిగింది.మరియు విద్యార్థుల చేత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అతను పై వెంకట్రావు మరియు కళాశాల ప్రిన్సిపల్ రాజాన సత్యనారాయణ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాయ్ జమిమాకు మళ్ళీ గట్టి షాక్..!

- నిన్న బెయిల్ పై విడుదల
- నేడు మళ్ళీ జైలుకు
- తాజాగా 2024 కేసులో
- జాయ్ జమిమా ను అరెస్టు చేసిన ఎంవీపీ పోలీసులు..?



**మేజర్ న్యూస్, క్రైం బ్యూరో**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విశాఖ హాని ట్రాప్ మాయ లేడి జాయ్ జమిమా కు మళ్ళీ గట్టి షాక్ తగిలింది..తాజాగా కంచరపాలెం పోలీసులు అరెస్టు చేసిన కేసులో మంగళవారం సాయంత్రం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుండి విడుదలైంది.దీనితో ఎంతో సంతోషంగా బయటకు వస్తున్న మాయ లేడికి ఎంవీపీ పోలీసులు వల లో చిక్కింది.2024 సంవత్సరం బాధితుల పిర్యాదు మేరకు ఎంవీపీ పోలీసుస్టేషన్ లో హాని ట్రాప్



కేసు నమోదయింది.ఈ కేసులో అనేకసార్లు బెయిల్ కోసం ప్రయత్నాలు చేసిన రాకపోవడంతో ఒక కేసులో బెయిల్ పై వచ్చిన జాయ్ జమిమా ఎంవిపి పోలీసులు అరెస్టు చేసి తిరిగి మళ్ళీ జైలు కు పంపించారు.

### వలపుల మాయతో మోసం..!

వలపు వలపన్ని పలువురిని మోసం చేసిన ఘటనలో మాయలేడి జాయ్ జమీమాను విశాఖ పోలీసులు మరోసారి అరెస్ట్? చేశారు. ఈ కేసు గురించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఈ ఘటనపై గతంలో విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చీ కిలేడీ జమీమా ఎత్తుగడలతో పాటు ఇతర కీలక అంశాలను వెల్లడించారు. విదేశాల్లో స్థిరపడిన వారు, సమాజంలోని ప్రముఖులే లక్ష్యంగా నిందితురాలు మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని చెప్పారు.దాదాపు నాలుగు పోలీసు స్టేషన్లో జాయ్ జమిమా పై ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు.మూడు కేసుల్లో బెయిల్ రావడంతో బయట పడదం అనుకున్న జాయ్ జమిమా తాజాగా ఎంవిపి పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి అరదండలు వేశారు.

## ఎరువులు ఎమ్మార్పీకి మించి అమ్మితే కేసులు నమోదు

**వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు**



**రావికమతం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఎమ్మార్పీధరలకు మించి అమ్మితే కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు హెచ్చరించారు. మండల కేంద్రంలో శ్రీనివాస ఫెర్టిలైజర్స్ దుకాణాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో పలువురు సభ్యులు ఎరువులు ఎమ్మార్పీ ధరలకు మించి అమ్ముతున్నారని ఫిర్యాదులు చేశారన్నారు. ఈ మేరకు మండలంలో అన్ని ఎరువుల దుకాణాలను తనిఖీలు చేస్తున్నామన్నారు. ఎమ్మార్పీకి మించి ఎరువులు అమ్మ రాదని, ప్రతి ఒక్క రైతుకు వారు తీసుకున్న ఎరువులు, క్రిమిసంహారక మందులుకు తీసుకున్న మొత్తానికి బిల్లు విధిగా ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసేమన్నారు. ఎరువులు ధరలు దుకాణం ముందు బోర్డులో తెలియజేయాలని దుకాణదారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

## బ్యాంకింగ్ లావాదేవీల గురించి డిపాజిట్ ఖతాల గురించి పూర్తిగా తెలుసుకోవాలి"

**లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. శ్రీనివాసరావు**



**శ్రీకాకుళం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** కాకతీయ జూనియర్ కళాశాలలో జరిగిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. ఈ వర్క్ షాప్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అధ్వర్యములో, ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణ లో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ "ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంకింగ్ ఫోల్డర్లో చేర్పబడాలి, ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి, బ్యాంకు ఉత్పత్తులను ఉపయోగించాలి మరియు బ్యాంకింగ్ సేవలను తెలివిగా ఉపయోగించాలి" అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యస్.యస్.టి. డైరెక్టర్ వి.ఆంజనేయులు మాట్లాడుతూ బ్యాంక్ లో ఉండే సదుపాయాలు, సౌకర్యాలు గురించి, స్థానిక యస్.వి.సి. జంక్షన్, శ్రీకాకుళం యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ హెడ్ డి.మదన్ ప్రస్తుతం సమాజం లో జరుగుతున్న సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పించారు. ఈ వర్క్ షాప్ లో రిసోర్స్ పర్సన్స్ ఎస్. హరి, ఎ. హరనాథ్, ట్రైనర్ లు పి.హేమలత, యు.రాజేష్ లు డిపాజిటరును బ్యాంకు వైపు మొదటి అడుగు వేయించడం గురించి, బ్యాంకు ఖాతాలు తెరిచి, నిర్వహించడం గురించి, డిపాజిటర్ ఖాతాలతో అదనపు ప్రయోజనాలు మొదలగువాటి గురించి అవగాహన కల్పించారు.

# రాష్ట్రంలో విచ్చలవిడిగా జరుగుతున్న అమ్మకాలు

**- ఇసుక,మద్యం వ్యాపారం తప్ప ఈ చంద్రబాబు కూటమి ప్రభుత్వం పాలనలో అభివృద్ధి శూన్యం....**

**- వైస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి.**




**పాతపట్నం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో మద్యం విచ్చలవిడిగా ఏరులై పారుతోందని, దీనివల్ల మగవారు మద్యం బానిసలుగా మారిపోతున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో మద్యం వ్యాపారంపై ఎలాంటి నియంత్రణ లేదని, దీనివల్ల ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు. మద్యం విచ్చలవిడితనం వల్ల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, మహిళల మాంగల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చి సంవత్సన్నర కాలం గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అక్రమంగా ఇసుక దోపిడీ మరియు ప్రైవేట్ మద్యం షాపులు ద్వారా గ్రామాల్లో మద్యం ఏరులయిపారుతుందన్నారు. అక్రమంగా ఇసుక, మద్యం మీద చూపించిన శ్రద్ధ ప్రజలకు ఇచ్చిన హామీలపై కూటమి ప్రభుత్వం చూపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పేద ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికార ధాహం తో పరిపాలన సాగిస్తుంది తప్ప ప్రజలకు న్యాయం చేస్తామన్న ఆలోచనతో పాలన సాగించటలేదన్నారు. గడచిన నెలల కాలంలో పేదలు, రైతులు, ఉద్యోగులు, కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఎటువంటి న్యాయం చేయలేదని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ కేవలం కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నారు తప్ప ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఆలోచన లేకుండా పోతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇక్కడ పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే ఇసుక, మద్యం, అక్రమార్జనతో కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం మద్యం దుకాణాల పేరుతో గ్రామాల్లో బెల్టు షాప్ లు నిర్వహించి లక్షలాది రూపాయలు కూటమి నేతలు అక్రమార్జన చేస్తున్నారని ఆరోపించారు. తక్కువ ధరలు పేరు చెప్పి ప్రజలు చేత ఎక్కువ మద్యంను తాగించేస్తుంది అన్నారు. ఎమ్మెల్యేలతో పాటు కూటమి నేతలకు ప్రజాధనం దోచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యం అని అన్నారు. క్వాలిటీ దారుణంగా తగ్గించిన మద్యాన్ని రూ.99లకు అమ్ముతూ, దాని తయారీ కూడా తమకు నచ్చిన డిస్టరీలకు ఇస్తూ, భారీ ఎత్తున దోపిడీకి పాల్పడుతూ, మరోవైపు ప్రజల ఆరోగ్యాన్ని దారుణంగా దెబ్బతీస్తున్నారు. వీలైనంత మేర లిక్కర్ అమ్మకాలు పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా చాలా నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీ



**నరసన్నపేట, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుండి పాతబస్టాండ్ మీదుగా కొత్త బస్టాండ్, ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు బుధవారం “హర్ ఘర్ తిరంగా” ర్యాలీ నిర్వహించారు. ఈ పాదయాత్రలో బీజేపీ, సంఘ పరివార్ కార్యకర్తలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, జ్ఞానజ్యోతి డిగ్రీ కళాశాల, ప్రిజం డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేసారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు మాట్లాడుతూ ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని, ప్రజలందరూ జాతీయభావంతో, జాతీయ నాయకుల స్ఫూర్తిని పొంది జాతీయ సమైక్యత పెంపొందించుకోవాలని అన్నారు. దేశ ప్రధాని పిలుపుమేరకు భారతీయులందరూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలి

**హెచ్ ఎల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్**



**రణస్థలం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** రణస్థలం మండల కేంద్రంలోలో ఎచ్చెర్ల నియోజకవర్గం శాసన సభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు (ఎన్.ఇ.ఆర్ ) ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరగ్ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పైడిభీమవరం జనసేన పార్టీ నాయకులు శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వడ్డాది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటండి

**గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్**



**పలాస, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ కోరారు.పలాస నియోజకవర్గం మందస మండలం బాలిగం ప్రాథమికోన్నత పాఠశాల నందు బాదం,కదంబ,చెర్రీ వంటి వివిధ రకాల పండ్ల మొక్కలను గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో నాటారు.ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పిల్లలకు పర్యావరణ పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,అలాగే వేడిగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ సభ్యులు, ఉపాధ్యాయులు కిషోర్ పాత్రో, ఉపాధ్యాయినులు నగిరి లక్ష్మి,యానాది సుజాత తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా యాత్ర భారీ ర్యాలీ



**పద్మనాభం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** భారతదేశంలోని ప్రతి గ్రామంలో, పట్టణంలో నిర్వహించనున్న 78వ స్వాతంత్రం దినోత్సవం వేడుకలు సందర్భంగా పద్మనాభం మండలంలో విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా యాత్ర భారీ ర్యాలీ బుధవారం నిర్వహించారు.దేశ ప్రధాని పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మనాభం మండల తహసిల్దార్ కాకర ఆనందరావు ముందుగా తిరంగా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి తహసిల్దార్ ప్రసంగిస్తూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు దేశభక్తిని, జాతి సమైక్యతను పెంపొందించే కార్యక్రమాలు చేపట్టడం,విద్యార్థులకు దేశం పై ఎనలేని ప్రేమను, గౌరవాన్ని పెంపొందిస్తున్న కార్యక్ర మంలో పాల్గొ నడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. భారతదేశం ప్రాచీన సంస్కృతికి, సంప్రదాయాలకు నిలయమని, కుల మత బేధం లేకుండా ప్రజలు కలిసి ఉంటారని తహసిల్దార్ ఆనందరావు అన్నారు. మన దేశం ప్రపంచ దేశాలతో పోటీపడుతూ ఆర్థిక విధానంలో మూడో స్థానానికి చేరుకుంటుందని తాసిల్దార్ ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే పద్మనాభం పోలీస్ శాఖ ట్రైనింగ్ సబ్ ఇన్స్పెక్టర్ బి గణేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేశారని,వారిని మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు.ఈ ర్యాలీలో భారతమాతకు జై,జై జై మాత, భారత్ మాత అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.పద్మనాభం మండల కేంద్రమైన స్థానిక జంక్షన్ నుంచి అనంత పద్మనాభ స్వామి ఆలయం వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పద్మనాభం మండల ప్రజా పరిషత్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,స్థానిక గోస్తని విద్యాపీట్, జిల్లా పరిషత్ హై స్కూల్,కస్తూరిబాగాంధీ పాఠశాల విద్యార్థులు సుమారు వెయ్యి మంది పాల్గొన్నారు.అలాగే రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్,పద్మనాభం మండల బిజెపి అధ్యక్షురాలు తమటపు నాగమణి,ప్రధాన కార్యదర్శులు సిరిపురపు వెంకటరావు,కలగర్ల పేర్రాజు, ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు,పాలూరి కృష్ణారావు,యువమోర్చా అధ్యక్షుడు జొన్నాడ గౌరీ అప్పారావు, కార్యదర్శి మరగడ గౌరీరెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, యువమోర్చా మాజీ అధ్యక్షుడు హంస మహేష్, పల్లా జై భరత్ కుమార్, కె శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ



**గొలుగొండ, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** వ్యవసాయ శాఖ మరియు ఆత్మ సంయుక్తంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు గొలుగొండ మండలం కసిమి గ్రామంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నర్సీపట్నం సహాయ వ్యవసాయ సంచాలకులు టీ శ్రీదేవి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తే భూమి ఆరోగ్యానికి ప్రజల ఆరోగ్యానికి చాలా మంచి జరుగుతుందని తెలియజేశారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని నేల ఆరోగ్యాన్ని బాగు చేయాలని అది ప్రకృతి వ్యవసాయం ద్వారా సాధ్యమవుతుందని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి కే సుధారాణి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తే ఆరోగ్యంతో పాటు పండిన పంటకు ధర కూడా అధికంగా వస్తుందని తద్వారా ఆర్థికంగా కూడా లాభం ఎక్కువగా లభిస్తుందని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి, గొలుగొండ మండల వ్యవసాయ అధికారి కే సుధారాణి, నర్సీపట్నం ఆత్మ బీటీఎం లక్ష్మి కిషోర్, కొత్త ఎల్లవరం వ్యవసాయ సహాయకుడు నరేష్, ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన వైసిపి నాయకులు



**మునగపాక, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ నేతృత్వంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు బుధవారం వైయస్ జగన్ స్వగృహంలో కలిశారు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని నియోజకవర్గంలో పార్టీ తరఫున చేస్తున్నటువంటి కార్యక్రమాలను ప్రజలకు జరుగుతున్నటువంటి నష్టాలను కష్టాలను జగన్మోహన్ రెడ్డి కి వైసిపి నాయకులు వివరించారు ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్నటువంటి మోసాన్ని ప్రజలకు వివరించాలని , పార్టీని బలోపేతం చేయడం ద్వారా రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తులను వార్డు మెంబర్లుగాను, సర్పంచ్లుగాను , ఎంపీటీసీలను జడ్పిటిసిలు గారు గెలిపించుకోవాలని అంతేకాకుండా ఎప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో గెలిచి ప్రభుత్వ ఏర్పాటు చేయడం ఖాయమని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు ,మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## చీమలపాడులో పర్యటించిన స్వచ్ఛభారత్ ప్రతినిధి



**రావికమతం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** మండలం లో చీమలపాడు పంచాయతీలో స్వచ్ఛ భారత్ ప్రతినిధి కె రవివర్మ బుధవారం పర్యటించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే చేపట్టారు. దీనిలో భాగంగా పారిశుధ్య స్థితి, పరిశుభ్రత,, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, బహిరంగ మలవిసర్జన, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, లపై ఆరా తీశారు త్రాగునీటి సరఫరా, ప్రతిరోజు క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేస్తున్నారా,, రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ శుభ్రం చేస్తున్నది లేనిది గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. సాయంత్రం వరకు ఉండి, వీధి దీపాల పనితీరు గమనించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన సర్వేలో గమనించిన విషయాలు నివేదిక ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపుతామన్నారు . ఇక్కడ అధికారులు పనితీరు మెరుగ్గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ ఎన్ సీతారామస్వామి, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ డైరీ పార్లర్ ఆడారి ఆనంద్ చేతుల మీదుగా ప్రారంభం



**కశింకోట, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** అనకాపల్లి యూనిట్ బయ్యవరం గ్రామంలో విశాఖడెయిరి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన రూరల్ మిల్క్ పార్లర్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్న బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్థానిక విశాఖ డెయిరీ పాలక వర్గ సభ్యులు, యలమంచిలి మున్సిపల్ ఛైర్ పర్సన్ పిల్లా రమా కుమారి ఆధ్వర్యంలో జరిపించడమైనది. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె.వి ప్రసాద్ మార్కెటింగ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హరి చీఫ్ మేనేజర్ సిహెచ్.సోమునాయుడు ట్రస్ట్ డైరెక్టర్ తులసిరామ్,యూనిట్ మేనేజర్ శరగడం రమణ, మార్కెటింగ్ మేనేజర్ ప్రకాష్ స్థానిక నాయకులు,పాల సంస్థ అధ్యక్షులు,పాలక వర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగరవేయాలి




**రావికమతం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వారం రోజులపాటు ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గూటాల చిన్న పిలుపునిచ్చారు టి అర్జాపురం గ్రామంలో విద్యార్థులతో కలిసి బుధవారం ఆయన హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా ఆవిష్కరణ భారతీయుల ఐక్యత చాటి చెప్తుందన్నారు. ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించాలని తెలిపారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం పై కూడా విజయోత్సవం జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష క్లస్టర్ రిసోర్స్ పర్సన్ జి రామారావు, మండల బిజెపి కార్యదర్శి దంట్ల. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కొత్తపెంటలో స్వచ్ఛసర్వేక్షణ కార్యక్రమం



**దేవరాపల్లి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపెంట గ్రామ పంచాయతీలో బుధవారం గ్రామీణ స్వచ్ఛసర్వేక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సర్వే జి. సుధీర్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, సంపద కేంద్రం, త్రాగునీటి సదుపాయాలు, పారిశుధ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష జరిపారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల వినియోగం, అంగన్వాడి కేంద్రాలు మరియు పాఠశాలల మరుగుదొడ్ల పరిశుభ్రత, నీటి సదుపాయం వంటి అంశాలను పరిశీలించారు. గ్రామంలో త్రాగునీటి సరఫరా పరిస్థితులు, పారిశుధ్య కార్యక్రమాలు ప్రతిరోజూ జరుగుతున్నాయా అనే విషయాలు కూడా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొంగలి వెంకటరావు, ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీవో అనంత ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శి మంగపతి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, ఎంఆర్పీ డి. పైడిరాజు, వైద్య సిబ్బంది, ఎన్ఆర్‌జీఎస్ నాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యంపై మిస్సింగ్ కేసు నమోదు చేసిన కేడీపేట పోలీసులు

### ఆచూకీ తెలిపితే తగిన పారితోషికం ప్రకటన



**గొలుగొండ, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం కృష్ణదేవిపేటకు చెందిన లోకవరపు బుచ్చయ్య నాయుడు ఈనెల 6న విశాఖపట్నం నుండి బయలుదేరి వస్తుండగా అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదుచేసినట్లు, కేడీపేట ఎస్సై తారకేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం కృష్ణదేవిపేటకు చెందిన బుచ్చయ్య నాయుడు (32) విశాఖలోని ఎస్ వి ఎస్, శుభ గృహ, రియల్ ఎస్టేట్ కంపెనీల్లో కన్సల్టెంట్ ఏజెంట్ గా పనిచేస్తూ, విశాఖపట్నం మద్దెలపాలెం ప్రాంతంలో నివాసముంటున్నాడని తెలిపారు. ఈనెల 6న మద్దెలపాలెం నుండి తన స్వగ్రామమైన కేడీపేటకు తన ద్విచక్ర వాహనం ( ఏపీ 31 డీబి 5676 హెూండా లివో బ్లాక్ కలర్ బైక్ ) పై బయలుదేరాడని, రాత్రి 9 గంటలకు కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా తాళ్లపాలెం వరకు వచ్చానని తెలిపాడని, 11 గంటలకు కూడా ఇంటికి చేరకపోవడంతో 11 గంటలకు మరలా కుటుంబ సభ్యులు ఫోన్ చేయడంతో స్విచ్ ఆఫ్ అని వచ్చిందని బంధువులు తెలిపారన్నారు. బంధువులు తాళ్లపాలెం పరిసర ప్రాంతాలలో అతని ఆచూకీ కోసం గాలించారని, అయినా ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో, వ్యక్తి అదృశ్యమైనట్లు ఇచ్చిన ఫిర్యాదు పై మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు. తాళ్లపాలెం నుండి కన్నూరు పాలెం శెట్టిపాలెం పరిసర ప్రాంతంలో చివరిసారిగా వచ్చినట్లు సమాచారం ఉందని, అయినా ఇంతవరకు అతని ఆచూకీ లభించలేదని ఎస్సై తెలిపారు. అతడు నలుపు కలర్ షర్ట్, వేసుకొని, నలుపు రంగు చెప్పులు ధరించి ఉన్నాడని, ఎరుపు తెలుపు రంగులు కలసిన హెల్మెట్ ధరించి ఉన్నాడని, ఆయన తెలిపారు. అతని ఆచూకీ తెలిపిన వారికి తగిన పారితోషికం ఇస్తామని ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు. అతని సమాచారం తెలిసినట్లయితే బంధువులకు 7075331252, 9652630080, నంబర్ల ద్వారా గాని, కేడీపేట ఎస్సై మొబైల్ నెంబర్ 9440904240 కు గాని సమాచారం అందించాలని ఆయన కోరారు.

# విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవడానికి పుస్తకమే ముఖ్య ఆధారం




**హిరమండలం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** పరీక్షలు ఆరంభం నుండి, ఆ విద్యా సంవత్సరం చివరి ముగింపు వరకు ,విద్యార్థుల దశలవారీ ప్రకృతిని, తెలుసుకోవడానికి, మూల్యాంకన పుస్తకమే ముఖ్య ఆధారమని, మండల విద్యాశాఖ అధికారి కె. రాంబాబు అన్నారు. బుధవారం హిరమండలం కేజీబీవీ పాఠశాల లో నిర్వహిస్తున్న, ఎఫ్. ఏ 1. పరీక్షలను ఆయన పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ ,ఎఫ్ ఏ 1. నుండి FA2 FA3.FA4. వరకు మరియు ఎస్ఏ 1, ఎస్ ఏ 2 వరకు గల ,విద్యార్థుల దశలవారి అభ్యసన సామర్థ్యాలను, ఏడాది పొడుగునా, ఈ మూల్యాంకన పుస్తకంలో, విధిగా నమోదు చేయాలని ,ఆయన సూచించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎఫ్ ఏ 1. పరీక్షలకు సంబంధించి, విద్యార్థుల మార్కులు అవార్డు చేసి ,ఈ మార్కులను రిజిస్టర్ లో పోస్ట్ చేయడంతో పాటు, ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, ఆయన సూచించారు. అదేవిధంగా ఈ నిర్మాణాత్మక మదింపులో, విద్యార్థుల ప్రతిస్పందన కై ఐదు మార్కులు. మరియు నోట్ బుక్స్, ఇంటిపనికై, ఐదు మార్కులు, ప్రాజెక్టు పనికి ఐదు మార్కులు ,మరియు వీరి సామర్థ్యాలను బట్టి ,లఘు పరీక్షకు 35 మార్కులు చొప్పున, మొత్తం 50 మార్కులకు, నిర్మాణాత్మక మదింపు చేయవలసి ఉంటుందని ఆయన సూచించారు. అదేవిధంగా ఈ పరీక్షలు అనంతరం, వాల్యుయేషన్ చేసిన తర్వాత, ప్రతి విద్యార్థికి ,మార్కులు తెలియజేసి, తప్పులు రాసిన సమాధానాలపై, చర్చి జరిపి, మళ్లీ మరోసారి, అసైన్మెంట్ బుక్ లో జవాబులు రాయించాలని ఆయన సూచించారు అలాగే విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు, ఎదుగుదలపై, ఆయా సబ్జెక్టు టీచర్లు, మరింత బాధ్యతగా వ్యవహరించి, వారి ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని, ఎంఈఓ సూచించారు. ఈ పరిశీలనలో, కేజీబీ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, వీరి సిబ్బంది, సంబంధిత సిఆర్ఎంటి పాల్గొన్నారు.

# భరతమాతను శ్లాఘిస్తూ... ఎన్ఎస్ఎస్ ర్యాలీ




**పలాస, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** పవిత్ర భారతమాతను శ్లాఘిస్తూ.. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు బుధవారం పలాస పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు.జాతీయ పతాకాలతో .. దేశభక్తి నినాదాలతో ర్యాలీ సాగింది.కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.నరసిహమూర్తి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు,తమ్మినేని వాసుదేవరావు,తమ్మినాన పాపారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవాల్లో రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలు





**శ్రీకాకుళం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** జిల్లా ఏర్పాటు 75 ఏళ్ల వజ్రోత్సవాల సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషుల)లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా ఎస్‌పి కే.వి. మహేశ్వర్ రెడ్డి, రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి. జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ శిబిరంలో మొత్తం 75 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అంతేకాక, జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ బృందాలు వజ్రోత్సవాల భాగంగా నిర్వహించిన లి"రన్ ఫర్ శ్రీకాకుళం"లిలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వాతావరణ చర్య గ్రూప్ వాలంటీర్లు ఎచ్చర్ల పోలీస్ గ్రౌండ్‌లో రానున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం పదో రోజు మాక్ పరేడ్ సాధన చేశారు. జిల్లా రెడ్‌క్రాస్ ప్రతినిధులు మాట్లాడుతూ, వజ్రోత్సవాల సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, యువతలో సేవా స్ఫూర్తి పెంపొందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

# బ్యాంకు సేవలపై కళాజాత



**ఆమదాలవలస, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** బ్యాంకు పేరుతో జరిగే ఆన్లైన్ మోసాలపై ఖాతాదారుల అప్రమత్తంగా ఉండాలని ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ రవిబాబు తెలిపారు. ఆమదాలవలస మండలం వంజంగిపేట గ్రామంలో ఆర్బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో బుధవారం కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాకారుల ద్వారా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ప్రోగ్రాం నిర్వహించారు. సైబర్ మోసాలు కొరకు టోల్ ఫ్రీ1930, రిజర్వ్ బ్యాంక్ - ఇంటిగ్రేటెడ్ అంబడ్స్ మన్ టోల్ ఫ్రీ:14448 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంకుల పేరుతో ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఖాతాదారుల అప్రమత్త లేకుంటే ఖాతాల నుంచి సొమ్మును దోచుకుంటారని తెలిపారు. ఇతరులకు ఆధార్, ఓటిపిలను చెప్పరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి చంద్రరావు, సిఎఫ్ వనజాక్షి, సి ఎఫ్ ఎల్ సిబ్బంది సిహెచ్ వెంకటేష్, బి చంద్రశేఖర్, కళాజాతి బృందం రమేష్, తారకరామారావు ఉన్నారు.

# మాధవ్ పర్యటన సక్సెస్‌కు సన్నాహక సమావేశం




**కొత్తూరు, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీయన్ మాధవ్ ఈ నెల 20 న శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా విజయవంతం చేసేందుకు బీజేపీ జిల్లా నాయకత్వం చర్యలు చేపట్టింది. జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అధ్యక్షతన పాతపట్నం నియోజకవర్గం స్థాయి నాయకుల సన్నాహక సమావేశం బుధవారం మహాసింగి దరిలో గల స్వయం భూ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ప్రాంగణం లో నిర్వహించారు, ఈ సమావేశానికి ఐదు మండలాలు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు.ప్రతీ మండలం నుండి కార్యకర్తలు నేతలు, అభిమానులు తరలి వచ్చేటట్లు చూడాలని సిరిపురం అన్నారు. మండలాల వారిగా భాధ్యులను నియమించారు. అంతకు ముందు మండల కేంద్రం లోసిరిపురం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ ఊరేగింపులోకొత్తూరు ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు వివిధ హోదాల్లో ఉన్న

బీజేపీ నేతలు పాల్గొన్నారు. స్థానిక నాలుగు రోడ్లు కూడలిలో మానవ హారం గా ఏర్పడిన జాతీయ భావం కలిగే టట్లు నినాదలు చేశారు. కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధి చెందేలా చూడాలి

## ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్....




**మెలియాపుట్టి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** అధికారులు శిక్షణ తరగతులను వినియోగించుకొని గిరిజనుల అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని సీతంపేట ఐటిడిఏ పిఓ పి .యశ్వంత్ కుమార్ అన్నారు. బుధవారం మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో మెలియాపుట్టి ,పాతపట్నం, హీరమండలం, కొత్తూరు, సారువకోట మండలాలకు చెందిన పలువురు అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ... అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ పరిశీలకులు సందీప్ ఆధ్వర్యంలో మూడు రోజులు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. గిరిజనుల సమస్యలను నేరుగా గుర్తించి వారికి అవసరమైన మేరకు స్థానిక వనరులను వినియోగించి పరిష్కారం చూపాలని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో తమ దృష్టికి తేవాలని అనంతరం తమ పరిధిలో సైతం నిధులు లేనిచో కేంద్ర,రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీ .నరసింహ ప్రసాద్ ,తహశీల్దారు బీ పాపారావు,గిరిజన సంక్షేమశాఖ డీడీ, ఏటీడబ్ల్యు సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ పంచాయితీలో పందుల స్వైర విహారం...



**నరసన్నపేట, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో పందుల సంచారం ఎక్కువైందని, గ్రామపంచాయతీ చర్యలు చేపట్టాలని పట్టణవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక మారుతి నగర్ ప్రాంతంలో వీటి సంచారం అధికంగా ఉందని పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ గ్రామపంచాయతీ స్పందించడం లేదని మారుతి నగర్ కు చెందిన బాలకృష్ణ తెలియజేశారు. గతంలో గ్రామ పంచాయతీ అధికారులు పందుల పెంపకం దారులను పట్టణ ప్రాంతంలో పందుల సంచారం ఉండకూడదంటూ హెచ్చరించినప్పటికీ, పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదని పట్టణంలో పందుల సంచారం అధికమైందని ప్రజలు అంటున్నారు. పందుల సంచారంతో దోమల వ్యాప్తి పెరుగుతుందని, ప్రజలుఅనేక రోగాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి పందుల పెంపకం దారులకు నోటీసులు అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సోషల్ మీడియా ప్రచారాలను నమ్మొద్దు

**- ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి**



**దేవరాపల్లి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** మాడుగుల నియోజకవర్గాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లాలో విలీనం చేస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారంలోకి వచ్చిన సమాచారం పూర్తిగా అసత్యమని, దానిని ప్రజలు నమ్మవద్దని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి స్పష్టం చేశారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన ఏ నిర్ణయమూ ఈ దిశగా తీసుకోలేదని, తప్పుడు సమాచారంతో ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం దేవరాపల్లి మండల కేంద్రంలోని రైవాడ జలాశయ అతిథి గృహంలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..మాడుగుల నియోజకవర్గం రాష్ట్రంలోనే అభివృద్ధి పరంగా వెనకబడిన ప్రాంతాల్లో ఒకటని, రహదారులు, తాగునీరు, వైద్య సేవలు, విద్యా వసతులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఈ సమయంలో ప్రజల అభిప్రాయాలు, అవసరాలు పక్కనబెట్టి, నియోజకవర్గాన్ని మరో జిల్లాలో కలపడం వంటి నిర్ణయం తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.జిల్లాల మార్పు అంశంపై సోషల్ మీడియాలో వచ్చిన వార్తల నేపథ్యంలో, సంబంధిత కమిటీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తాను లేఖ రాస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజలు ఇలాంటి పుకార్లకు లోనవ్వకూడదన్నారు. అభివృద్ధి లక్ష్యంతోనే మాడుగుల నియోజకవర్గానికి కేటాయించిన ప్రాజెక్టులు, నిధులు, పథకాలు కొనసాగుతాయని భరోసా ఇచ్చారు. ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతగా, నియోజకవర్గ హక్కులు, గౌరవం కాపాడటమే తన ధ్యేయమని, ఎలాంటి పరిపాలనా మార్పులైనా స్థానిక ప్రజల అభిప్రాయాలతోనే అమలు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి స్పష్టం చేశారు.

## సీజనల్ వ్యాధులపై గిరిజన గ్రామంలో వైద్య శిబిరం



**గొలుగొండ, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రత పై గిరిజన గ్రామాలలో మెడికల్ క్యాంపును.నిర్వహిస్తున్నామని డాక్టర్ శ్యామ్ కుమార్ తెలిపారు. చిన్నయ్యపాలెం అనంతసాగరం గ్రామం లో గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ శ్యాం కూమార్ ఆద్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హె వి ఎం ఎల్,,హెచ్ పి ఆశా వర్కర్లు ఎ ఎన్ ఎం పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన సందర్భంగా బిజెపి నాయకులు సమావేశం



**పాయకరావుపేట, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటన సందర్భంగా పాయకరావుపేట బిజెపి కార్యాలయంలో అనకాపల్లి జిల్లా బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు,జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ రత్న భరత్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు, కార్యచరణ తదితర అంశాల పై ఈ సమావేశంలో చర్చించారు.ఈ మేరకు బిజెపి నాయకులు,సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ ఆచంట శ్రీకాంత్,నియోజవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్,జిల్లా కార్యదర్శి వేముల వెంకట రమణ,నక్కపల్లి మండల ప్రెసిడెంట్ నానాజీ, పట్టణ అధ్యక్షుడు కువల కుమార్,కలిగట్ల మూల స్వామి,దాసరి జగదీష్,పిల్లి రాంబాబు,సూరిబాబు స్వామి,నాయుడు, ప్రవీణ్,దాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ 2025 సర్వే టీం కింతలి గ్రామంలో సందర్శన



**వి మాడుగుల, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** సర్వేక్షణ గ్రామీణ్ 2025 ఎస్ ఎస్ జి సర్వే టీం కొన్ని పబ్లిక్ ప్లేసులు సందర్శించారు గవర్నమెంట్ హాస్పిటల్ అంగన్వాడి సెంటర్ సచివాలయం హెల్త్ సెంటర్లో స్కూలు బజార్లు కమ్యూనిటీ టాయిలెట్స్ కొన్ని ఆఫీసుల 5 లేక 6 సందర్శించారు గ్రామంలో 16 హౌస్ హెూల్స్ 14 ఐ ఎం ఐ ఎస్ రెండు నాన్ ఐఎం ఐ ఎస్ హౌస్ హెూల్స్ సర్వే చేసి రిపోర్టు పై అధికారులకు పంపిస్తాం దీన్నిబట్టి పంచాయతీ గ్రేడింగ్ ఇవ్వబడుతుంది గ్రామపంచాయతీ లు ఐఎంఐఎస్ నాన్ ఐ ఎం ఐ ఎస్ గుర్తించారు కొన్ని హౌసెస్ ను సందర్శించి సర్వే చేశారు ఈ కార్యక్రమంలో ఏ ఎం ఎస్ బి చంద్రరావు ఇన్చార్జి ఈ ఓ పి ఆర్ డి సతీష్ కుమార్ సర్పంచ్ మై చర్ల సన్యాసినాయుడు కింతలి పంచాయతీ సెక్రెటరీ పి తిరుమల దేవి పొంగలి పాక పంచాయతి కార్యదర్శి కే ప్రసాద్ శంకరం పంచాయతీ కార్యదర్శి ఎం నాగేశ్వరరావు దివ్యాంగులు మండల అధ్యక్షులు సుంకరి శ్రీనివాసరావు విఆర్పి గంగాధర్ ఆశ జే మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ



**అరకులోయ, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు నేతృత్వంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు ర్యాలీ చేపట్టారు.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి పానిరంగిని గ్రామం,ఆర్ ఐ టి ఐ,ఎ ఎస్ ఆర్ పబ్లిక్ స్కూల్ మీదుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది.కళాశాల నిర్వాహకులు,విద్యార్థినులు జాతీయ జెండాను చేత పట్టుకొని నినాదాలు చేస్తూ చేపట్టిన ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది.స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడిన తర్వాత ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మునగపాకలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ



**మునగపాక, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల తో హర్ ఘర్ తిరంగా ర్యాలీ మునగపాక పుర వీధుల లో నేషనల్ డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ తో నిర్వహించారు.ఈ కార్య క్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మల్ల కాళేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి భారతీయుడు హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొని తన దేశ భక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 13 నుండి 15 వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో , జనసేన మండల అధ్యక్షుల టెక్కలి పరుశురాం, టీడీపీ మండల అధ్యక్షుడుపెంటకోట విజయ్, కూటమి నాయకులు బద్దం సూర్యనారాయణ , బొడ్డేడ అప్పలనాయుడు, బొడ్డేడ భాస్కరరావు, ఏవీ సత్యనారాయణ , మల్ల మల్లయ్య నాయుడు,ఎల్లపు రాజేశ్వరరావు భీశెట్టి అప్పలనాయుడు మల్ల రామ జోగి నాయుడు, మొల్లేటి జగదీష్ , మల్ల సత్యనారాయణ, పాల్గొన్నారు.

## తప్పిపోయిన అమ్మాయిను 24 గంటల్లో తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**నర్సీపట్నం, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ లో తేది 10.08.2025 న ఉదయం రోలుగుంట మండలం, ఎం.కె పట్నం గ్రామానికి చెందిన బొబ్బిలి హైమా, 17 సం.లు అనే అమ్మాయి వైజాగ్ కాలేజీ కి వెళ్తాను అని చెప్పి నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి తప్పిపోయినది అమ్మాయి తల్లి బొబ్బిలి లక్ష్మి ఇచ్చిన పిర్యాది పై నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ నందు తేది 11.08.2025 న కేసు నమోదు చేశామని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు.. దర్యాప్తు లో భాగంగా మిస్సింగ్ గర్ల్ ఆచూకి నిమిత్తం నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు, నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఇన్చార్జ్ నర్సీపట్నం టౌన్ అద్వర్యంలో కేసు దర్యాప్తు అధికారి అయిన ఎస్సై ఉమా మహేశ్వరరావు మరియు సిబ్బంది కలసి నర్సీపట్నం మరియు వైజాగ్ లో వివిధ ప్రదేశాలలో సీసీటీవీ ఫూటేజ్ లు మరియు వైజాగ్ లో ఆమె హాస్టల్, చదువుతున్న కాలేజీలో విచారించి, సీసీటీవీ ఫూటేజ్ ద్వారా వైజాగ్ ఆర్టీసీ కాంప్లెక్స్ లో అమ్మాయి ఆచూకి తెలుసుకొని. ఆమెను వారి తల్లిదండ్రులు అప్పగించినట్లు ఎస్సై ఉమామహేశ్వర రావు తెలిపారు కేసును 24 గంటల లో మిస్సింగ్ గర్ల్ ఆచూకి కనిపెట్టి వారి తల్లికి అప్పగించడమైనది అని పోలీసులు తెలిపారు.

## నీటి సంఘాల ప్రతినిధులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్



**మునగపాక, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మండలంలో గల నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ పి సత్యనారాయణ తెలిపారు, కావున నీటి సంఘాల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని తహసిల్దార్ పి సత్యనారాయణ తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో శ్రీవరి సాగు ఎంతో లాభదాయకం



**నరసన్నపేట, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం రావులవలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతులు పల్లి. శివ, పల్లి. శంకర్రావు ఇద్దరు రైతులతో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి. సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీవరి సాగు 7:00 ఎకరాలలో బుధవారం వరి నాట్లు వేసే యంత్రంతో వేయించడం జరిగింది. ఈ శ్రీవరి సాగు చేయడం వలన విత్తనం ఖర్చు తగ్గుతుంది, కూలులు ఖర్చు తగ్గుతుంది, 15 రోజుల లేత నారు మొక్క మొక్కకి దూరం 25 సెంటీ,మీటర్లు పాటించడం వలన గాలి వెలుతూ బాగా తగిలి పిలకలు బాగా పెట్టి సాధారణ పద్ధతి కంటే 15 బస్తాలు దిగుబడి వస్తుంది. తద్వారా ఎక్కువ ఆదాయం వస్తుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పూజారి సత్యనారాయణ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా అదనపు డిపిఎం ధనంజయ్ , మాస్టర్ ట్రైనర్ తోట. రమణ, ప్రకృతి సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎఫ్ ఎల్ ఎన్ పరీక్షలను పరిశీలించిన ఎంఈఓ..



**నరసన్నపేట, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** నర్సంపేట మండలం సత్యవరం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి 2 పేడాడ దాలినాయుడు బుధవారం పరిశీలించారు. విద్యార్థులు పరీక్ష రాసే విధానం నూతనంగా ఉన్నందున ఉపాధ్యాయులు తమ సలహాలు విద్యార్థులకు అందించాలని సూచించారు. రెండవ తరగతి విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎన్ పరీక్షలపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఒకలా రత్నమాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## ఆకట్టుకుంటున్న సైకత శిల్పం



**ఆమదాలవలస, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా వజ్రోత్సవాల్లో భాగంగా ఆమదాలవలస మండలం గాజులకొల్లివలసకు చెందిన సైకత శిల్పి గేదెల హరికృష్ణ బుధవారం కోడి రామ్మూర్తి స్టేడియంలో వేసిన సైకత శిల్పం ఆకట్టుకుంటుంది. ఆమదాలవలస నియోజకవర్గం విశిష్టతలో భాగంగా సంగమేశ్వర కొండ, పాండవుల మెట్ట, దూసి రైల్వేస్టేషన్ లో ఆనాడు మహాత్మా గాంధీ దిగిన సైకత శిల్పాలు ఎంతో అందంగా తీర్చిదిద్దారు. నియోజకవర్గం చరిత్రను వివరిస్తూ ఇసుకతో ఈ శిల్పాలను రూపొందించారు. ఈ సైకత శిల్పాలు జిల్లా వాసులను ఆకట్టుకుంటుంది.

# రాజుల చెరువు అభివృద్ధిపై ఊగిసలాట...

**- అనధికార నిర్మాణాలకు అందరి సహకారం.**

**- అధికారిక అభివృద్ధికి అందరూ దూరం..**

**- జనసేన ప్రయత్నం ఫలిస్తుందా?**



**నరసన్నపేట, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీలోని 13.58 ఎకరాల రాజుల చెరువులో 4.31 ఎకరాలు ఆక్రమణకు గురై 395 కట్టడాలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందులో 198 ఇళ్లకు ఏకంగా పట్టాలు మంజూరు చేసినట్లు ఇంకా 13 గవర్నమెంట్ పాఠశాలలు, భవనాలు నిర్మించి ఉన్నారని అధికారులు తెలియజేస్తున్నారు. అసలు చెరువు గర్భంలో పట్టాలు మంజూరు చేసిన అధికారులు, మంజూరుకు సహకరించిన రాజకీయ నాయకులు ఎంత బాధ్యతాయుతంగా పనిచేశారో అర్థమవుతుందని, 13 ప్రభుత్వ భవనాలు చెరువులో కట్టడానికి అనుమతి ఏ విధంగా ఇస్తారని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ, పంచాయతీ ఎటువంటి అనుమతులు లేకుండా 184 షాపులు నిర్మించినంతవరకు యంత్రాంగం ఎందుకు నిద్రపోతున్నారని ఒక ప్రకటనలో ప్రశ్నించారు. రాజుల చెరువు ఆక్రమణలపై విచారణ జరిపించి ఆక్రమణలను తొలగించడంతోపాటు ఆక్రమణలకు కారణమైన యంత్రాంగంలోని భాగస్వామ్య శాఖలన్నింటిని బాధ్యులను చేసి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. చెరువులను ప్రభుత్వ స్థలాలను పరిరక్షించవలసిన అధికారులు ఆక్రమణదారులకు సహకరించడంతో ఇటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాజుల చెరువు అభివృద్ధిపై సుడా ఆధ్వర్యంలో చర్యలు చేపట్టేందుకు జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ ప్రయత్నం పట్ల పట్టణ ప్రజలలో రాజుల చెరువు అభివృద్ధిపై కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఆక్రమణలు తొలగించి చెరువును పరిరక్షించి, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచిస్తున్నారు. మంగళవారం సుడా చైర్ పర్సన్ కొరికాన రవికుమార్ రాజుల చెరువును పరిశీలించి సుడా పరిధిలో అభివృద్ధి చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. అధికారులు రాజకీయ నాయకులు పట్టణ ప్రజలు పంచాయితీ సహకరించాలి. అన్ని వర్గాలు అనుమతులు తెలియజేస్తే గాని పనులు నిర్వహించేందుకు అవకాశం ఉండదు. రాజుల చెరువు అభివృద్ధికి ఎన్నో ప్రభుత్వాలు తమ వంతు హామీలను ఇచ్చి గాలిలో కలిపేసాయి. నాటి నుండి నేటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా చెరువు ఆక్రమణలు తప్ప అభివృద్ధి మాటే పక్కన పెట్టేశారు. ప్రస్తుతం ఏం జరుగుతుందా అని పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నారు...

## మహిళాభ్యుదయం కూటమి ప్రభుత్వానికే సాధ్యం



**ఆమదాలవలస, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** మహిళాభ్యుదయం కూటమి ప్రభుత్వానికే సాధ్యపడుతుందని టిడిపి నాయకులు, రిటైర్డ్ తహసిల్దార్ పేడాడ జనార్ధన్ రావు అన్నారు. ఆమదాలవలస మండలంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవం నిజంగా ఆంధ్రప్రదేశ్‌లో ఒక స్వర్ణోత్సవమని అన్నారు. ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి పథకం ద్వారా సుమారు 9 వేలకు పైగా బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణించే అద్భుత సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఏడాది కూటమి పాలనలోనే ఇచ్చిన ఆరు గ్యారంటీలను దాదాపుగా అమలు చేసిన ఏకైక ప్రభుత్వం ఇదేనన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలన అవినీతిమయంగా మారిందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఎనిమిది సార్లు బస్సు ఛార్జీలను పెంచితే, ఈ కూటమి ప్రభుత్వం ఆగస్టు 15నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అందించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. మహిళా లోకానికి ఈ నెలలోనే చంద్రబాబు ప్రభుత్వం రాఖీ కానుకగా అందించిందని ఆయన అన్నారు.రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందిస్తున్న కూటమి ప్రభుత్వం రానున్న రోజుల్లో ఉద్యోగులకు, ప్రభుత్వ పెన్షనర్లకు డిఎ సౌకర్యాన్ని అందించాలని ఆయన కోరారు.ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం మాత్రమే పరిష్కరించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రిటైర్డ్ తహశీల్దార్ సనపల రమణారావు,న్యాయవాది కంచరాన మురళీధర్, ఆముదాలవలస మాజీ మున్సిపల్ ఛైర్మన్ కూన అప్పలనాయుడు, సీపాన వెంకటరావు తదతరులు పాల్గొన్నారు.

## గృహ సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వాడేస్తున్నారు





**నరసన్నపేట, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని వాణిజ్య, వ్యాపార అవసరాలకు గృహ సిలిండర్లను అన్ని హోటల్స్, దాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో యదేచ్ఛగా ఉపయోగిస్తున్నారు. నిరోధించవలసిన సివిల్ సప్లై అధికారులు వీరికి సహకరిస్తున్నారు. వాణిజ్య అవసరాలకు గృహ సిలిండర్లు ఉపయోగించరాదని ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్య వైఖరి వల్ల గ్యాస్ దుర్వినియోగం అవుతుంది గ్యాస్ ఏజెన్సీ వాళ్ళు గృహ సిలిండర్ లను వాణిజ్య సముదాయాలకు హోటల్స్ కు, దాబాలకు బహిరంగంగానే సరఫరా చేస్తున్నారు. గృహ వాణిజ్య సిలిండర్లలో ధరలు విచ్చేసిన ఉండడం వల్ల వ్యాపారులు గృహ సిలిండర్లను వాడుకుంటున్నారు. వాణిజ్య అవసరాలకు వినియోగించవలసిన సిలిండర్లకు ప్రభుత్వ రాయితీ ఉండదు. అందువల్ల తక్కువ ధరకు వచ్చే గృహ సిలిండర్లను వ్యాపార కార్యకలాపాలకు ఉపయోగించి అధిక లాభాలను పొందుతున్నారు. ప్రభుత్వానికి, గ్యాస్ కంపెనీలకు భారీ ఎత్తున నష్టం చేకూరుస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా నిరోధించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ

**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** రైతులకు వ్యవసాయం కొరకు రైతు భరోసా నిధులు మంజూరు చేసిన ,అమలు చేస్తున్న పథకాలకు గుర్తుగా కూటమి నాయకులు ఆధ్వర్యంలో గురువారం అన్నదాత సుఖీభవ రైతులతో ట్రాక్టర్లు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ రామ్ కి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తో పాటు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ , అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీల గోవింద సత్యనారాయణ తదితరులు పాల్గొంటున్నారని అన్నారు. అన్నదాత సుఖీభవ రైతు సోదరుల ట్రాక్టర్ ర్యాలీ గురు వారంమధ్యాహ్నం 2 గంటలకు అనకాపల్లి రింగ్ రోడ్డులో గల ఎన్టీఆర్ మార్కెట్ యార్డు నుండి పెద నాలుగు రోడ్ల జంక్షన్ నెహ్రూ చౌక్ వరకు నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీలో రైతులు పాల్గొనాలని కోరారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజలు సహకారం అవసరం

### పి హెచ్ సి వైద్యాధికారి రాజా రవీంద్ర నాథ్ చౌదరి



**చింతపల్లి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** క్షేత్ర స్థాయిలో క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజలు సహకారం ఎంతో అవసరమని రాఘవేంద్ర నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజా రవీంద్ర నాథ్ చౌదరి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, అలాగే జిల్లా క్షయ నియంత్రణ అధికారి ఆదేశాల మేరకు జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో (టీ బీ ముక్త్ భారత్ అభియాన్) భాగంగా మండల కేంద్రమైన చింతపల్లి లో నీ పాత బస్టాండ్ కూడలి లో చింతపల్లి మండల టీ బీ యూనిట్ సూపర్ వైజర్ ప్రసాద్ ఆధ్వర్యం లో టీ బీ ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ వి నగర్ పి హెచ్ సి వైద్యాధి కారి రాజా రవీంద్ర నాథ్ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది తో కలిసి ఆయన పాత బస్టాం డ్ కూడలి లో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భం గా పాత బస్టాండ్ కూడలి నుంచి సంత మార్కెట్ మీదు గా హనుమాన్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమం లో మనందరి పంతం – టీ బీ అంతం., టీ బీ ఓడి పోతుంది – దేశం గెలుస్తుంది. టీ బీ పట్ల శ్రద్ధ వహించండి – టీ బీ ముక్త్ భారత్ సాధించండి. అందరూ కలిసి చేయి చేయి కలుపుదాం – టీ బీ ని ఓడిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజ లందరూ టీ బీ వ్యాధి పట్ల శ్రద్ధ వహించాల ని, అలాగే టీ బీ రహిత భారత్ కు ప్రతీ ఒక్కరూ సహకరించా లని ఈ సందర్భం గా ఆయన కోరా రు. క్షయ వ్యాధి, లక్షణాలు పట్ల ప్రజలు అవగాహన పెంచు కోవాలని సూచించారు. కాగా రెండు వారాలకు మించి ఎడ తెరిపి లేని దగ్గు, సాయం త్రం వేళల్లో జ్వరం, ఆకలి మంద గించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి. పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ అయితే, భయపడ వలసిన అవసరం లేదని,క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి నయం అవుతుందని,ఈమందులు పూర్తిగా ఉచితమని, ఆయన అన్నా రు. ఈ ర్యాలీ కార్య క్రమం లో ఆర్ వి నగర్ పి హెచ్ సి,ఎం పి హెచ్ ఈ ఓ. జాన్సన్.,ఎం ఎల్ హెచ్ పి/సి హెచ్ ఓ. లు ,లక్ష్మీ, పావని, ఎస్ టి ఎల్ ఎస్ గౌరి, వైద్య సిబ్బంది కే. ఎన్. ఎన్. నెహ్రూ, లక్ష్మీ, రవణమ్మ, నాగ రత్నం, తో పాటు ఆశా కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

# గంజాయితో నలుగురు అరెస్ట్..

**- 25 కేజీల గంజాయి స్వాధీనం..**
**- డి.ఎస్.పి లక్ష్మణరావు..**



**నరసన్నపేట, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట సర్కిల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టెక్కలి డిఎస్పి లక్ష్మణరావు మాట్లాడుతూ గంజాయి వినియోగించిన ఇద్దరును ,తరలిస్తున్న ఒకరిని, సరఫరా చేస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. నరసన్నపేట పట్టణంలోని పైడితల్లి ఆలయం దగ్గర సూరజ్ నగర్ ప్రాంతంలో గంజాయి వినియోగిస్తున్నారని సమాచారం మేరకు ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలోని పోలీసులు అక్కడకు చేరుకొని నరసన్నపేటకు చెందిన మణి, మోహన్ అనే ఇద్దరు వ్యక్తులను గంజాయి సేవించి పారిపోతుండగా అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్ తీసుకొని విచారించగా గంజాయి సరఫరా చేసే వ్యక్తి ఒక సమాచారం అందించారు. వీరిచ్చిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో సత్యవరం జంక్షన్ వద్ద చేరుకున్నారు. పోలీసులను గమనించిన పర్లాకిమిడి కి చెందిన సంజు అనే వ్యక్తిని పారిపోతుండగా వెంబడించి ఎస్సై దుర్గాప్రసాద్, సిబ్బంది పట్టుకున్నారు. అతను వద్దనుండి 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని డి.ఎస్.పి వెల్లడించారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు అందిన వేరొక సమాచారం మేరకు మడపాం టోల్గేట్ వద్దకు ఎస్సై దుర్గాప్రసాద్ సిబ్బందితో సహా చేరుకొని తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి వెస్ట్ బెంగాల్ కి చెందిన ఎస్కే రబిల్ అనే వ్యక్తి పారిపోతుండడాన్ని గమనించిన ఎస్సై ఆ వ్యక్తిని వెంబడించి పట్టుకున్నారు అతను వద్ద నుంచి నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు ఒరిస్సా నుండి హైదరాబాదుకు గంజాయిని తరలిస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. రెండు కేసుల్లో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నామని, వీరికి కఠిన శిక్ష పడేటట్లు పోలీసులు చర్యలు చేపడతారని, రెండు కేసుల్లో ముద్దాయిలను పట్టుకునేందుకు చాకచక్యంగా వ్యవహరించిన నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు, ఎస్సై దుర్గాప్రసాద్, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ లక్ష్మణ రావు అభినందించారు.

**తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాలి::**

యువత గంజాయికు దూరం ఉండాలని, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న గంజాయి పట్ల జాగ్రత్తతో ఉండాలని, గంజాయి వినియోగం వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందని, గంజాయి కి దూరంగా ఉండి భవిష్యత్తును బంగారమయంగా మార్చుకోవాలని డీఎస్పీ సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారు ఎలా వ్యవహరిస్తున్నారని దాన్ని గమనిస్తుండాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు పిల్లలపై నిరంతరము శ్రద్ధ చూపాలని తల్లిదండ్రులకు డీఎస్పీ లక్ష్మణరావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీఐ ఎం శ్రీనివాసరావు, ఎస్సై దుర్గాప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## శ్రమించిన వారికి జనసేన పార్టీలో సముచిత స్థానం



**చింతపల్లి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జ్, పాడేరు నియోజక వర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఒంపూరు గంగులయ్య ను పాడేరులో ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం ఆ పార్టీ నాయకులతో కలిసి బుధవారం మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, దుస్సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉల్లి సీతారాం మాట్లాడుతూ శ్రమించిన ప్రతి ఒక్కరికి జనసేన పార్టీలో సముచిత స్థానం ఉంటుంది అనడానికి గంగులయ్య కు జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ గా నియమించడమే ఉదాహరణ అన్నారు. కూట మి ప్రభుత్వంలో తెదేపా, బీజేపీ లతో పాటు జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తున్న విషయం అందరికీ తెలిసిందే నన్నారు. ఈ క్రమంలో పాడేరు నియోజకవర్గానికి సంబంధించి న పార్టీ సీనియర్ నేతగా గుర్తింపు ఉన్న ఒంపూరు గంగులయ్య కు జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ పదవిని కల్పించి పార్టీలో సముచిత స్థానం ఇచ్చిన పార్టీ అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఈ సందర్భంగా గంగులయ్య తో పాటు పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఉగ్రంగి లక్ష్మణ రావు, దూనబోయిన రమణ, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిముడు కృష్ణమూర్తి (పండు), తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడకాన్ని నిషేధించండి..

**- ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం**
**- వ్యాపారులకు సర్పంచ్ పుష్పలత పిలుపు**



**చింతపల్లి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకరించవలసిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. పంచాయతీ సీనియర్ అసిస్టెంట్ అంబేద్కర్, మహిళా సంరక్షణ అధికారిణి లు , సిబ్బందితో కలిసి బుధవారం చింతపల్లి వారపు సంతలో ప్లాస్టిక్ కవర్లు, సంచులను వినియోగించ రాదంటూ వ్యాపారులకు అవగాహన కల్పించడం తో పాటు వారి వద్దనున్న ప్లాస్టిక్ కవర్లను స్వాధీన పరుచు కున్నారు. ఈ సందర్భం గా సర్పంచ్ పుష్పలత మాట్లాడు తూ ప్లాస్టిక్ వాడకం వలన పెనుముప్పు పొంచి ఉంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్లను పూర్తిస్థాయిలో నిషేధించాలని నిర్ణయించడం తో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు (బుధవారం) ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా స్థానిక వారపు సంతలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించండి పర్యావరణాన్ని పరిరక్షించండి అనే నినాదంతో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న వ్యాపారుల నుంచి కవర్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇక మీదట ప్లాస్టిక్ కవర్లను క్రయ, విక్రయాలు చేస్తే అటువంటి వారిపై పంచాయతీ పరంగా చర్యలు చేపట్టడం జరుగు తుందని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మహిళా సంరక్షణ అధి కారిణిలు అరుణకుమారి, లలిత, మేఘన, కంప్యూటర్ ఆపరేటర్ శివ, సిబ్బంది అనిల్, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా నానో డి ఏ పి వాడాలి



**మెలియాపుట్టి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజన్లో రైతులు వరి సాగులో నానో యూరియా, నానో డి ఏ పి లను డ్రోన్ ద్వారా స్ప్రే చేయించి అధిక దిగుబడులు సాధించుకోవచ్చని అసిస్టెంట్ ఏవో. ప్రభావతి అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలంలోని చాపర గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో కలిసి పరిశీలించారు. వరి వేదలు లో తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పండించిన పంటలకు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతులకు వ్యవసాయంలో ఏమైనా నష్టం జరిగితే ప్రభుత్వం ఇన్సూరెన్స్ అందించడం జరుగుతుంది అన్నారు రైతులందరూ విధిగా ఈ క్రాప్ నమో చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి పోలినాయుడు, రఘుపతి, గేదెలు తిరుపతిరావు, గేదెల వెంకటరావు, జగదీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు

## జీవో నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించాలి

### ఐ డ్రోవర్ ప్రాజెక్టులు ఒప్పందాలు రద్దు చేయాలి

**పెదబయలు, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల,జివో నంబర్ 3 చట్టబద్ధత కల్పించి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు రద్దు చేసిన తర్వాతనె తెలుగుదేశం కూటమి నాయకులు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సంబరాలు చేసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర కూటమి నాయకులను విమర్శలు చేశారు ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకు ఎన్నికల ప్రచార సభలో జివో నంబర్ 3 చట్టబద్ధత ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ పై ఇచ్చిన హామీలు నీ రుగార్చారని విమర్శించారు.ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల తర్వాత పాడేరులో జరిగిన ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి హాజరై ప్రధానమైన ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ, జివో నంబర్ 3 చట్టబద్ధత హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు రద్దు పై ఎటువంటి హామీ లేకుండా జాగ్రత్త పడ్డారని ఏ దేవ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పాండే కాపీ పంటకు మాత్రం బడా సంస్థలైనా టాటా తదితర బడా కంపెనీలకు తలుపులు తెరిచి ఆదివాసీ కాపీ రైతులకు నట్టేట ముంచే ప్రకటన చేయడం తగదన్నారు. ఏజెన్సీలో హెూం స్టే టూరిజం అమలు చేస్తున్నట్లు ప్రకటించడం వలన ఆదివాసి సంస్కృతి నాశనం అవుతుందని 1/70 చట్టం తీవ్ర నష్టం కలుగుతుందని ప్రభుత్వన్నీ ఆరోపించారు. ప్రభుత్వం ఆదివాసి వృతి రేఖ విధానాలు విరమించాలని డిమాండ్ చేశారు. కాపీ రైతుల బకాయి డబ్బులు విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఆర్గానిక్ కాపీ పంటను టాటా,నాంది తదితర బడా సంస్థలకు ప్రభుత్వం అప్పగించే ప్రయత్నాన్ని విరమించాలనీ డిమాండ్ చేశారు. పెదబయలు మండలంలో రైతు భరోసా 1800 మంది లబ్ధిదారులకు ఎకౌంట్లో డబ్బులు జమ చెయ్యలేదన్నారు. ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వం సంబరాలు చేసుకుంటూ రైతు భరోసా ప్రతి లబ్ధిదారులకి నేరుగా ఎకౌంట్లో డబ్బులు పడుతుందని అర కొర డబ్బులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న రాని విమర్శించారు సచివాలయం వెళ్లి డబ్బులు పడలేదని లబ్ధిదారులు అడిగితే ఎక్కువ భూమి ఉన్న కూడా పడదని లేదంటే ఆధార్ సీడింగ్ చేసుకోవాలని ఆధార్ సీడింగ్ చేయించుకున్న కూడా వీఆర్వో దగ్గరికి తీసుకెళ్లాలని విఆర్వోలు అందుబాటులో లేకపోవడంతో లబ్ధిదారులు ఇక్కట్లు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్య పట్ల స్పందించి పరిష్కారం చేయాలని రెవెన్యూ సదస్సులో పట్టాలు డి వైడ్ చేయాలని లబ్ధిదారులు వినతి పత్రాలు ఇచ్చిన ఇప్పటివరకు పరిష్కారం చేయకపోవడంతో రైతు భరోసా చాలామంది లబ్ధిదారులు లబ్ధి పొందలేకపోతున్నారు రెవెన్యూ సిబ్బంది వెంటనే సమస్య పరిష్కార చేయాలని లేనియెడల లబ్ధిదారులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఆదివాసీల సమస్యలు పరిష్కరించి తెలుగుదేశం కూటమి నాయకులు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సంబరాలు చేసుకోవాలని ఎద్దవ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొండా గంగాధరం జంపరంగి సునీల్ కుమార్ చెండా రామారావు మండల కమిటీ సభ్యులు కొర్ర నర్సయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వరి, వేరుశెనగ పంటలకు సస్యరక్షణ చర్యలు పాటించాలి



**కోటబొమ్మాళి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** ఖరీఫులో వరి, వేరుశెనగ పంటలను సాగుచేస్తున్న రైతులు పంటలకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్దలు పాటించాలని టెక్కలి ఏడీఏ కె . జగన్మోహన్‌రావు అన్నారు. ఆయన బుధవారం మండలంలోగల రేగులపాడు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమకాకపోతే మీ రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, సిబ్బంది గణపతి, రైతులు పాల్గొన్నారు.

## స్కోడా ఆటో 25వ వార్షికోత్సవం సందర్భంగా కైలాక్, కుషక్, స్లావియా పరిమిత ఎడిషన్‌లు






**విశాఖపట్నం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** భారతదేశ వ్యాప్తంగా 25వ వార్షికోత్సవం, విశ్వవ్యాప్తంగా 130 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్కోడా ఆటో వారి ఉత్తమ–విక్రయ మోడల్ లైన కైలాక్, కుషక్, స్లావియా ల పరిమిత ఎడిషన్‌లను పరిచయం చేసింది. ఈ ఎక్స్‌క్లూజివ్, పరిమిత–స్థాయి ఎడిషన్‌లలో విలక్షణ రూపకల్పన మెరుగుదలలు, ప్రీమియం ఫీచర్‌లు ఉన్నాయి, వీటితో పాటు 25వ వార్షికోత్సవాన్ని ప్రతిబింబించే బ్యాడ్జింగ్, భారత మార్కెట్లో బ్రాండ్‌కు సంబంధించి నిరంతర అంకితభావం కూడా ఉన్నాయి. ఈ పరిమిత ఎడిషన్‌లు ఇప్పటికే ఉన్న హై–స్పెసిఫికేషన్‌ల ఆధారంగా తయారుచేయబడ్డాయి. అంటే కుషక్, స్లావియా ల కోసం మాంటే కార్లో, కైలాక్ కోసం ప్రెస్టేజ్ సిగ్నేచర్ ప్లస్ ట్రిమ్స్ ఉన్నాయి. బ్రాండ్ 25వ వార్షికోత్సవం, ఇంకా పరిమిత ఎడిషన్ మోడళ్ల ఆవిష్కరణ గురించి స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్త మాట్లాడుతూ తాము స్కోడా ఆటో "మేము భారతదేశ 25వ వార్షికోత్సవాన్ని కైలాక్, కుషక్, స్లావియా పరిమిత ఎడిషన్‌లతో వేడుకగా జరుపుకుంటున్నాం అన్నారు. మా అభిమానులను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రత్యేక ఎడిషన్‌లను రూపొందించాం. స్పోర్టీ కనిపించే ఎలిగెన్స్‌తో పాటు కాంప్లిమెంటరీ యాక్సెసరీల కిట్‌తో సహా ప్రీమియం ఫీచర్‌లు, ఇంకా డ్రైవింగ్ అనుభూతిని మెరుగుపరిచే స్మార్ట్ ఆవిష్కరణలు కూడా ఉన్నాయన్నారు. మా ప్రయాణంలో భాగమైన కుతూహలమైన అభిమానులకు ఇది మేము ఇస్తున్న కానుక, వినియోగదారుల ప్రాధాన్యతలకు ప్రాముఖ్యతను ఇస్తూ ప్రోడక్ట్‌లను అందించే మా బలమైన అంకితభావానికి ఇది నిదర్శనం. ఇప్పటివరకు, ఇప్పుడు, ఇక మీదట కూడా ఇలాగే అంకితభావంతో ఉంటామని హామీ ఇస్తున్నాం." అని చెప్పారు.

## జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో టీడీపీ రిగ్గింగ్

### మీడియా సమావేశంలో వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్



**ఆమదాలవలస, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో అధికార పార్టీ టీడీపీ గూండాలు, పోలీసులు కలిసి ప్రజాస్వామ్యాన్ని చంపేశారని వైఎస్సార్సీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ విమర్శించారు. ఆమదాలవలస పట్టణంలో తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల ప్రక్రియ మొత్తం పోలీసుల పహారాలో రిగ్గింగ్ జరిగిందని, ఓటర్ల రాజ్యాంగ హక్కులను బహిరంగంగా కాలరాసిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వైఎస్సార్సీపీ ఏజెంట్లను బలవంతంగా బయటకు తోసివేసి రిగ్గింగ్‌కు మార్గం సుగమం చేశారని ఆరోపించారు. ఇళ్ల వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి, ఓటర్లను భయపెట్టి పోలింగ్ కేంద్రాలకు వెళ్లనివ్వలేదన్నారు. ఇతర నియోజకవర్గాల నుంచి గూండాలను బస్సులు, లారీలలో తరలించి దొంగ ఓట్లు వేయించారని విమర్శించారు. టీడీపీ నేతలైన పుత్తా లక్ష్మిరెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పలు బూత్లో స్వేచ్ఛగా దొంగ ఓట్లు వేసుకున్నారని ఆరోపించారు. మీడియా ప్రతినిధులపై దాడులు చేసి, రికార్డింగ్‌ను అడ్డుకున్న ఘటనలను ప్రస్తావించారు. పులివెందుల మండలంలో పోలీసుల లాఠీచార్జ్, అవమానకర వ్యాఖ్యలు ప్రాంతంలో ఉద్రిక్తతకు దారితీసినట్లు అన్నారు.పోలింగ్ కేంద్రాల పూర్తి వీడియో రికార్డింగ్‌ను భద్రపరచి ప్రజలకు విడుదల చేయాలని చిరంజీవి నాగ్ డిమాండ్ చేశారు. ఓటర్లను అడ్డుకున్న, దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి గూండాలను రప్పించినవారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. కేంద్ర బలగాల ఆధ్వర్యంలో పునః ఎన్నికలు జరపాలన్నారు.

## అల్లూరి పబ్లిక్ స్కూల్లో నషా ముక్త భారత్ అభియాన్



**అరకులోయ, ఆగస్టు 13,మేజర్‌న్యూస్:** అరకులోయ అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు,విద్యార్థులు బుధవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏ ఎస్ ఆర్ పబ్లిక్ స్కూల్ అకడమిక్ డీన్ జి.వి.నరసయ్య నేతృత్వంలో స్కూల్ బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులంతా కలిసి ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు.మత్తు పదార్థాలైన గంజాయి,సారా,గుట్కా తదితర వంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు అకడమిక్ డీన్ జి.వి.నరసయ్య సూచించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించి ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు, పాఠశాల పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్(పి ఆర్ ఓ) పీ.వీ.ఎస్.ఎన్.ఆర్.వర్మ,ఏవో సుమంత్ రాజు,బోధన. బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి




**అరకులోయ, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** భారతదేశ భక్తిని నలుమూలల చాటిచెప్పేలా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రారంభమైన ర్యాలీ అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్, పోలీస్ స్టేషన్ల మీదుగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వరకు కొనసాగింది.అమరవీరుల బలిదానం,నేటి స్వేచ్ఛ భారతం,త్రివర్ణ పతాకం అనే నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని స్వాతంత్ర్య దినం నుంచి త్రివర్ణ పతాకం ప్రతి ఇంటిపై రెపరెపలాడాలన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.హర్ ఘర్ తిరంగాపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.నాగబాబు,వై. విజయలక్ష్మి,మొష్యా.అనిత కుమారి నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కొండబాబు,అధ్యాపకులు ఎల్.ఎం.ఎస్ గణేష్,ఎస్.రాజు, బి.లచ్చన్న, ఎస్.అప్పారావు, వి.కామేశ్వరరావు,ఎస్. సోంబాబు, కె.అంబిక,కె.భవాని, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి



**దుంబ్రిగుడ, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ బి పోతురాజు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కించుమండలో బుధవారం ఆటో డ్రైవర్లు నిరసన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆటో డ్రైవర్లకు జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. తమ సొంత పెట్టుబడితో ఫైనాన్స్ తీసుకుని ఆటోలు నడుపుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్ కుటుంబాలు వీధులు పడతాయన్నారు.కూటమి ప్రభుత్వం తక్షణమే పునరాలోచించి ఆటో డ్రైవర్ల కుటుంబాలను సంవత్సరానికి రూ 25 వేలు ఆర్థిక సాయం చేయాలని, ఆటో కొనుగోలుకు సబ్సిడీ రుణం ఇచ్చి ,ఆటో కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆటో కార్మికుల కుటుంబాలను న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో ప్రతిజ్ఞ



**విశాఖపట్నం ఆగస్టు 13, మేజర్ న్యూస్:** కేంద్ర సామాజిక న్యాయ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్య రహిత భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. మాదకద్రవ్యాల నుండి విముక్తి కలిగిన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను రూపొందించి ఆచరిస్తున్నారు. ఇందులో భాగంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సాంబమూర్తి ఆడిటోరియంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సమూహ ప్రతిజ్ఞా కార్యక్రమం బుధవారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విపిఏ శాఖాధిపతులు, అధికారులు, సిబ్బంది విస్తృతంగా పాల్గొని మాదకద్రవ్య రహిత సమాజం నిర్మాణానికి కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటించారు. మాదకద్రవ్యాల వ్యసనాన్ని అరికట్టడంలో మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో బృంద కార్యక్రమాల ఆవశ్యకతను ప్రతిజ్ఞా కార్యక్రమం గుర్తు చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్ ఏం బీ ఏ ప్రచారం ఆగస్టు 1 నుండి 31 వరకు భౌతిక మరియు ఆన్‌లైన్ పద్ధతుల ద్వారా దేశవ్యాప్తంగా 3 కోట్ల మందిని చేరుకోవడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా ఆగస్టు 13న నిర్వహించే కార్యక్రమాలు, ఇప్పటివరకు సాధించిన విజయాలను జరుపుకోవడం, ముఖ్యంగా యువతతో పాటు వివిధ వర్గాలను భాగస్వామ్యం చేయడం, మాదకద్రవ్య రహిత సమాజం సందేశాన్ని కథనాలు, ప్రదర్శనలు, అనుభవ వర్ణనలు ద్వారా బలపరచడం, మరియు సామాజిక చైతన్యాన్ని, ప్రజా ఆధారిత చర్యలను ప్రేరేపించడం లక్ష్యాలుగా ఉన్నాయి. ఈ సందర్భంగా విపిఏ చైర్మన్ డా. ఎం. అంగముత్తు మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన, మాదకద్రవ్య వ్యసన రహిత భారత దేశ నిర్మాణానికి జాతీయ స్థాయి ప్రయత్నాలకు విపిఏ అంకితభావంతో సహకరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంలో, సిఐఎంఎస్ మరియు ఐఎంయూ విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, అందులో విద్యార్థులు విస్తృతంగా పాల్గొన్నారని వివరించారు.

## ఆటో కార్మికుల్ని ఆదుకోవాలని డిమాండ్




**అరకులోయ, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆటో కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందని అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు అన్నారు.కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న నేపథ్యంలో ఆటోలపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుండడం పట్ల అరకు లోయలో ఆటో కార్మికులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు.సిఐటియు అరకులోయ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద ఆటో కార్మికులు నిరసన తెలుపుతూ ఆదుకోవాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అప్పులు చేసి ఆటోలు కొనుగోలు చేసుకుని వాటిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు కూటమి ప్రభుత్వ పథకం అమలుతో కుటుంబ సభ్యులు వీధిన పడే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటోలు నడిపితే గాని రోజులు గడవని కార్మికులకు ప్రభుత్వం రుణ ప్రాతిపదికన ఆర్థిక సాయం చేసి ఆదుకుని వారి జీవితాలను గట్టెక్కించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని ఆదుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి కూటమి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు శంకరరావు,శ్రీను,రాము, ఆనంద్,గిన్నె,కోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ శుద్ధి కర్మాగారాన్ని చింతపల్లిలోనే ఏర్పాటు చేయాలి

- నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి
- మైదాన ప్రాంతానికి తరలిస్తే చింతపల్లిని అష్టదిగ్బంధనం
- గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు చిన్నయ్య పడాల్



**చింతపల్లి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** కాఫీ శుద్ధి కర్మగారా న్ని మైదాన ప్రాంతానికి చెందిన చెట్టుపల్లి లో కాకుండా చింతపల్లిలో ఏర్పాటు చేయా లని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్, కాఫీ రైతు సంఘం నాయకుడు బౌడు కుసలవుడు అన్నారు. బుధవారం చింతపల్లి మండ లంలోని గొందిపాకల పంచాయతీ కేంద్రంలో అల్లూరి సీతారామరాజు అనుచరుడైన బోనంగి పండు పడాల్ 135వ జయంతి సందర్భంగా అధి కారికంగా విచ్చేసిన అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు కాఫీ శుద్ధి కర్మాగార%శీ% పై వినతిపత్రం సమర్పించారు. కాఫీ శుద్ధి కర్మాగారాన్ని చింతపల్లి మండలంలోనే ఉంచాలని, ఈ ప్రాంతం నుంచి తరలించవద్దని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అల్లూరి జిల్లా లో అంతర పంటగా ఉన్న కాఫీ చింతపల్లి, జీకే వీధి మండలాలలో వేల ఎకరాలలో ఐటీడీఏ పరిధిలో సాగు అవుతుందని, తద్వారా గిరిజన కుటుంబాలు ఇప్పు డిప్పుడే ఆర్థికంగా ఎదుగుద లకు దోహద పడుతుంద న్నారు. నూతనంగా ఏర్పడిన అల్లూరి జిల్లాలో పెద్దగా పరి శ్రమలు లేవని, గిరిజనులు సాగు చేస్తున్న. కాఫీ, మిరియా లు, పసుపు, మొక్కజొన్న, చింతపండు, అడ్డాకులు, చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పి గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే గిరిజన ప్రాంతం ఆర్థికంగా మరొ ముందడుగు వేసి అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నా మన్నారు. వేలాది మంది గిరిజన యువతి, యువకులు ఉపాధి కోసం ఎదురుచూస్తు న్నారని, ఈ తరుణంలో చింతపల్లిలో సుమారు పది కోట్లు పెట్టుబడితో నెలకొల్పిన కాఫీ శుద్ధి కర్మాగారం నర్సీప ట్నం ప్రాంతానికి తరలిస్తున్న ట్టు వచ్చిన విశ్వసనీయ సమా చారంతో గిరిజనులు ఆందోళ నకు గురవుతున్నా రన్నారు. ఇదే జరిగితే గిరిజనుల ఆశల పై నీళ్లు చల్లినట్లు అవుతుంద ని అన్నారు.. 100% ఉద్యోగాల ను ఇచ్చే జీవో నెంబర్ 3 రద్దు కావడం, హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరుతో నీళ్లను కూడా తీసుకు పోవటానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని, కనీసం ఈ ప్రాంతంలో కాఫీ రైతులు పండిస్తున్న పంటలను కూడా శుద్ధి చేసే కర్మగారాన్ని ఉంచక పోతే గిరిజనులు నిరాశ, నిస్పృహకు గురై మరో ఆలోచ నకి గురయ్యే ప్రమాదం లేకపో లేదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ తరుణంలో ఈ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ శుద్ధి కర్మాగారాన్ని ఇక్కడ నుండి తీసుకు వెళ్లడం అనేది జరిగితే గిరిజన చట్టాలకు, హక్కులకు భంగం కలిగించ డమే గాక గిరిజన ప్రాంతానికి అన్యాయం చేయడమే అవుతుందని, ఈ విషయాన్ని తమరు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ జేయాలని ఆదివాసి గిరిజన కాఫీ రైతుల తరఫు నుంచి కోరుతున్నట్లు వారు తెలిపారు.. కాఫీ శుద్ధి కర్మా గారం కాపాడుకోవడం కోసం అవసరమైతే. చింతపల్లి మండలం 24 గంటలు అష్ట దిగ్బంధనం చేసేందుకు సైతం వెనకాడబోమని చెప్పడం జరిగింది అన్నారు. ఈ విషయ మై జిల్లా కలెక్టర్ సానుకూలం గాస్పందించారని ఆయన అ న్నారు..ఈ కార్యక్రమంలో ఆది వాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజ య్.కాఫీ రైతు సంఘం జిల్లా ప్రతినిధి జనకాని కనకారావు తదితరులు పాల్గొన్నారు.